సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM



'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 218

SUNDAY Special | ఆదివారం 30-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సేవకు మకుటం ప్రతిభకు పట్టం

కన్నుల పండువగా సాక్షి ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం

పలు రంగాల్లో కృషి చేసిన వారికి, వివిధ రంగాల్లో నిష్ణాతులకు పురస్కారాలు

-11,12లో

మోస్ట్ పాపులర్ యాక్టర్ అవార్డును అల్లు అర్జున్‌కు అందజేస్తున్న వైఎస్ భారతీరెడ్డి. చిత్రంలో దర్శకుడు శేఖర్ కమ్ముల



'సీఈ-20' ఇంజన్ పరీక్ష సక్సెస్

ఎల్‌వీఎం3-ఎం3 రాకెట్ ప్రయోగంలో క్రయోజనిక్ దశలో ఉపయోగపడే కొత్త ఇంజన్ సీఈ-20ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది.

- వివరాలు 6లో



సియోల్‌లో తొక్కిసలాట

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో హాలోవిన్ వేడుకల్లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 120 మంది మృత్యువాతపడ్డారు.

- వివరాలు 6లో



తిరుపతిలో జరిగిన రాయలసీమ ఆత్మగౌరవ సభకు భారీగా హాజరైన జనసందోహంలో ఓ భాగం

మూడు రాజధానులతోనే సర్వతోముఖాభివృద్ధి

గుంటూరులో మూడు రాజధానులపై సదస్సులో మేధావుల ఉద్ఘాటన

■ మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మేధావులు, న్యాయవాద, అధ్యాపక, విద్యార్థి, కార్మిక, కుల సంఘాల నేతలు స్పష్టం చేశారు. అభివృద్ధి ఒకే చోట నిలిచిపోకూడదని.. అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలని సీఎం జగన్ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని గుంటూరులో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు ప్రశంసించారు.

- వివరాలు 2లో ▸

'సీమ' గుండె చప్పుడిది

తిరుపతిలో హోరెత్తిన రాయలసీమ ఆత్మగౌరవ నినాదం

ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? అంటూ కదం తొక్కిన జనం

కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తే మీకేంటి బాధ?

- ఒక్క అమరావతి మాత్రమే అభివృద్ధి చెందాలనడం స్వార్థం కాదా?
- రాయలసీమ ద్రోహి చంద్రబాబు.. 14 ఏళ్లు సీఎంగా చేసింది శూన్యం
- మూడు రాజధానులతోనే రాష్ట్రాభివృద్ధి.. అది సీఎం జగన్ వల్లే సాధ్యం
- ఇటు సీమ, మధ్యలో అమరావతి, అటు ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలి
- కనుచూపు మేర ప్రజలతో కిక్కిరిసిన ఆధ్యాత్మిక నగరి
- బాబు తీరుపై ఎమ్మెల్యే భూమన, ఎంపీ గురుమూర్తి, మేధావుల ధ్వజం

వికేంద్రీకరణకు మద్దతు దిశగా యావత్ రాష్ట్రం అడుగులు ముందుకు వేస్తోంది. మొన్న విశాఖ దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తే, ఇప్పుడు తిరుపతి జనసంద్రంగా మారి కదంతొక్కింది. రాయలసీమ గుండె చప్పుడు ప్రతిధ్వనించింది. పదులు.. వందలు కాదు.. వేలాది మంది ఆధ్యాత్మిక నగరిలో మూడు రాజధానులకు మద్దతుగా పెద్ద పెట్టున నినదించారు. మహిళలు, విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులు.. ఇలా ఒక్కరేంటి, అన్ని వర్గాల వారు రోడ్డుపైకి వచ్చి తమ ఆకాంక్షను బలంగా చాటారు. 'సీఎం జగనన్న వికేంద్రీకరణ బాటలో నడుద్దాం.. న్యాయ రాజధాని సాధిద్దాం.. మన ఆత్మగౌరవం కాపాడుకుందాం.. స్వార్థ రాజకీయాలకు చరమగీతం పాడుదాం..' అంటూ ప్రతినబూనారు.

- వివరాలు 2లో ▸

'ఎమ్మెల్యేలకు ఎర'
నిందితులకు రిమాండ్

- 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించిన తెలంగాణ ఏసీబీ కోర్టు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- అంతకుముందు లొంగిపోవాల్సిందిగా నిందితులకు హైకోర్టు ఆదేశం
- 27వ తేదీ నాటి ఏసీబీ కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజీలను అరెస్టు చేసిన పోలీసులు

10లో

దర్యాప్తుపై యథాతథ స్థితి

'ఎమ్మెల్యేలకు ఎర' కేసులో పోలీసుల విచారణపై హైకోర్టు స్టే

రైతుల కోసం మొక్కల డాక్టర్లు



- త్వరలో ప్లాంట్, సాయిల్ క్లినిక్‌లుగా ఆర్బీకేలు
- క్షణాల్లోనే పరీక్ష ఫలితాలు
- రైతుల మొబైల్ నంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా ఫలితాలు
- శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు సూచనలు, సలహాలు
- మార్చి నాటికి ప్లాంట్ డాక్టర్ కిట్స్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు త్వరలో ప్లాంట్ అండ్ సాయిల్ క్లినిక్‌లుగానూ సేవలందించనున్నాయి. ఆర్బీకేల్లో సేవలందిస్తున్న గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్లాంట్ డాక్టర్లుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పంటలకు సోకే తెగుళ్లు, మట్టి నమూనాలను పరీక్షించేందుకు వచ్చే మార్చి నాటికి ప్రతి ఆర్బీకేకు ప్లాంట్ డాక్టర్ కిట్‌లను అందించనున్నారు. దేశంలోనే తొలిసారిగా ప్లాంట్ డాక్టర్ల వ్యవస్థను వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. భూసారం, పోషకాలు, నీటి, సూక్ష్మ పోషక లోపాలకు సంబంధించి క్షణాల్లో పరీక్ష ఫలితాలను అందించడమే కాకుండా.. సకాలంలో తగిన సలహాలు, సూచనలు అందించేలా ప్లాంట్ డాక్టర్ విధానానికి రూపకల్పన చేసింది. ఇందుకోసం ప్రతి ఆర్బీకేలో రూ.75 వేల విలువైన సాయిల్ టెస్టింగ్ పరికరాలు (భూ పరీక్షక్), పంటల ఆధారిత లీఫ్ కలర్ చార్ట్ (ఎల్‌సీసీ), సూక్ష్మ పోషకాల లోపాల చార్ట్, మేగ్నిఫయింగ్ లెన్స్, జీపీఎస్, డిజిటల్ కెమెరా తదితర పరికరాలను మార్చి నాటికి అందుబాటులోకి తీసుకొస్తారు. ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ కోసం మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. రైతులు భూసారం, పోషకాలు..

మిగతా 3వ పేజీలో ▶

ఇక ఎన్నైనా సర్టిఫికెట్లు



- గ్రామ, వార్డు సచివాలయాల్లో సరికొత్త సేవలు
- పదే పదే దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు
- తొలి దరఖాస్తు ఆధారంగానే తదుపరి సర్టిఫికెట్ల జారీ
- నిబంధనల ప్రకారం అవకాశం ఉన్న అన్నింటికి వర్తింపు
- వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్ల లింకు పంపేందుకు ఏర్పాట్లు

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పలు రకాల సర్టిఫికెట్ల జారీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తీసుకువస్తోంది. కుల ధ్రువీకరణ, కుటుంబ సభ్యుని నిర్ధారణ ధ్రువీకరణ తదితర కొన్ని రకాల సర్టిఫికెట్ల కోసం పదే పదే దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఆ సర్టిఫికెట్లు జారీ చేయడానికి సరికొత్త సేవలు ప్రవేశపెట్టనుంది. మొదటిసారి దరఖాస్తు చేసుకున్నప్పుడు సంబంధిత అధికారులు ఆమోదం తెలిపి జారీ చేసిన సర్టిఫికెట్లు మళ్లీ కావాల్సి వచ్చినప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల్లో అప్పటికప్పుడు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకుగాను ఒకసారి ఒక వ్యక్తికి జారీ చేసే వివిధ రకాల సర్టిఫికెట్ల వివరాలను ఆయా గ్రామ, వార్డు సచివాలయాల కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నారు. ఆ సర్టిఫికెట్లకు సంబంధించి దరఖాస్తుదారుడు కోరుకుంటే ఒకేసారి మూడు నాలుగు ఒరిజనల్ సర్టిఫికెట్లు కూడా జారీ చేసే విధానం తీసుకురాబోతున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులు తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒకసారి జారీ చేస్తే.. గరిష్టంగా నాలుగేళ్ల వరకు చెల్లుబాటులో ఉంటాయని, ఆ నిర్ణీత గడువు మేరకు ఆ సర్టిఫికెట్లు జారీకి ఈ విధానం

మిగతా 3వ పేజీలో ▶

'డిజిటల్ హెల్త్'లో
ఏపీ ఆదర్శం



- ప్రపంచ ఆరోగ్య సదస్సులో రాష్ట్ర మంత్రి విడదల రజిని
- రెండు గ్లోబల్ 'డిజిటల్ హెల్త్' అవార్డులు అందుకున్న మంత్రి.. 'మహిళల కోసం డిజిటల్ హెల్త్' లోగో ఆవిష్కరణ

3లో

రాష్ట్రం నుంచి పెరిగిన
విదేశీ ప్రయాణాలు

- గడిచిన ఆరు నెలల్లో 50,710 మంది విదేశాలకు..
- ప్రయాణికుల డిమాండ్‌తో పెరిగిన ఎయిర్‌లైన్స్ సర్వీసులు
- గతంలో ప్రభుత్వ ఆర్థిక సాయంతో సింగపూర్‌కు సర్వీసులు
- ఇప్పుడు ఎలాంటి సాయం లేకుండానే షార్జా, మస్కట్, కువైట్‌కు విమానాలు

10లో

ఇదం జగత్



తక్కువ అంచనా వేయకు!.. కావాలంటే.. నిన్ను కాదు నీ ఎమ్మెల్యేను కొనగలం..! అర్థం చేసుకో

క్లుప్తంగా

విశాఖకు మరో ఐటీ సంస్థ

- ఇసుకతోటలో నెదర్లాండ్స్ సంస్థ రాండ్‌స్టాడ్ కార్యాలయం
- 200 మందికి ఉద్యోగావకాశాలు

దొండపర్తి (విశాఖ దక్షిణ): విశాఖలో మరో విదేశీ ఐటీ సంస్థ అడుగుపెడుతోంది. నెదర్లాండ్స్‌కు చెందిన రాండ్‌స్టాడ్ కంపెనీ ప్రారంభం కానుంది. ఇసుకతోట ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనంలో త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు చెన్నై కేంద్రంగా మూడు దశాబ్దాలుగా నాలెడ్జ్ ప్రాసెసింగ్, అవుట్‌సోర్సింగ్, రిక్రూట్‌మెంట్ ఆధారిత కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాండ్‌స్టాడ్ విస్తరణలో భాగంగా దేశంలో రెండో శాఖను విశాఖలో ఏర్పాటు చేస్తోంది. తొలి దశలో 200 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనుంది. సంస్థ కార్యకలాపాలు, ప్రారంభ తేదీ, ఉద్యోగాల వివరాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, రాండ్‌స్టాడ్ సంస్థ ఎండీ, సీఈవో విశ్వనాథ్ ఈ నెల 31న ప్రకటించే అవకాశముంది.

మంగళగిరిలో మరో రెండు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు



అటవీశాఖ రాష్ట్ర కార్యాలయ భవనంలో జరుగుతున్న ఇంటీరియర్ పనులు

మంగళగిరి: మంగళగిరి కేంద్రంగా మరో రెండు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ జాతీయ రహదారిని ఆనుకుని పలు రాష్ట్ర కార్యాలయాలు కొనసాగుతుండగా..కొత్తగా రాష్ట్ర అటవీశాఖ ప్రధాన కార్యాలయం, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని ఆటోనగర్ వైఎస్సార్ జగనన్న కాలనీ (టిడ్కో) గృహాల పక్కన గల భవనంలో 30 వేల చదరపు అడుగుల్లో అటవీ శాఖ ప్రధాన కార్యాలయం ఏర్పాటు కానుంది. బాపట్లలోని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం చినకాకానిలోని మురుగన్ హోటల్ సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భవనంలోకి తరలించనున్నారు.

భారత్‌లో పేదరికం తగ్గడం శుభపరిణామం

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ సి.రంగరాజన్



మాట్లాడుతున్న రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ డాక్టర్ రంగరాజన్

మంగళగిరి: భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, బహుళ ప్రయోజనకర సంక్షేమ పథకాల కారణంగా దేశవ్యాప్తంగా పేదరికం గణనీయంగా తగ్గుముఖం పడుతుందని ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ డాక్టర్ సి. రంగరాజన్ స్పష్టం చేశారు. '75 వసంతాల స్వతంత్ర భారతదేశం..ఆర్థిక పురోగతి' అనే అంశంపై ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో శనివారం దృశ్య మాధ్యమం విధానంలో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రంగరాజన్ మాట్లాడుతూ.. బ్రిటీష్ పాలనలో 0.85 శాతంగా ఉన్న జీడీపీ స్వాతంత్ర్యం వచ్చాక 8 శాతానికి పెరిగిందన్నారు. కోవిడ్ కారణంగా ఈ రేటు 6 శాతానికి తగ్గిందని తెలిపారు. ఇప్పుడిప్పుడే భారత్ ఆర్థిక పురోగతి రేటు మెరుగవుతుందని, ఇది శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. విద్య, పారిశ్రామికీకరణ పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. 2005-2015 మధ్య కాలంలో పేదరికం బాగా తగ్గుముఖం పట్టడం విశేషమైన ప్రగతి అన్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ మనోజ్ కె ఆరోరా, ప్రొ వీసీ డాక్టర్ డి.నారాయణరావు, డీన్ డాక్టర్ బండి కామయ్య, ప్రొఫెసర్లు యర్రా కమల్‌సాయి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు టీడీపీ మినహా అన్ని పార్టీల మద్దతు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



కడప రూరల్ : విశాఖను రాజధాని చేయాలంటే ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. కడప మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్‌తో పాటు ఆయన మంత్రులు, ఆ పార్టీ నేతలు విశాఖను రాజధాని చేస్తామని చెబుతున్నారని, అలా చేసే ముందు ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రజా తీర్పు వచ్చాక అందరి అభిప్రాయమేంటో తెలుస్తుందన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు టీడీపీ మినహా అటు అన్ని పార్టీల మద్దతు ఉందన్నారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రను ఫేక్ అని ఆరోపించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, జిల్లా కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

'సీమ' గుండె చప్పుడిది

తిరుపతిలో హోరెత్తిన రాయలసీమ ఆత్మగౌరవ నినాదం

సాక్షి ప్రతినిధి, తిరుపతి: 'ఇటు రాయలసీమకు, అటు ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలి. అది ఇప్పుడు కాకపోతే మరెప్పటికీ జరగదు. రాయలసీమను రతనాల సీమగా మార్చే సత్తా సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే ఉంది. మనం కొంత కాలంగా పోగొట్టుకున్న దానిలో కొంతైనా తిరిగి ఇవ్వాలని కోరడం కోసమే ఈ ఆత్మగౌరవ మహా ప్రదర్శన. ఇది రాయలసీమ గుండె చప్పుడు' అని వికేంద్రీకరణను కాంక్షిస్తూ వేలాది మంది ప్రజలు నినదించారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం తిరుపతి నగరంలో రాయలసీమ ఆత్మగౌరవ మహా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. మూడు రాజధానులకు మద్దతుగా.. రాయలసీమ హక్కులు, కర్నూలులో న్యాయ రాజధాని సాధనే లక్ష్యంగా సాగిన ఈ మహా ప్రదర్శనకు అనూహ్య స్పందన లభించింది. తిరుపతి నగరంలోని కృష్ణాపురం ఠాణా నుంచి ప్రారంభమైన మహా ప్రదర్శన గాంధీ రోడ్డు మీదుగా నాలుగు కాళ్ల మండపం, తిలక్ రోడ్డు, తిరుపతి మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. తిరుపతి నగరంలోని ప్రతి గడప నుంచి ప్రజలు తరలి వచ్చారు. స్థానికులు, మేధావులు, న్యాయవాదులు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ కళాశాలల విద్యార్థులు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల రాకతో నగరం జనసంద్రంగా మారింది. ప్లకార్డులు చేతబట్టి.. 'కర్నూలును న్యాయ రాజధాని చేయాలి' అని కొందరు, జై జగన్ అంటూ మరి కొందరు.. పదండి ముందుకు మూడు రాజధానుల కోసం' అంటూ ఇంకొందరు నినదిస్తూ ముందుకు సాగారు. ఇసుక వేస్తే రాలనంతగా జనంతో మూడు కిలోమీటర్ల మేర ర్యాలీ సాగింది. దారి పొడవునా ప్రజలు మిద్దెలపై నుంచి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నగర మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి గాంధీరోడ్డులో సాగుతున్న రాయలసీమ ఆత్మగౌరవ మహా ప్రదర్శన



వేలాదిగా పాల్గొన్న వివిధ వర్గాల ప్రజలు, మేధావులు, విద్యార్థులు

తిరుపతి వేదికగా సీమ రాజధానికి విత్తనం

తిరుపతి వేదికగా రాయలసీమ రాజధానికి విత్తనం నాటాం. మిగిలిన జిల్లాల వారూ నీరు పోస్తారు. తద్వారా రాజధాని మొక్క మహావృక్షమై కల సాకారమవుతుంది. సీఎం వైఎస్ జగన్ పాలన పట్ల, నిర్ణయం పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందనేందుకు ఈ మహా ప్రదర్శనే నిదర్శనం. తిరుపతి చరిత్రలో మునుపెన్నడూ రానంతగా జనం ఈ ఆత్మగౌరవ మహా ప్రదర్శనలో పాల్గొన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయడం సీఎం జగన్‌కే సాధ్యం అని సీమ ప్రజలు నమ్ముతున్నారు. 14 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు రాష్ట్రానికి, రాయలసీమకు చేసింది శూన్యం. సీమ గడ్డమీద పుట్టిన చంద్రబాబు సీమకే ద్రోహం చేశారు. ఈ రోజు సీమ ప్రజలు నీరు తాగుతున్నారంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి పుణ్యమే. వైఎస్ జగన్ దమ్మున్న నాయకుడు కాబట్టే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, ప్రజలంతా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మూడు రాజధానుల దిశగా ముందుకు వెళ్తున్నారు.

– భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే

రాష్ట్ర సమగ్రాభివృద్ధే సీఎం లక్ష్యం

రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. రాయలసీమ మనోభావాలను గౌరవిస్తూ న్యాయ రాజధానిని రాయలసీమలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దాన్ని వ్యతిరేకిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం ఒకే ప్రాంతంలో అభివృద్ధి మొత్తం కేంద్రీకరించాలనుకోవటం దుర్మార్గం. లక్షల కోట్ల రూపాయలు ఒకే ప్రాంతంలో ఖర్చు చేసి, తన అనుయాయుల రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కొమ్ముకాసే విధంగా రాయలసీమలోని పుట్టి పెరిగిన చంద్రబాబు వ్యవహరించటం శోచనీయం. దుష్టచతుష్టయం సహకారంతో రాష్ట్ర ప్రజల మెదళ్లలో విషబీజాలు నాటుతున్న చంద్రబాబుకు, ఆయన కోటరీకి ఈ ఆత్మగౌరవ మహా ప్రదర్శన చెంపపెట్టు. మన పిల్లల ఉద్యోగ, ఉపాధి కోసం సీఎం జగన్ విశేషంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా తిరుపతిలో ఐటీ కాన్సెప్ట్ సిటీని నిర్మించనున్నారు. పారిశ్రామిక అభివృద్ధి దిశగా 7 సెజ్‌లు నిర్మిస్తున్నారు.

– మద్దెల గురుమూర్తి, తిరుపతి ఎంపీ

సీమ ఆకాంక్షకు ఈ ప్రదర్శనే సాక్ష్యం

రాయలసీమకు న్యాయ రాజధాని కావాలని కోట్లాది మంది కోరుకుంటున్నారు. అందుకు ఈ ఒక్క నగరంలో ఈ మహా ప్రదర్శనే సాక్ష్యం. అమరావతి యజమానుల వద్ద బానిసలుగా ఉన్న తిరుపతిలోని కొందరు రాయలసీమ ఆకాంక్షను గుర్తించాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తెలియజెప్పాలి. ఇక్కడికి వచ్చిన ప్రజలంతా స్వచ్ఛందంగా వచ్చిన వారే. తిరుపతిలో శుక్రవారం సమావేశమైంది అఖిలపక్షం కాదు.. ఆ పేరుతో 2024లో పోటీ చేయనున్న మిత్రపక్షాలు. ఈ ప్రాంత వాసులై ఉండీ, ఈ ప్రాంతానికి వ్యతిరేకంగా పావులు కదపడం సిగ్గుచేటు. ముసుగు తీసి బయటకు వచ్చి, మా అజెండా ఇదీ అని చెప్పుకునే ధైర్యం లేని మీరు ప్రజలకు ఏం మేలు చేస్తారు?

– మాకిరెడ్డి పురుషోత్తంరెడ్డి, రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్

వికేంద్రీకరణ ద్వారానే అభివృద్ధి

శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం 85 ఏళ్ల క్రితం రాయలసీమకు కృష్ణా, గోదావరి జలాల్లో అధిక వాటా ఇస్తామని చెప్పి, ఒక్క చుక్క కూడా ఇవ్వలేదు. రాయలసీమకు తరతరాలుగా అన్యాయం జరుగుతూనే ఉంది. రాయలసీమ ప్రజల గొంతు ఎండిపోకుండా ఉండేందుకు సీఎం వైఎస్ జగన్ చర్యలు తీసుకోవడం హర్షణీయం. వికేంద్రీకరణ ద్వారానే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

– శైలుకుమార్, మానవ వికాస వేదిక కన్వీనర్



రాయలసీమకు న్యాయ రాజధాని కావాలంటూ చేతులెత్తి సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తి, మేయర్ డాక్టర్ శిరీష, మేధావులు తదితరులు



ర్యాలీకి సంఘీభావంగా పాల్గొన్న టీటీడీ ఉద్యోగులు

మూడు రాజధానులతోనే సర్వతోముఖాభివృద్ధి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో ఉద్ఘాటించిన మేధావులు
- గుంటూరులో మూడు రాజధానులపై జేఏసీ సదస్సు
- భారీగా తరలివచ్చిన వివిధ సంఘాల నేతలు

పట్నంబజారు: మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మేధావులు, న్యాయవాద, ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, కార్మిక, కుల సంఘాల నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రతి గ్రామంలో చివరి ఇంటి గడప ముందు వరకు పరిపాలన వెళ్తుందన్నారు. అభివృద్ధి ఒకే చోట నిలిచిపోకూడదని.. అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలని సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం ఎంతో సాహసోపేతమైందని కొనియాడారు. బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి సీఎం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గుంటూరులో శనివారం జేఏసీ ఆధ్వర్యంలో 'అభివృద్ధి -పరిపాలన-అధికార వికేంద్రీకరణ-మూడు రాజధానులతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇద్యా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోళ్లమూడి రాజసుందర్‌బాబు సభకు అధ్యక్షత వహించారు. విశ్రాంత జిల్లా జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని ఒక ప్రాంతానికే పరిమితం కావాలంటున్న నేతలు.. ఎందుకు ఒకటే ఉండాలో చెప్పగలరా అని ప్రశ్నించారు. మూడు రాజధానుల వల్ల ప్రతి ఒక్కరికీ మేలు కలుగుతుందన్నారు. విశ్రాంత ఎస్పీ చెన్నంశెట్టి చక్రపాణి మాట్లాడుతూ ధర్మబద్ధమైన నిర్ణయాన్ని కొంతమంది వ్యతిరేకించడం సరి కాదని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ.. రాజధాని ఏర్పాటుకు రూ.1.53 లక్షల కోట్లు కావాలని చెప్పిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో కేవలం రూ.5,550 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి అనేది 29 గ్రామాలకే కాకుండా 26 జిల్లాల్లో జరగాలని తీసుకున్న గొప్ప నిర్ణయమే మూడు రాజధానుల ఏర్పాటని చెప్పారు. మూడు రాజధానులకు మద్దతుగా నేతలంతా చేతులు పట్టుకుని సంఘీభావం తెలిపారు. ఏఎన్‌యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఏసీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ గురవయ్య, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్, న్యాయవాదులు మంజుల, పాండురంగ, ప్రసాద్, విద్యార్థి నేత భగవాన్‌దాస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, మైనారిటీ నేత ఆదాం షఫీ, గిరిజన నేత జి.శ్రీనివాస్, పారిశ్రామికవేత్త ఎల్.రఘురామిరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది పోకల వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మారెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి, పోక్సో కోర్టు పీపీ శ్యామల, పలువురు మేధావులు, అధ్యాపకులు, కార్మిక, విద్యార్థి, కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, వివిధ సంఘాల నేతలు

రక్షణ రంగంలో బలమైన శక్తిగా భారత్

- ప్రపంచంలో డ్రోన్ టెక్నాలజీ హబ్‌గా ఇండియా
- కేంద్ర రక్షణ మంత్రికి వైజ్ఞానిక సలహాదారు సతీష్‌రెడ్డి



ఏఎన్‌యూ (గుంటూరు): రక్షణ రంగంలో మనదేశం ప్రపంచంలోనే బలీయమైన శక్తిగా ఎదుగుతోందని కేంద్ర రక్షణ మంత్రికి వైజ్ఞానిక సలహాదారు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బందితో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఆధునిక పరికరాల తయారీలో భారత్ ప్రపంచ అగ్రగామి దేశాల సరసన చేరిందని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి విజయవంతంగా ఉపగ్రహాలను ప్రయోగించడంతోపాటు ఇతర దేశాలకు కూడా ఈ పరిజ్ఞాన సహకారాన్ని అందించే శక్తికి ఎదిగామన్నారు. గత ఆరేళ్లలో మన దేశం భిన్నమైన అభివృద్ధిని సాధించిందని చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత దూరాన్ని ఛేదించే గన్‌ను దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన ఎర్రకోటలో ప్రారంభించుకోవడం మన జాతికే గర్వకారణమన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ పరిజ్ఞానంలో కూడా ఆదర్శవంతమైన ప్రగతిని సాధించామని చెప్పారు. మన దేశ ఐఐటీలలో చదివిన యువకులు 75 శాతానికిపైగా విదేశాలలో ఉద్యోగాలు చేసేవారని.. ఇప్పుడు ఐఐటీలలోని 75 శాతానికి పైగా యువకులు మన దేశంలోనే ఉపాధి, పరిశ్రమలు, నూతన ఆవిష్కరణలలో పనిచేస్తున్నారన్నారు. డ్రోన్ టెక్నాలజీలో మన దేశం ప్రపంచ హబ్‌గా ఎదిగిందని, విదేశాలు కూడా మనల్ని ఆశ్రయిస్తున్నాయని తెలిపారు. డ్రోన్‌ల తయారీలో 150కి పైగా మన కంపెనీలు కీలకంగా పనిచేస్తున్నాయన్నారు. 2016లో మన దేశంలో 461 స్టార్టప్స్ ఉంటే నేడు 75 వేలకుపైగా ఉన్నాయన్నారు. వీటిలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో 1,200, సైబర్ సెక్యూరిటీలో వెయ్యికి పైగా స్టార్టప్స్ ఉన్నాయన్నారు.

మిస్సైల్స్‌లోనూ మేటిగా..

మిస్సైల్స్ రంగంలో ఎన్నో దేశాలకు మనం ఆదర్శంగా నిలిచామని సతీష్‌రెడ్డి చెప్పారు. సెంటీమీటర్ వ్యత్యాసం కూడా చూపకుండా నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఛేదించే మిస్సైల్ వ్యవస్థ మనకు ఏర్పడిందన్నారు. యూనివర్సిటీలు, విద్యాసంస్థలు ఇంక్యుబేషన్ సెంటర్లు ప్రారంభించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఎదగాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ గతంలో మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర భారత్ నినాదాలు మన సమాజానికి చేశారని.. నేడు 'మేక్ ఫర్ ద వరల్డ్' నినాదంతో ముందుకు వెళుతున్నామని వివరించారు. భారతీయ ఉత్పత్తుల కోసం ప్రపంచం ఎదురు చూడాలనేదే ప్రధాని లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు సతీష్‌రెడ్డి సమాధానాలిచ్చారు. వీసీ పి.రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, సిద్ధయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విశాఖ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు ఫలించవు బాబూ..

- వైజాగ్‌లో చంద్రబాబు బృందం ఆగడాలు చెల్లవు
- సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధతో విశాఖ బ్రాండ్ వాల్యూ పెరుగుతోంది
- వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి



సాక్షి, అమరావతి: 'సేవ్ ఉత్తరాంధ్ర' పేరుతో విశాఖ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు చంద్రబాబు చేస్తున్న కుట్రలు ఫలించవని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ వి.విజయసాయిరెడ్డి తెలిపారు. హేపెనింగ్ సిటీ వైజాగ్‌లో చంద్రబాబు బృందం ఆగడాలు చెల్లవని అన్నారు. రాజధాని అమరావతి నగర నిర్మాణం తేలిక కాదని చంద్రబాబుకు తెలిసి కూడా నాటకాలు ఆడారని శనివారం ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో నిలువ నీడ దక్కదనే భయంతోనే సేవ్ ఉత్తరాంధ్ర అంటూ దుర్మార్గమైన నాటకానికి చంద్రబాబు వర్గీయులు తెరతీశారని చెప్పారు. కడుపుమంట, రాజకీయ అసూయతో టీడీపీ చేపట్టిన అబద్ధాల ప్రచారోద్యమం జనాదరణ లేక నీరుగారిపోతుందన్నారు. హైదరాబాద్ తన పాలనలోనే మహానగరం అయిందనే కల్లబొల్లి కబుర్లతో 2014లో విభజిత ఆంధ్రకు చంద్రబాబు సీఎం అయ్యారన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ చావు దెబ్బతిన్నాక కూడా అమరావతి కబుర్లతోనే బాబు కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిందన్నారు. ఉత్తరాంధ్రకు గుండెకాయ విశాఖపట్నాన్ని రాష్ట్రానికి పాలన రాజధాని చేయాలని సంకల్పించిందని తెలిపారు. ఆర్థిక పునాదులు పటిష్టంగా ఉన్న వైజాగ్ వైఎస్సార్‌సీపీ పాలనలో శరవేగంతో ప్రగతి పథంలో పరుగులు తీస్తుందని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతతో వ్యవహరించాల్సిన టీడీపీ వికృత చేష్టలతో ఉద్యమాల పేరిట విధ్వంసకాండకు తెగబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అండ్ కంపెనీ అరాచక ఆందోళనలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తోంటే.. విశాఖను పాలన రాజధానిగా చూడడానికి ఇష్టపడని టీడీపీ చావు కేకలు పెడుతోందని అన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, చొరవతో విశాఖపట్నం బ్రాండ్ వాల్యూ ఊహించని రీతిలో పెరుగుతోందని తెలిపారు.

విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను టీడీపీ దెబ్బతీస్తోంది

- ప్రభుత్వ స్థలమైన రిషికొండలో ప్రభుత్వ కార్యాలయాలు కడితే తప్పేంటి?
- హైదరాబాద్‌లో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ఎక్కడ ఉన్నాయి?
- చంద్రబాబు ఇల్లు ఉంది కొండల మీద కాదా?
- ఉత్తరాంధ్రను కబ్జా చేసింది బాబు, కాపాడుతోంది.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- టీడీపీ నేతలపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజం



సాక్షి, విశాఖపట్నం: విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉత్తరాంధ్ర టీడీపీ నేతల తీరుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజమెత్తారు. శనివారం విశాఖ మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. గత రెండు రోజులుగా సేవ్ విశాఖ అంటూ పది మందిని పోగేసి టీడీపీ నేతలు హైడ్రామాను నడిపిస్తున్నారని మండిపడ్డారు. విశాఖను పాలనా రాజధానిగా వద్దనే ఉత్తరాంధ్ర ద్రోహులైన టీడీపీ నేతలు విశాఖను సేవ్ చేస్తారంటే ప్రజలు నమ్మాలా అని నిలదీశారు. టీడీపీ మాటలు, చేష్టలు చూస్తే.. అదొక తెలుగు డ్రామాల పార్టీ అనేది తెలుస్తోందన్నారు. విశాఖ పాలన రాజధాని కావడం ఇష్టం లేక.. కబ్జాలు జరుగుతున్నాయని, గంజాయి మాఫియా తయారవుతుందని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 11, 12 తేదీల్లో విశాఖకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వస్తున్న నేపథ్యంలో.. విశాఖ బ్రాండ్ ఇమేజ్ తగ్గించేందుకు టీడీపీ కుయుక్తులకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కళ్యాణి ఇంకా ఏమన్నారంటే..

బాబుకు ఇంకెంతకాలం ఊడిగం చేస్తారు?

ఉత్తరాంధ్రపై లేని ప్రేమను ఒలకబోస్తున్న టీడీపీ నేతలు ఇంకెంతకాలం చంద్రబాబుకు ఊడిగం చేస్తూ బతుకుతారు? మీకు ఆత్మాభిమానం, ఆత్మగౌరవం లేవా? ఈ ప్రాంత ప్రజల ఓట్లతో పదవులు పొందిన మీరు ఉత్తరాంధ్ర ప్రజల నోటి కాడ తిండిని తన్నేస్తారా? చంద్రబాబు కుట్రల్లో భాగమై.. ఉత్తరాంధ్రకు ద్రోహం చేయడమే మీ అజెండా. విశాఖలో లక్షల కోట్ల రూపాయల విలువైన టీడీపీ భూకబ్జాల నుంచి ఉత్తరాంధ్రను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ స్థలమైన రిషికొండను ప్రభుత్వ కార్యాలయాల కోసం, టూరిజం ప్రాజెక్టు కోసం అభివృద్ధి చేస్తే తప్పేంటి? హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ఎక్కడ ఉన్నాయి.. కొండల మీద కాదా?. హైదరాబాద్‌లో చంద్రబాబు ఇల్లు కొండల మీదే కదా ఉంది. రాజధాని కట్టే అవకాశం వస్తే.. చంద్రబాబు అమరావతి పేరుతో దోపిడీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్ఈబీని ఏర్పాటు చేసి గంజాయి, అక్రమ మైనింగ్‌లపై ఉక్కుపాదం మోపారు. నర్సీపట్నంలో గంజాయి మాఫియాను పెంచి పోషించింది అయ్యన్నపాత్రుడు కాదా? నర్సీపట్నం నుంచే దేశవ్యాప్తంగా గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నారని టీడీపీ హయాంలో అయ్యన్నపాత్రుడు సహచర మంత్రే మీడియా సాక్షిగా చెప్పారు. 14 ఏళ్లు చంద్రబాబు సీఎంగా ఉండి ఉత్తరాంధ్రకు ఒక్క మెడికల్ కాలేజీ.. ఇంజనీరింగ్ కాలేజీ.. సాగునీటి ప్రాజెక్టు అయిన తెచ్చారా? ప్రస్తుత ప్రభుత్వం విశాఖపట్నానికి ఇన్ఫోసిస్, ఏటీసీ టైర్ల కంపెనీ, అదానీ డేటా సెంటర్, నర్సీపట్నం, పాడేరు, పార్వతీపురంలలో మెడికల్ కాలేజీలు, బీచ్ కారిడార్, ఉద్దానానికి రూ.700 కోట్లతో మంచినీటి సౌకర్యం, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఆస్పత్రి ఇలా అన్నింటినీ తెచ్చింది అని వరుదు కళ్యాణి టీడీపీ నేతలపై నిప్పులు చెరిగారు.



ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళకు ప్రభుత్వ పథకాల లబ్ధి కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



నెల్లూరు రూరల్ చంద్రమౌళినగర్‌లో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

గ్రామ గ్రామానా అదే ఆదరణ

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కి తమ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని దీవిస్తున్నారు. అన్ని జిల్లాల్లో శనివారం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, అర్హులకు అవి అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.



వైఎస్సార్ జిల్లా కడపలో మహిళతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



చిత్తూరు జిల్లా కొటాలూరులో లబ్ధిదారులకు సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

క్లుప్తంగా

ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించడం అభినందనీయం

- ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ప్రశంస
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీసీ సంఘం నేతలు

సాక్షి, అమరావతి : ఆరోగ్యశ్రీని పేదలకు సంజీవనిలా అందించి ఆదుకుంటున్న ఆరోగ్య ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మారేష్ కొనియాడారు. ఆరోగ్యశ్రీ సేవలను విస్తరిస్తూ సీఎం నిర్ణయం తీసుకోవడంపై బీసీ సంఘం హర్షం వ్యక్తం చేసింది. విజయవాడలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మారేష్ మాట్లాడుతూ గతంలో పేదలకు వైద్యం అందని ద్రాక్షలా ఉండేదని, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించారని కొనియాడారు. ఆ తర్వాత అధికారంలోకొచ్చిన చంద్రబాబు ఆరోగ్యశ్రీని, ప్రజల ఆరోగ్యాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సీఎం జగన్ మరో రెండడుగులు ముందుకేసి ఆరోగ్యశ్రీ సేవలను పేదలకు విస్తృతంగా అందించడం గొప్ప విషయమన్నారు. తాజాగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలను విస్తరిస్తూ మరిన్ని ప్రొసీజర్స్‌ను చేర్చడం శుభపరిణామమని మారేష్ ప్రశంసించారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మొర్ల మహీధర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీరాణి పాల్గొన్నారు.

100 కౌంట్ రొయ్యకు రూ.240 ఇవ్వాల్సిందే

అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం



సాక్షి, అమరావతి: ఆక్వా రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని, వారికి ఏ మాత్రం నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తే అప్సడా చట్టం ప్రకారం చర్యలు తప్పవని ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా) వైస్ చైర్మన్ వడ్డి రఘురాం స్పష్టం చేశారు. విజయవాడలోని మత్స్యశాఖ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఆక్వా ట్రేడర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 కౌంట్ రొయ్యలకు రూ.240కు తక్కువ కాకుండా రైతులకివ్వాలని, ఇందులో ఏ ఒక్కరికీ మినహాయింపు లేదన్నారు. ఆక్వా కార్యకలాపాలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్న సంకల్పంతోనే అప్సడా చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ఫీడ్ తయారీదారులు, ప్రాసెసింగ్ యూనిట్లతో పాటు ఆక్వా ఉత్పత్తుల క్రయవిక్రయాలు చేసే వ్యాపారులంతా ఈ చట్టం పరిధిలోకే వస్తారన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా అప్సడా చట్టం కింద లైసెన్సు తీసుకోవాలని సూచించారు. అడ్డగోలుగా ఫీడ్ ధరలు పెంపు, రొయ్యల ధరలు తగ్గించడం వంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆక్వా సాధికారత కమిటీని ఏర్పాటు చేశారన్నారు. మంత్రుల నేతృత్వంలో ఈ కమిటీ సిఫార్సుల మేరకు ఇటీవలే ఫీడ్ ధరలను ఉపసంహరింప జేశారని చెప్పారు. అదే విధంగా రొయ్యల ధరలను కూడా పెంచారన్నారు. కమిషనర్ కే కన్నబాబు పాల్గొన్నారు.

మహిళలపై అసభ్యకర పోస్ట్‌లకు అడ్డుకట్టవేయాలి

డీజీపీకి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ లేఖ

సాక్షి, అమరావతి: మహిళలను అసభ్యకర పదజాలంతో దూషిస్తూ సోషల్ మీడియాలో నీచాతినీచంగా పెట్టే పోస్ట్‌లకు పోలీసు శాఖ అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఇటువంటి పోస్ట్‌లు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె శనివారం డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు. రాజకీయ దురుద్దేశాలతో మహిళలను టార్గెట్ చేసి అవమానకరమైన వ్యాఖ్యలతో తూలనాడటంపై ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ఈ అసభ్యకరమైన దాడిపై ప్రత్యేక బృందాలతో నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా సోషల్ మీడియాలో మహిళలను కించపరిచే పోస్టింగ్‌లకు అడ్డుకట్ట వేయాలన్నారు. కాగా, 'ఐటెం' వంటి పదాలకు జైలు శిక్షలు పడుతున్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని వాసిరెడ్డి పద్మ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌ను అన్ని రాజకీయ పార్టీల ట్విట్టర్ అకౌంట్లకు ట్యాగ్ చేశారు.



మరిన్ని మంచి ఫీచర్లతో సీఎం యాప్

ఫార్మర్ యాప్ ద్వారా రైతులకు ధరలు, మార్కెట్ వివరాలు

- వ్యాపారులకు నేరుగా రైతులు, పంటల వివరాలు
- పంట ఉత్పత్తులకు క్యూఆర్ కోడ్
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నాణ్యతా ప్రమాణాలు
- ఏ రైతు వద్ద పంట ఎప్పుడు సేకరించారో తెలుసుకునే అవకాశం
- సేంద్రియ ఉత్పత్తుల కొనుగోలుకు ప్రత్యేక వెసులుబాటు..రియల్ టైమ్ చెల్లింపులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రైతులకు అండగా నిలిచి, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూపొందించిన సీఎం యాప్‌ను మరింత ఆధునీకరించి రైతులకు, వ్యాపారులకు ప్రయోజనకరంగా ఉండేలా పలు ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. ఆర్బీకే కేంద్రంగా అందించే సేవల కోసం ఏపీ మార్క్‌ఫెడ్ అభివృద్ధి చేసిన సీఎం యాప్‌లో కొత్తగా తీసుకొచ్చిన ఫీచర్స్ ద్వారా పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల సమయంలో రైతులతో పాటు వ్యాపారులు అదనపు ప్రయోజనాలు పొందే అవకాశం కలుగుతుంది. రైతులు తాము పండించిన పంటకు మార్కెట్లో రేట్లు, నాణ్యత తదితర వివరాలన్నీ తెలుసుకునే వెసులుబాటు కలుగుతుంది. వ్యాపారులు కొనుగోలు చేసిన పంట, ఏ సీజన్‌లో సాగు చేశారు, ఎప్పుడు కోతకు వచ్చింది, ఎంత దిగుబడి వచ్చింది, ఎప్పుడు లోడింగ్ చేశారు.. ఏ గోదాములో ఎంత కాలం నిల్వ చేశారు.. కోసినప్పుడు నాణ్యత ఎలా ఉంది.. ప్రస్తుతం నాణ్యత ఎలా ఉంది.. ఇలా ప్రతి విషయాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ యాప్ సేవలను ఆర్బీకేలలో పొందే అవకాశాన్ని కల్పించారు.

ఉత్పత్తులకు రంగులు

సీఎం యాప్‌లో కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన క్యూఆర్ కోడ్ (సీల్) విధానం తీసుకొచ్చారు. బ్యాగ్‌పై ముద్రించే క్యూఆర్ కోడ్ ద్వారా ఆ ఉత్పత్తిని ఏ ఆర్బీకే పరిధిలో ఏ గ్రామానికి చెందిన రైతు నుంచి కొన్నారో ట్రేడర్ తెలుసుకోవచ్చు. నాణ్యత ప్రమాణాలను బట్టి ఉత్పత్తికో రంగు కేటాయించారు. సాధారణ నాణ్యతకు తెలుపు, అత్యుత్తమ నాణ్యతతో ఉంటే నీలం, సేంద్రియ పంటలకు ఆకు పచ్చ రంగు కేటాయించారు. ఈ–వేలంలో కొనుగోలుదారులు వారికి కావాల్సిన ఉత్పత్తులను గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

ఫార్మర్ ఆప్షన్‌తో ధరల వివరాలు

సీఎం యాప్‌లో కొత్తగా ఫార్మర్ ఆప్షన్ తీసుకొచ్చారు. దీని ద్వారా రైతులు పంట ఉత్పత్తుల మార్కెట్ ధరల వివరాలను స్వయంగా తెలుసుకోవచ్చు. వ్యవసాయ, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, రైతు బజార్లు, రాష్ట్ర, కేంద్ర గిడ్డంగులు, రైతు సాధికార సంస్థ, ఆయిల్‌ఫెడ్, నాఫెడ్ వంటి సంస్థలు కూడా వినియోగించుకునేలా ఈ యాప్‌ని అప్‌గ్రేడ్ చేశారు. యాప్ ద్వారా ప్రస్తుతం వాయిస్ అసిస్టెన్స్, ఈ–క్రాప్, ఎస్‌ఎంఎస్ హెచ్చరిక, ఆటో సేకరణ షెడ్యూల్, బయోమెట్రిక్, జియో ఫెన్సింగ్, ఈ–సైన్, ఆధార్ ఆధారిత చెల్లింపులు, ఆటో–జనరేషన్ బిల్లు, గూగల్ మ్యాప్స్, రియల్ టైమ్ పేమెంట్ ట్రాకింగ్ తదితర సేవలు అందిస్తున్నారు. సకాలంలో చెల్లింపులు జరిగేలా రియల్‌టైమ్ గవర్నెన్స్‌ను కూడా తీసుకొచ్చారు.

రసాయన అవశేషాలనూ తెలుసుకోవచ్చు

సీఎం యాప్‌లో ఇకపై పంట పండించిన విధానం, పద్ధతులను కూడా తెలుసుకోవచ్చు. ఇందుకోసం కొత్తగా నేచురల్ ఫార్మింగ్, సేంద్రియ ఫార్మింగ్ ఆప్షన్లు తీసుకొచ్చారు. వీటి ద్వారా ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించే రైతుల నుంచి నేరుగా కొనవచ్చు. యాప్‌లో రైతు సాధికార సంస్థ, ప్రైవేటు ఏజెన్సీల కెమికల్ పరీక్షల రిపోర్టులను అప్‌లోడ్ చేస్తారు. దీనివల్ల పంట ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు ఏ మేరకు ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చు.

నాణ్యతను ట్రాక్ చేయవచ్చు...

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఫీచర్ ద్వారా ప్రతి లాట్ నుంచి ర్యాండమ్‌గా 2 లేదా 3 బ్యాగ్‌లను ఫొటోలు తీస్తే చాలు... వాటిపై ఉండే క్యూఆర్ కోడ్‌తో వాటి నాణ్యత, పండించిన గ్రామం, ఎప్పుడొచ్చాయి, రైతు పేరు, సేకరణ తేదీ వంటి మొత్తం వివరాలు వెంటనే వస్తాయి. ఆన్‌లైన్, ఈ–వేలంలో పాల్గొనే వ్యాపారులకు ఇది చాలా ఉపయోగకరం.

'డిజిటల్ హెల్త్'లో ఏపీ ఆదర్శం

ప్రపంచ ఆరోగ్య సదస్సులో రాష్ట్ర మంత్రి విడదల రజిని

రెండు గ్లోబల్ 'డిజిటల్ హెల్త్' అవార్డులు అందుకున్న మంత్రి



సదస్సులో అవార్డు అందుకుంటున్న మంత్రి విడదల రజిని, ప్రత్యేక కార్యదర్శి నవీన్

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి చౌకగా అత్యాధునిక వైద్యం అందించడమే రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని, అందుకోసం వైద్య రంగంలో విప్లవాత్మక విధానాలు ప్రవేశపెడుతున్నారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. వైద్యుడు, మానవతావాది అయిన దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లోనే ఆయన తనయుడు సీఎం జగన్ సాగుతున్నారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో వైద్య రంగం అభివృద్ధికి ప్రవేశపెట్టిన సంస్కరణలు, అందరికీ వైద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపుగా ఏపీ ప్రభుత్వానికి రెండు గ్లోబల్ డిజిటల్ హెల్త్ అవార్డులు దక్కాయి. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సు (గ్లోబల్ డిజిటల్ హెల్త్ సమ్మిట్ – 2022) ముగింపు సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న మంత్రి రజిని ఈ అవార్డులను అందుకున్నారు. మహిళల కోసం డిజిటల్ హెల్త్ లోగోను ఆవిష్కరించారు. 14 దేశాలకు చెందిన ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు, వైద్య రంగ పారిశ్రామికవేత్తలు పాల్గొన్న ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌లో వైద్య, ఆరోగ్య రంగంలో అనుసరిస్తున్న విధానాలపై సవివరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డిజిటల్ హెల్త్‌లో రాష్ట్రానికి వచ్చిన అవార్డులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. లభ్యత, సౌలభ్యత, ఆమోదయోగ్యత, స్తోమత (4ఏస్) పునాదులుగా వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన 'నాడు–నేడు' ద్వారా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి సమగ్ర వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామని వివరించారు. ఆరోగ్య సంరక్షణలో భవిష్యత్తులో ఏపీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఏపీ ప్రభుత్వ కృషికి కేంద్ర ప్రభుత్వం డిజిటల్ హెల్త్‌లో ఇప్పటికే ఆరు అవార్డులు ఇచ్చిందన్నారు. పీపీపీ విధానంలో రాష్ట్రంలో హార్ట్ మెడికల్ టీచింగ్ యూనివర్సిటీ, రీసెర్చ్ వర్సిటీ, క్యాన్సర్ కేర్ సెంటర్ స్థాపన, డిజిటల్ వైద్య సేవల్లో కలిసి పని చేయాలని ఔత్సాహికులను ఆహ్వానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసే 16 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో భాగస్వాములు కావాలన్నారు. త్వరలో ఏపీలో 'ఇంటర్నెట్ ఆఫ్ మెడికల్ థింగ్స్'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఏపీలో డిజిటల్ పరిణామం మలుపు తీసుకున్న విధానంపై నమ్మి లక్ష్మి అనే మహిళ టెలీపాథాలజీ కథను వివరించారు.

ఏపీలో సమర్థంగా ఆరోగ్య కార్యక్రమాలు

ఏపీలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలో అత్యధికంగా 3,40,15,800 ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలు ఏపీలోనే ఉన్నాయన్నారు. హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ రిజిస్ట్రీలో 9,500 మంది ప్రభుత్వ వైద్యులు, 11,152 స్టాఫ్ నర్సుల నమోదు పూర్తయిందన్నారు. హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీలో 14,182 ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలు, ఈ-హాస్పిటల్ సాఫ్ట్‌వేర్ ద్వారా 121, డాక్టర్ కేర్ సాఫ్ట్‌వేర్ ద్వారా మరో 1,648 వసతులు నమోదు చేసినట్టు చెప్పారు. ఏఎన్‌ఎం మొబైల్ యాప్, ఎంవో యాప్, డాక్టర్ కేర్ ఈ-హాస్పిటల్, ఎంఎల్‌హెచ్‌పీ అప్లికేషన్, మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం, డాష్ బోర్డుతో డిజిటల్ హెల్త్‌ను మరో మెట్టు ఎక్కించడంలో ఏపీ ముందుందని తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జీఎస్ నవీన్ కూడా పాల్గొన్నారు.

జోరుగా ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్

- ఐదు రోజుల్లో 89,705 మందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, మందులు
- 3,160 విలేజ్ క్లినిక్స్ సందర్శించిన వైద్యులు
- 37వేల మందికి సాధారణ ఆరోగ్య పరీక్షలు
- 3,540 మంది గర్భిణులకు యాంటినేటల్ కేర్ పరీక్షలు
- ఉగాది నుంచి పూర్తిస్థాయిలో 'ఫ్యామిలీ డాక్టర్' అమలు



అంబేడ్కర్ కోనసీమ జిల్లా పాసర్లపూడిలంకలో నరాల బలహీనతతో బాధపడుతున్న సూర్యకాంతం ఇంటికి వెళ్లి పరీక్షిస్తున్న డాక్టర్ నితీష్‌కుమార్

సాక్షి, అమరావతి/నెట్‌వర్క్ : వైఎస్సార్ విలేజ్, వార్డు క్లినిక్స్ ద్వారా ఈ నెల 21 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ఫ్యామిలీ డాక్టర్' విధానం ట్రయల్ రన్ జోరుగా కొనసాగుతోంది. కేవలం ఐదు రోజుల్లోనే 26 జిల్లాల్లోని 3,160 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్‌లో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ ఐదు రోజుల్లో 89,705 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా మందులిచ్చారు. పక్షవాతంతో, నరాల బలహీనతలతో నడవలేని వారి ఇళ్లకు డాక్టర్లు, వైద్య సిబ్బంది స్వయంగా వెళ్లి పరీక్షలు నిర్వహించి మందులిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిజానికి ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కోసం ప్రతి పీహెచ్‌సీలో ప్రభుత్వం ఇద్దరు డాక్టర్లను నియమించింది. 104 మొబైల్ మెడికల్ యూనిట్‌తో సహా సిబ్బంది, డాక్టర్‌తో పాటు ఆశా వర్కర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

ఐదు రోజుల్లో ఇలా..

- ఓపీల ద్వారా 37,309 మందికి సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించారు.
- జ్వరంతో బాధపడుతున్న 11,247మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.
- 3,540 మంది గర్భిణులకు యాంటినేటల్ కేర్ పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు.
- 607 మంది బాలింతలకు, వారి బిడ్డలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.
- 2,956మందికి రక్తహీనత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు.
- ఇక జీవనశైలి జబ్బులతో పాటు అసంక్రమిత వ్యాధులతో బాధపడుతున్న 34,046 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.
- మరోవైపు.. 67 రకాల మందులతో పాటు 14 రకాల ర్యాపిడ్ కిట్లను వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లో అందుబాటులో ఉంచారు.

ప్రత్యేక యాప్ ద్వారా పర్యవేక్షణ

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ట్రయల్ రన్ అమలును ప్రత్యేక యాప్ ద్వారా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. డాక్టర్లు, సిబ్బంది ప్రవర్తనను తెలుసుకునేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశారు. ట్రయల్ రన్‌లో ఎదురయ్యే ఇబ్బందుల ఆధారంగా వాటిని సరిచేసుకుని ఉగాది నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ విధానంపై పల్లెల్లోని అన్ని వర్గాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

జగన్‌బాబుకు రుణపడి ఉంటాం



నేను బీపీ, షుగర్, శ్వాసకోస సమస్యలతో బాధపడుతున్నాను. రెండు మూడుసార్లు ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకున్నాను. వెళ్లినప్పుడల్లా రూ.4వేలకు పైగా అవుతోంది. ఈసారి మా విలేజ్ క్లినిక్‌లో డాక్టర్‌కి చూపించాను. పరీక్షించి మందులిచ్చారు. ఊర్లోనే డాక్టర్ వైద్యం చేయడం మాలాంటి వృద్ధులకు మంచిది. సీఎం జగన్ బాబుకు రుణపడి ఉంటాం.

– సన్యాసిదేవుడు, గన్నవరం, అనకాపల్లి జిల్లా

మాలాంటి వారికి ఒక వరం



సీఎం పుణ్యాన ఉచితంగా వైద్యం చేయడంతోపాటు ఇంటి వద్దకే వైద్యుడు రావడం సంతోషంగా ఉంది. మాలాంటి బీద వారికి ఫ్యామిలీ డాక్టర్ పథకం ఒక వరం. ఇప్పటివరకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఆర్‌ఎంపీ దగ్గరకు వెళ్లేవాళ్లం. ఇప్పుడు ఎక్కడికీ వెళ్లాల్సిన బాధలేదు.

– లక్ష్మీదేవి, ముద్దినాయనపల్లి, అనంతపురం జిల్లా

ఫ్యామిలీ ఫిజిషియన్‌కు మంచి ఆదరణ



ఈ పథకానికి ప్రజల్లో మంచి ఆదరణ వస్తోంది. ఇందుకు ఉద్యోగులుగా మా సహకారం ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అందిస్తాం. ఇప్పటివరకు పేదలు అప్పులుచేసి పట్టణాల్లో వైద్యం చేయించుకునేవాళ్లు. ఇప్పుడొక ఎంబీబీఎస్ డాక్టర్ నేరుగా ఇంటివద్దే వైద్యం అందించడం గొప్ప విషయం. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పిస్తాం.

– జిక్కల మాధవ, ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

రైతుల కోసం మొక్కల డాక్టర్లు

▶ మొదటి పేజీ తరువాయి

నీటి యాజమాన్యం, సూక్ష్మపోషక లోపాల గుర్తింపు, పురుగులు–తెగుళ్లు, వ్యాధి నిర్ధారణ, కలుపు నివారణ చేపట్టాలంటే వెంటనే పరీక్ష ఫలితాలు వస్తేనే సాధ్యమవుతుంది. గతంలో భూసార, నీటి పరీక్షలు చేయాలంటే రోజులు, వారాల సమయం పట్టేది. ఫలితాలొచ్చేలోగా అదును దాటిపోయేది. దీంతో చేసేది లేక మూస పద్ధతిలోనే భూసారంతో సంబంధం లేకుండా మోతాదుకు మించి ఎరువులు, పురుగుల మందులు వినియోగించేవారు. దీంతో పంటలు తరచూ తెగుళ్ల బారినపడి ఆశించిన దిగుబడులు రాక అన్నదాతలు ఆర్థికంగా ఇబ్బందిపడేవారు. ఇందుకు ప్రధాన కారణం తగినన్ని ప్రయోగశాలలు లేకపోవడం, సిబ్బంది కొరత ఉండేది. ఈ పరిస్థితికి చెక్ పెడుతూ ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్‌ను తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి గ్రామ స్థాయిలో ప్లాంట్ డాక్టర్లను అందుబాటులోకి తెస్తోంది. ఇందుకోసం రూ.100 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

60 సెకన్లలోనే ఫలితాలు

ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన భూ పరీక్షక్ పరికరాన్ని ప్రతి ఆర్బీకేలో వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ పరికరంలో మట్టి నమూనా వేస్తే.. భూమి స్వభావంతోపాటు భూమిలోని ఆరు (ఎన్, పీ, కే, ఓసీ, సీఈసీ, క్లే) పారామీటర్స్‌ను పరీక్షిస్తుంది. ఎలాంటి కెమికల్స్ ఉపయోగించకుండా స్పెక్ట్రోస్కోపీ, ఎల్‌ఓటీ టెక్నాలజీ ద్వారా కేవలం 60 సెకన్లలోనే ఫలితాలను అందిస్తుంది. రోజుకు వంద శాంపిల్స్‌ను పరీక్షించే సామర్థ్యం ఉన్న ఈ పరికరాల ద్వారా వచ్చే ఫలితాల ఆధారంగా భూమిలోని లోపాలను పసిగట్టవచ్చు. భూసారమే కాదు, సూక్ష్మపోషక లోపాలు, మొక్కలకు వచ్చే తెగుళ్లు, వ్యాధులను కూడా పరీక్షించి నిర్ధారించుకోవచ్చు. ఫలితాలను రైతుల మొబైల్ నంబర్లకు ఎస్‌ఎంఎస్, వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా పంపిస్తారు. ఫలితాల ఆధారంగా ప్లాంట్ క్లినిక్ (ఆర్బీకే) ద్వారా వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు సూచించే సిఫార్సులను రాతపూర్వకంగా (వైద్యుని ప్రిస్క్రిప్షన్ మాదిరిగా) రైతులకు అందిస్తారు. ఏ రకమైన ఎరువులు ఎంత మోతాదులో ఏ సమయంలో వాడాలో రాతపూర్వకంగా రైతులకు అందిస్తారు.

రైతులకు బహుళ ప్రయోజనాలు

- ప్రతి రైతుకు సాయిల్ హెల్త్ కార్డు ఇస్తారు. శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకే ఎరువులు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. సాయిల్ హెల్త్ కార్డుల్లో సూచించే సిఫార్సుల వల్ల ఎరువుల వినియోగం 20–25 శాతం తగ్గుతుంది
- పంటకు సోకే తెగుళ్లను ప్లాంట్ క్లినిక్స్‌లో ఏర్పాటు చేసే పరికరాలతో ఇట్టే పసిగట్టవచ్చు. తెగుళ్లు, వ్యాధుల ఉధృతి ఎక్కువగా ఉంటే శాంపిల్స్ సేకరించి వైఎస్సార్ అగ్రి ల్యాబ్స్‌కు పంపించి పరీక్షిస్తారు.
- వ్యాధులు, తెగుళ్లు సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యల వల్ల పురుగుల మందుల వినియోగం 15–25 శాతం తగ్గుతుంది.
- మొత్తంగా రైతుకు పెట్టుబడి ఖర్చులు కనీసం 15–20 శాతం తగ్గుతాయి. దిగుబడుల్లో నాణ్యత పెరుగుతుంది. గతంతో పోలిస్తే 18–20 శాతం వరకు ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది.
- పెట్టుబడి ఖర్చులు తగ్గడం, దిగుబడులు పెరగడం వలన రైతులు కనీసం 20–25 శాతం అదనంగా ఆదాయం పొందే అవకాశం కలుగుతుంది.

సీఎం జగన్ ఆలోచన మేరకు

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలో భాగంగానే 'ప్లాంట్ డాక్టర్' విధానానికి రూపకల్పన చేశాం. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ప్లాంట్ క్లినిక్స్ రైతులకు అందుబాటులోకి రానున్నాయి.

– పూనం మాలకొండయ్య, స్పెషల్ సీఎస్, వ్యవసాయ శాఖ

ఏపీజీఎల్ఐ ప్రీమియం శ్లాబ్ రేట్లు మార్పు

సాక్షి, అమరావతి: పీఆర్సీ–2022 అనుసరించి ప్రభుత్వ బీమాకు సంబంధించి నిర్బంధ శ్లాబ్‌రేట్ల గరిష్ట పరిమితిని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ బీమా సంయుక్త సంచాలకులు ఎస్.లింగమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, మున్సిపల్, నగరపాలక సంస్థలు, ప్రజా రవాణా ఉద్యోగులకు ప్రభుత్వ బీమాకు అర్హత వయసు 21 నుంచి 57 సంవత్సరాలుగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. గతంలో అమలు చేసిన గరిష్ట ప్రీమియం పరిధి 20 శాతాన్ని ఈ ఉత్తర్వులు ద్వారా రద్దు చేసి అన్ని పాలసీల గరిష్ట ప్రీమియం ప్రస్తుత మూల వేతనంపై 15 శాతం వరకు పెంచే విధంగా మార్పులు చేసినట్లు ఆయన తెలిపారు. మూల వేతనంపై 8 శాతం కన్నా పైబడి ప్రీమియం చెల్లించిన ఉద్యోగులు గత మూడు సంవత్సరాల్లో వాడుకున్న మెడికల్ లీవ్ వివరాలు (ఎస్ఆర్ పత్రాలతో) డీడీవో ధ్రువీకరించి సివిల్ సర్జన్ లేదా సివిల్ అసిస్టెంట్ సర్జన్ జారీచేసిన గుడ్‌హెల్త్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు ప్రీమియం జమ అయిన తేదీ నుంచి మొదటి పాలసీ జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఉద్యోగి ఒక సంవత్సరం సర్వీసు విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మాత్రమే వారికి గరిష్ట ప్రీమియంపై 15 శాతం వరకు పెంపుదలకు అవకాశం ఉంటుందన్నారు. 57 ఏళ్లు దాటిన తరువాత పంపిన ప్రతిపాదనలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని, అటువంటి మొత్తాలను ఇన్సూరెన్స్ బోనస్ లేకుండా అనధికార మొత్తాలుగా పరిగణించి చందాదారులకు తిరిగి చెల్లిస్తామన్నారు.

ఇక ఎన్నైనా సర్టిఫికెట్లు

▶ మొదటి పేజీ తరువాయి

వర్తిస్తుందని చెబుతున్నారు. కాగా, గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్తగా ప్రవేశపెట్టే ఈ విధానం ద్వారా కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ ఎక్కువగా అవసరమయ్యే విద్యార్థులు, నిరుద్యోగులు ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు. గ్రామ వార్డు సచివాలయాల్లో అందజేస్తున్న సర్టిఫికెట్లలో నిబంధనల ప్రకారం అవకాశం ఉన్న అన్నింటికి ఈ విధానం వర్తింపచేసేలా అధికారులు ఆలోచన చేస్తున్నారు.

వాట్సాప్ ద్వారా కూడా సర్టిఫికెట్లు..

ఆన్‌లైన్‌లో బస్సు, రైలు టికెట్లు వంటివి బుక్ చేసుకున్నప్పుడు ఆ టికెట్ కాపీ లింకు మెసేజ్ రూపంలో సెల్‌ఫోన్‌కు వస్తోంది. ఆ తరహాలోనే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా జారీ చేస్తున్న సర్టిఫికెట్లను కూడా సంబంధిత అధికారుల ఆమోదం పొందిన వెంటనే దరఖాస్తుదారుల వాట్సాప్‌కు కాపీ లింకును పంపే విధానానికి శ్రీకారం చుట్టనున్నట్టు అధికారులు వెల్లడించారు.



వంచకుడై ధనము సంపాదించిన వానికంటె యథార్థముగా ప్రవర్తించు దరిద్రుడు వాసి.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం శరదృతువు, కార్తీక మాసం, **తిథి:** శు.పంచమి ఉ.8.11 వరకు, తదుపరి షష్ఠి తె.5.51 వరకు **నక్షత్రం:** మూల ఉ.10.30 వరకు, తదుపరి పూర్వాషాఢ, **వర్జ్యం:** ఉ.9.00 నుండి 10.32 వరకు, తిరిగి రా.7.27 నుండి 8.55 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.54 నుండి 4.40 వరకు, **అమృతఘడియలు:** తె.4.23 నుండి 5.42 వరకు (తెల్లవారితే సోమవారం).

సూర్యోదయం : 6.01
సూర్యాస్తమయం : 5.27
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

గౌతమ్ గంభీర్ (బీజేపీ ఎంపీ)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఘాజియాబాద్ వెళుతుంటే ఢిల్లీ–మీరట్ ఎక్స్‌ప్రెస్ హైవేకు కుడివైపున.. కాస్త దూరంగా పెద్ద కొండ వంటి ప్రదేశంలో ఒక మనిషి నిలబడి ఉండటం నాకు కనిపించింది!

ఆ కొండ వంటి ప్రదేశం నాకు తెలిసిందే. అయితే అక్కడ కనిపిస్తున్న ఆ మనిషి ఎవరో తెలుసుకోవడం కోసం కారును రోడ్డు మీదనే కొంచెం స్లో చేసి అటువైపు చూశాను. అక్కడ ఉన్నది ఒక మనిషి కాదు. కొందరు మనుషులు! ఆ కొందరు మనుషులను వేరుచేసుకుని, ముందుకు నడుస్తూ ఉన్నట్లున్న ఆ ఒక మనిషి ఎవరా అని పరిశీలనగా చూడకముందే అతడు అరవింద్ కేజ్రీవాల్ అని నాకు తెలిసిపోయింది.

అతడు వేసుకున్న బ్లూ షర్ట్, గ్రే కలర్ ప్యాంటు, అతడి జేబులో కనిపిస్తున్న బ్లాకలర్ క్యాప్ బాలిపెన్ను, అతడి పక్కనే నడుస్తున్న ఢిల్లీ ఉప–ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను చూసి నేనతడిని కేజ్రీవాల్‌గా గుర్తించలేదు. ఆ కొండను చూసి పోల్చుకున్నాను.

రెండు రోజులుగా ఢిల్లీలో ఆ కొండ గురించి మాట్లాడుతున్న ఒకే ఒక వ్యక్తి కేజ్రీవాల్. అందుకే పోల్చుకోగలిగాను.



కేజ్రీవాల్ ఐడెంటిటీ కేజ్రీవాల్‌కు ఉండొచ్చు, అలాంటి మరింకే ఐడెంటిటీ ఢిల్లీలోని ఆ కొండకు ఉంది. నిజానికది కొండ కాదు. కొండలా పెరిగిపోయిన ఘాజీపూర్ డంప్‌యార్డ్. ఆ డంప్‌యార్డ్ దగ్గర కనుక అతడు కనిపించకుండా ఉంటే అతడు కేజ్రీవాల్ అని గుర్తించడానికి నాకొంత సమయమైతే పట్టి ఉండేదే!

ఢిల్లీ సీఎం ఆఫీసు నా నియోజకవర్గంలోకి రాదు కానీ, ఢిల్లీలోని ఆ ఘాజీపూర్ డంప్‌యార్డ్ ఢిల్లీ సీఎం పరిధిలోకి వెళుతుంది. ఘాజీపూర్ ఈస్ట్ ఢిల్లీ కిందికి వస్తుంది కనుక 2019లో నేను 'ఈస్ట్ ఢిల్లీ' ఎంపీగా ఎన్నికవగానే మొదట ఆ డంప్‌సైట్ దూడానికే వెళ్లాను. ఢిల్లీ పౌరుల తలొక్క దూడాన్నసంత ఎత్తులో ఢిల్లీ నగరం తలదించుకునేలా ఉంది ఘాజీపూర్ డంప్‌యార్డ్ అప్పటికి 65 మీటర్ల ఎత్తున ఉండేది. మరో తొమ్మిదడుగులు పెరిగితే కుతుబ్ మినార్‌ను మించిపోయేదే!

"మీరు కూడా ఒక చెయ్యి వెయ్యాలి కేజ్రీవాల్‌జీ.. డంప్‌యార్డ్‌ను క్లీన్ చేద్దాం.." అని వెంటనే ఒక లెటర్ రాశాను.

'నేనా!!' అన్నట్లుగా ముక్కు మూసుకున్నారు కేజ్రీవాల్.

ఎంపీ నిధులు ధారపోస్తే డంప్‌యార్డ్ ఎత్తు రెండేళ్లలో 40 అడుగులకు తగ్గింది.

తర్వాత మళ్లీ, "ఇప్పటికైనా మీరొక చెయ్యి వెయ్యాలి కేజ్రీవాల్‌జీ.." అని మరొక లెటర్ రాశాను.

"డంప్‌యార్డ్ మా పరిధిలోనిదే అయినా, సెంట్రల్ గవర్నమెంట్ మీ పరిధిలోనే ఉంది కాబట్టి.. ఆ పని మీదే.." అన్నారు కేజ్రీవాల్!

నేను ఎంపీని కాకముందు ఐదేళ్లు, ఎంపీని అయ్యాక మూడేళ్లు కేజ్రీవాల్ అటువైపే రాలేదు. హఠాత్తుగా ఇప్పుడు ఈ డంప్ యార్డ్‌లో బ్లూ షర్ట్, గ్రే కలర్ ప్యాంటు వేసుకుని, జేబులో బాల్‌పెన్నుతో కనిపిస్తున్నారు!

కష్టాలు చెబితేనంటున్నాయంటే వర్షం రాబోతోందని కేజ్రీవాల్.. దేవుళ్లు, డంప్‌యార్డ్ అంటున్నారంటే ఓట్ల కోసం రాబోతున్నాడని! గుజరాత్‌లో ముస్లిం ఓట్ల కోసం.. హిందూ దేవుళ్లు, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జీజేపీ పడే ఓట్ల కోసం.. డంప్‌యార్డ్!

కరెన్సీ నోట్లపై దేవుళ్ల ఫొటోలను ముద్రిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని కేజ్రీవాల్ కొత్త ప్రచారం మొదలుపెట్టారు! అది ఎవరి మీద వేస్తున్న సెటైర్ అనుకోవాలి? దేవుళ్ల మీదా, దేశ ప్రజల మీదా? దేవుళ్లనైనా డంప్‌యార్డ్‌లో పడేయగలిగిన వాళ్లు మాత్రమే ఇలా మాట్లాడగలరు.

లక్ష్మీదేవి, గణేశ్ ఫొటోలను కరెన్సీ నోట్లపై ముద్రించాలని 130 కోట్ల మంది భారతీయుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రధానికి లేఖ రాశారు కేజ్రీవాల్!

ఆ సమయంలో ముక్కోటి దేవతలు ఆయనకు గుర్తుకు రాలేదేమో! లేకుంటే దేవతల తరఫున కూడా ఒక విజ్ఞప్తి లేఖను ప్రధానికి అందజేసి ఉండేవారే!

నెలలు నిండని కాన్పు!



మీడియాలో కనిపించినంత సంచలనం జనంలో కనిపించ లేదు. ఫామ్‌హౌస్ ఎపిసోడ్‌ను చూసి ప్రజలు ఆశ్చర్యచకితు లైనట్టుగా దాఖలాలు ఎక్కడా దొరకలేదు. సంతలో పశువుల బేరానికి దీటుగా ప్రజా ప్రతినిధుల్ని వేలం వేసినా ఎవరూ అవాక్కయ్యే పరిస్థితి లేదు. రచ్చబండ మీద ప్రజాస్వామ్యాన్ని తులాభారం వేసినా ఎవరూ దిగ్భ్రాంతికి గురయ్యే అవకాశమే లేదు. సమస్త జనావళి హృదయాల్లోంచి సున్నితత్వాన్ని పారద్రోలి దిటవు గుండెలు ప్రసాదించిన మన రాజకీయ పార్టీలకు జేజేలు. తమ మాటల ద్వారా, చేతల ద్వారా మన పార్టీలు ప్రజలకు స్థితప్రజ్ఞతను అనుగ్రహించాయి.

తాండూరు శాసనసభ్యుడు పైలట్ రోహిత్‌రెడ్డి ద్వారా వేయించిన ఫామ్‌హౌస్ బాంబు నుంచి పొగ మాత్రమే వచ్చింది. అది సరిగ్గా పేలకపోవడానికి చాలా కారణా లున్నాయి. ఫిరాయింపుల అండతో రాజ్య విస్తరణ చేసుకోవ డానికి భారతీయ జనతా పార్టీ తహతహలాడుతున్నదనేది బహిరంగ రహస్యం. అప్రజాస్వామికమైన పద్ధతులతో, అపవిత్రమైన ఎత్తుగడలతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలను అది కూల్చివేసిందన్న విషయం కూడా అక్షరసత్యం. రాజ్యాంగం ప్రసాదించిన ఫెడరల్ వ్యవస్థకూ, ఈ నేల తల్లి వెదజల్లే సహజ



జనతంత్రం

వర్ధెల్లి మురళి

సుగంధమైన లౌకికత్వానికీ కేంద్రం ఉరితాళ్లు పేనుతున్న సంగతి కూడా ముమ్మాటికీ నిజం.

తన రాజ్య విస్తరణ కాంక్షలో భాగంగా తెలంగాణను తదుపరి టార్గెట్‌గా ఎంచుకున్నదని రాష్ట్ర ప్రజలందరికీ ఇప్పటికే అర్థమైంది. ఈ మహత్తర కార్యసాధన కోసం కూడా అది ఫిరాయింపుల బాటనే ఎంచుకున్నది. అతి త్వరలోనే తమ పార్టీలో కొందరు అధికార పార్టీ ప్రముఖులు చేరబోతున్నారని రాష్ట్ర బీజేపీ నాయకులు పలు సందర్భాల్లో ప్రకటించారు. కనుక మొన్నటి ఎపిసోడ్ పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. ఇటువంటి ఫిరాయింపుల బాగోతాన్ని ఎండగట్టాలని అధికార టీఆర్ఎస్ పార్టీ భావించడంలో తప్పేమీ లేదు. అందుకోసం అది ఎటు వంటి ట్రాప్ విసిరినా సమర్థనీయమే. అయితే ఈ వ్యవహారాన్ని ట్రాప్ చేశారా లేక డిజైన్ చేశారా అన్నదానిపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి.

బుధవారం సాయంత్రం జరిగిన ఘటనపై శనివారం మధ్యాహ్నం వరకూ 'లీకు'లపైనే మీడియా ఆధారపడవలసి వచ్చింది. పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఒక్కటే అధికారిక పత్రం. మిగిలినవన్నీ లీకులే. నిందితుల రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును శనివారం మధ్యాహ్నం హైకోర్టు కొట్టివేసింది. ఆ తర్వాతనే రాష్ట్ర మంత్రి, టీఆర్ఎస్ కీలక నాయకుడైన కేటీఆర్ మీడియాతో మాట్లాడా తారాన్న సమాచారం వచ్చింది. కానీ, కేసు దర్యాప్తు జరుగుతున్న దశలో దానిపై స్పందించడానికి ఆయన నిరాకరించారు. బుధవారం నాటి వ్యవహారానికి కార్యస్థలం మొయినాబాద్ సమీపంలోని రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్. రాత్రి 7–8 గంటల మధ్యన సైబరాబాద్ పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌పై దాడి చేశారు. ఇంకో గంట తర్వాత మీడియాకు ఉప్పందింది.

ఫామ్‌హౌస్‌లో వంద కోట్ల రూపాయల నగదు దొరికిందని మీడియాకు లీకులందాయి. దాన్ని కొంతసేపు ప్రసారం చేసిన తర్వాత దొరికిన నగదును 15 కోట్లకు తగ్గిస్తూ మరోసారి 'లీక్' వచ్చింది. చివరకు అర్ధరాత్రి సమయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మీడియాతో మాట్లాడినప్పుడు డబ్బుల ప్రస్తావన రాలేదు. ఈ కుప్పదాట్లకు కారణమేమిటో పోలీసులు వివరణ ఇవ్వకపోగా తప్పంతా మీడియాదేనని దులిపేసుకున్నారు. ఇప్పటివరకు లీకుల ద్వారా వచ్చిన సమా చారాన్ని బట్టి అక్కడ డబ్బేమీ దొరకలేదని అనుకోవాలి. నిందితులు 'పేర్కొంటున్న ఆ ముగ్గురి సంభాషణల్లో 'వంద' అనే మాట మాత్రం దొర్లింది.

ఆ ముగ్గురిలో స్థానిక బ్రోకర్‌గా చెబుతున్న నందు అనే వ్యక్తికి కల్పితమైన రాజకీయ విధేయత ఏమీ లేనట్టు తెలుస్తున్నది. అన్ని పార్టీల నాయకులతో పరిచయాలు పెంచు కొని, ఫోటోలు దిగి, ప్రచారం చేసుకునే తరహా వ్యక్తిగా అర్థమవుతున్నది. మిగిలిన ఇద్దరు కూడా బీజేపీ నాయకులుగా అంతగా గుర్తింపు పొందినవారు కాదు. వాళ్ల మాటల్లో బీజేపీ అగ్రనేతల పేర్లు దొర్లినంత మాత్రాన అది సాక్ష్యంగా పనికి వస్తుందా? సమాజంలో చాలామంది మోసగాళ్లు తమకు వీవీఐపీలతో దగ్గరి పరిచయముందని అమాయకులను బురిడీ కొట్టిస్తుంటారు. మోసపోయిన అమాయకులు సదరు వీవీఐపీ లపై కేసు పెడతానంటే ఒప్పుకుంటారా? ఇప్పటి

బీజేపీ తన రాజ్య విస్తరణ కాంక్షలో భాగంగా తెలంగాణను తదుపరి టార్గెట్‌గా ఎంచుకున్నదని రాష్ట్ర ప్రజలందరికీ ఇప్పటికే అర్థమైంది. ఈ మహత్తర కార్యసాధన కోసం కూడా అది ఫిరాయింపుల బాటనే ఎంచుకున్నది. అతి త్వరలోనే తమ పార్టీలో కొందరు అధికార పార్టీ ప్రముఖులు చేరబోతున్నారని రాష్ట్ర బీజేపీ నాయకులు పలు సందర్భాల్లో ప్రకటించారు. కనుక మొన్నటి ఎపిసోడ్ పెద్దగా ఆశ్చర్యం కలిగించ లేదు. ఇటువంటి ఫిరాయింపుల బాగోతాన్ని ఎండ గట్టాలని అధికార టీఆర్ఎస్ పార్టీ భావించడంలో తప్పేమీ లేదు. అందుకోసం అది ఎటువంటి ట్రాప్ విసిరినా సమర్థనీయమే. అయితే ఈ వ్యవహారాన్ని ట్రాప్ చేశారా లేక డిజైన్ చేశారా అన్నదానిపై భిన్న మైన వాదనలు వినిపిస్తున్నాయి.

బుధవారం సాయంత్రం జరిగిన ఘటనపై శనివారం మధ్యాహ్నం వరకూ 'లీకు'లపైనే మీడియా ఆధారపడవలసి వచ్చింది. పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఒక్కటే అధికారిక పత్రం. మిగిలినవన్నీ లీకులే. నిందితుల రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును శనివారం మధ్యాహ్నం హైకోర్టు కొట్టివేసింది. ఆ తర్వాతనే రాష్ట్ర మంత్రి, టీఆర్ఎస్ కీలక నాయకుడైన కేటీఆర్ మీడియాతో మాట్లాడ తారన్న సమాచారం వచ్చింది. కానీ, కేసు దర్యాప్తు జరుగుతున్న దశలో దానిపై స్పందించడానికి ఆయన నిరాకరించారు. బుధవారం నాటి వ్యవహారానికి కార్యస్థలం మొయినాబాద్ సమీపంలోని రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్. రాత్రి 7–8 గంటల మధ్యన సైబరాబాద్ పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌పై దాడి చేశారు. ఇంకో గంట తర్వాత మీడియాకు ఉప్పందింది.

వరకు బయట కొచ్చిన వివరాలను బట్టి ఈలెక్కన ఆలోచించవలసి వస్తున్నది. ఐంతమందివరకు సాక్ష్యాలు ఐంకేమున్నా ఉన్నాయా? ఉంటే ఆ 'లీకు'లు ఎప్పుడు ఎలా బయటకు వస్తాయో తెలియదు.

ఇది నిజంగా బీజేపీ ఆపరేషన్‌లో భాగమే అనుకుందాము. ఆ 'నిందితులు' బీజేపీ కేంద్ర నాయకత్వం పనుపున పని చేస్తున్నారని అనుకుందాము. వారి మాటల ప్రకారం ఈ నలు గురు చేరిక పక్కా అయితే పార్టీ అగ్ర నాయకులు రంగంలోకి వస్తారు. ఇంకో రెండు మూడు రోజులు వేచి ఉంటే ఆ కన్నపు దొంగల్ని కన్నంలోనే పట్టేసుకొని ఉండేవారు కదా? అంతటి అద్భుతమైన, అమూల్యమైన అవకాశాన్ని ఎందుకు జారవిడుచుకున్నారు? జాతీయ స్థాయిలో బీజేపీని దోషిగా నిలబెట్టే తిరుగు లేని సందర్భాన్ని ఎందుకు కాలదన్నుకున్నారు? ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రాష్ట్రం తరువాత రాష్ట్రాన్ని కబళిస్తూ వస్తున్న బీజేపీ దండయాత్రకు ముకుతాడు వేయడం కోసం మరో రెండు రోజులు ఎందుకు ఓపిగ్గా ఉండలేకపోయారు? సీబీఐ, ఐటీ, ఈడీల త్రిశూల ప్రహారంతో గిట్టని రాజకీయ పక్షాలపై కక్ష సాధిస్తున్న కాషాయ పార్టీని బోనెక్కించగల బంగారు ఘడియను కోసం ఎందుకు ఎదురుచూడలేకపోయారు?

సామాన్యుల మెదళ్లలో ఇటువంటి ప్రశ్నలు మొలకెత్తడం సహజం. రేపోమాపో ఈ సందేహాలకు పటాపంచలు చేయగల మరిన్ని ఆడియో వీడియో సాక్ష్యాలు బయటకొస్తాయేమో చూడాలి. అప్పటిదాకా ఈ లీకుల వ్యవహారాన్ని ప్రీ మెచ్యూర్ డెలివరీగానే పరిగణించవలసి ఉంటుంది. ఈ నెలలు నిండని కాన్పు కార్యక్రమాన్ని టీఆర్ఎస్ పెద్దలు ఎందుకు ఎంచుకొని ఉంటారు? మునుగోడు ఉపఎన్నికను ప్రభావితం చేయడం అనేది తప్ప మరో తక్షణ కారణం కనిపించడం లేదు. అధికా రంలో ఉండి, అనేక జనరంజక కార్యక్రమాలను అమలుచేస్తున్న పార్టీ ఒక ఉపఎన్నికలో గెలవడం కోసం బ్రహ్మాస్త్రాలను ఆశ్రయించవలసిన అగత్యం ఉంటుందా? ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యే, పదిహేళ్లుగా మంత్రి హోదాను మోహరించి నెలరోజు లుగా కోరిన వరాలను తీరుస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ప్రమాదకరమైన శత్రువు బలంగా దూసుకొస్తున్నాడన్న అభిప్రాయం కలిగినప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసు కోవడం తప్పులేదని అనుకుందాము. కానీ ఆ జాగ్రత్తలు ఏ మేరకు సత్ఫలితాలనిస్తున్నాయనే గ్రౌండ్ వర్క్ పై కూడా ఆధారపడుండాలి.

క్షేత్రస్థాయి సమాచారాన్ని బట్టి, వివిధ సంస్థలు చేపట్టిన సర్వేలను బట్టి చూస్తే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన దగ్గర్నుంచీ నేటివరకూ అధికార టీఆర్ఎస్ పార్టీ మెరుగైన స్థితిలోనే ఉన్నట్టు తెలుస్తున్నది. ఆధిక్యతలో హెచ్చుతగ్గులుంటు న్నాయే తప్ప పూర్తిగా ఎప్పుడూ దిగజారలేదు. పదిరోజుల కింద ఉన్నంత మెరుగైన పరిస్థితి ఆడియో టేపుల లీకుల తర్వాత ఈరోజున లేదు. ఆ టేపుల్లో ఉన్న బాగోతం జనంలోకి పూర్తిగా చేరలేదా? చేరినా ప్రయోగం ఫలించలేదా? అన్నది తేలవలసి ఉన్నది. ఒక ఉపఎన్నికలో ఇంతగా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నప్పటికీ యాభై శాతం ఓట్లను సంపాదించే పరిస్థితిలో మాత్రం టీఆర్ఎస్ లేదని చెప్పవచ్చు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోణంలో ఆలోచిస్తే ఇది ఆ పార్టీకి ఆందోళన కలిగించే విషయమే. రెండు ప్రధాన ప్రతిపక్షాల మధ్య వ్యతిరేక ఓటు చీలిపోతే తాము సుల భంగా గట్టెక్కగలమనే ఆలోచన ఆ పార్టీ పెద్దలకు ఉండవచ్చు. ఇటువంటి అంచనాలు తప్పనిసరిగా నిజం కావాలనే రూలేమీ లేదు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బలంగా ఉంటే ఈ రూల్ మారవచ్చు. ఇప్పటికే రెండుసార్లు అధికారంలో ఉన్నారు కాబట్టి కొంత వ్యతిరేకత సహజంగానే ఉంటుంది. అది తీవ్రంగా ఉంటే ఒక ప్రతిపక్షం పూర్తిగా బలహీనపడి మరొకటి బలపడవచ్చు. దుబ్బాక, హుజూరాబాద్‌లలో జరిగింది అదే. ఆ రెండుచోట్లా ప్రభుత్వ వ్యతిరేకత కంటే గెలిచిన అభ్యర్థుల పట్ల సానుభూతి ఈ పోలరైజేషన్‌కు కారణమైంది. మునుగోడులో కూడా మూడో పార్టీ అభ్యర్థి, ఆ పార్టీకి

క్షేత్రస్థాయి సమాచారాన్ని బట్టి, వివిధ సంస్థలు చేపట్టిన సర్వేలను బట్టి చూస్తే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన దగ్గర్నుంచీ నేటివరకూ అధికార టీఆర్ఎస్ పార్టీ మెరుగైన స్థితిలోనే ఉన్నట్టు తెలుస్తున్నది. ఆధిక్యతలో హెచ్చు తగ్గులుంటున్నాయే తప్ప పూర్తిగా ఎప్పుడూ దిగజార లేదు. పదిరోజుల కింద ఉన్నంత మెరుగైన పరిస్థితి ఆడియో టేపుల లీకుల తర్వాత ఈరోజున లేదు. ఆ టేపుల్లో ఉన్న బాగోతం జనంలోకి పూర్తిగా చేరలేదా? చేరినా ప్రయోగం ఫలించలేదా? అన్నది తేలవలసి ఉన్నది. ఒక ఉపఎన్నికలో ఇంతగా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నప్పటికీ యాభై శాతం ఓట్లను సంపాదించే పరిస్థితిలో మాత్రం టీఆర్ఎస్ లేదని చెప్పవచ్చు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోణంలో ఆలోచిస్తే ఇది ఆ పార్టీకి ఆందోళన కలిగించే విషయమే. రెండు ప్రధాన ప్రతిపక్షాల మధ్య వ్యతిరేక ఓటు చీలిపోతే తాము సుల భంగా గట్టెక్కగలమనే ఆలోచన ఆ పార్టీ పెద్దలకు ఉండ వచ్చు. ఇటువంటి అంచనాలు తప్పనిసరిగా నిజం కావా లనే రూలేమీ లేదు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బలంగా ఉంటే ఈ రూల్ మారవచ్చు. ఇప్పటికే రెండుసార్లు అధి కారంలో ఉన్నారు కాబట్టి కొంత వ్యతిరేకత సహజం గానే ఉంటుంది. అది తీవ్రంగా ఉంటే ఒక ప్రతిపక్షం పూర్తిగా బలహీనపడి మరొకటి బలపడవచ్చు. దుబ్బాక, హుజూరాబాద్‌లలో జరిగింది అదే. ఆ రెండుచోట్లా ప్రభుత్వ వ్యతిరేకత కంటే గెలిచిన అభ్యర్థుల పట్ల సాను భూతి ఈ పోలరైజేషన్‌కు కారణమైంది. మునుగోడులో కూడా మూడో పార్టీ అభ్యర్థి, ఆ పార్టీకి ఉన్న పలుకుబడి స్థాయిలో ఓట్లు రాబట్టలేకపోవచ్చన్న అంచనాలున్నాయి. ఇక్కడ సింపతీ ఫ్యాక్టర్ లేదు. కనుక మూడో ప్రతిపక్షం ఓట్లు రెండో ప్రతిపక్షానికి బదిలీ అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పెరుగుతున్నట్టుగానే పరిగణించాలి.

ఉన్న పలుకుబడి స్థాయిలో ఓట్లు రాబట్టలేక పోవచ్చన్న అంచనాలున్నాయి. ఇక్కడ సింపతీ ఫ్యాక్టర్ లేదు. కనుక మూడో ప్రతి పక్షం ఓట్లు రెండో ప్రతిపక్షానికి బదిలీ అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పెరుగుతున్నట్టుగానే పరిగణించాలి.

ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో గెలిచి టీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టాలంటే, జాతీయ స్థాయిలో కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడ టంతో సమానంగా ఇల్లు చక్కదిద్దుకోవడానికి ప్రాధాన్య మివ్వాల్సి ఉంటుంది. టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే ఓటు కూడా బలంగానే ఉన్నది. కుల, మత, జాతి భేదాలకతీతంగా పెన్షనర్ల ఓట్లు గుండుగుత్తగా కారు గుర్తుకే పడతాయి. రైతుబంధు పథకం ఫలితంగా రైతుల్లో సానుకూలత ఉన్నది. ఖరీఫ్ కాలంలో గరిష్ఠంగా సాగుచేసిన రైతు కుటుంబాల సంఖ్య 60 లక్షలు. వీరిలో రమారమి 20 లక్షలమంది కౌలు రైతులు. ఇందులో సొంత భూమి కొంత ఉండి కొంత కౌలుకు తీసుకునేవారిని మినహాయిస్తే కౌలు మీదనే ఆధారపడే వారి సంఖ్య పది పన్నెండు లక్షలుండవచ్చు. వీరికి ప్రభుత్వంపై అసంతృప్తి ఉన్నది. మిగిలిన 50 లక్షలమందిలో 15 లక్షలమంది ధరణి వల్ల చిక్కులు ఎదుర్కొంటున్నారు. మొత్తంగా రైతుల్లో మూడింట రెండొంతుల మంది అనుకూలంగా, ఒక వంతు మంది వ్యతిరేకంగా ఉండవచ్చు.

ప్రధానంగా యువతరం నుంచి టీఆర్ఎస్ ఛాలెంజ్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. బలహీనవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను ఎంపవర్ చేయడం ఎజెండాలో తొలి అంశం కావాలి. అందుకు మొదటి మెట్టు విద్యారంగం. బలహీనవర్గాల పిల్లలు చదివే పాఠశాల లపై ప్రభుత్వం సరైన ఫోకస్ పెట్టలేదు. గురుకులాలను మినహాయిస్తే రాష్ట్రంలో 25 వేల ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో 22 వేల స్కూళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. వీటిని బాగుచేయడానికి చేపట్టిన 'మన ఊరు – మన బడి' కార్యక్రమం ముందుకు సాగడం లేదు. టీచర్లు, ఎంఈవోల పోస్టుల్లో ఎక్కువ భాగం ఖాళీగానే ఉన్నాయి. విద్యా వలంటీర్ల సంఖ్య 18 వేల నుంచి 12 వేలకు పడిపోయింది. టీచర్లను భర్తీ చేయకుండా పదోన్నతులు లేవు. పాఠశాల విద్యాశాఖలో 20 శాతం ఖాళీలు ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంటెక్ వంటి కోర్సుల ఫీజులు భారీగా పెరిగాయి. సీఎమ్ఐఈ లెక్కల ప్రకారం రాష్ట్రంలో తాజా నిరుద్యోగిత రేటు 8.35 శాతం. భారతదేశపు సగటు నిరుద్యోగిత రేటు 6.43 శాతం. విద్యా–ఉపాధి కల్పన అంశాలపై దృష్టిసారించకపోతే వచ్చే ఎన్ని కల్లో యువతరాన్ని ఆకర్షించడం కష్టమే. భావోద్వేగ అంశాలతో ఈసారి వారు ప్రభావితం కాకపోవచ్చు.

vardhelli1959@gmail.com

కదన కళింగం... చరిత్ర ఘనం...



సందర్భం

గార రంగనాథం

ఒడిశాలోని మహానది నుండి, మన రాష్ట్రంలోని గోదావరినది వరకు గల భాగం ఒకప్పటి కళింగం. ఈ కళింగం తొలుత ఆదివాసీ తెగలు, దళిత జాతులకు నిండి ఉండేది. అనంతర కాలంలో కళింగులు గంగానది ప్రాంతం నుండి ఈ ప్రాంతానికి రావడం వలన ఇది కళింగ మైనట్టు చరిత్రలో ఆధారాలున్నాయి. ఒకప్పుడు ఎత్తయిన కొండలు, అడవులు, నిండైన నదులతో సారవంతమైన నేలలు, వేలాది పక్క సముద్ర తీరం కలిగి విస్తారమైన ప్రకృతివనరులతో సంపద్వంతమైన నేల కళింగం. ఒకప్పుడు వైదిక వ్యతిరేకమైన జైన, బౌద్ధమతాలు విలసిల్లిన భూమి.

ఇన్ని కారణాల వలన ఆర్యావర్తం నుండి ఆర్యులు బెంగాల్ మీదుగా కళింగాన్ని ఆక్రమించుకున్నారు. ఆ విధంగా ఉత్తరాది ప్రభావం గల కళింగ ప్రాంతం ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌లుగా పిలవ బడుతోంది. శాతవాహనుల నుండి చాళుక్యులు, చోళులు తదితర దక్షిణాత్యదాదుల ప్రభావానికి గురైన భూభాగమే నేడు కళింగాం ధ్రగా, ఉత్తరాంధ్రగా పిలవబడుతోంది. కళింగుల ఇరువైపుల దాడుల వలన రెండు సంస్కృతులుగా విడిపోయింది.

రామాయణ భారతాల్లో అంగ, వంగ, కళింగ అంటూ ఒక వరుసలో ఈ ప్రాంతాలు పేర్కొనబడ్డాయి. కళింగులు 60 వేల రథాలతో, 10 వేల ఏనుగులతో భారత యుద్ధంలో కౌరవుల పక్షాన పాల్గొన్నారు. మహాభారత యుద్ధం క్రీ.పూ. 1400–1200 మధ్య జరిగినట్టు చరిత్రకారుల అంచనా.

క్రీ.పూ. 255లో కళింగంపై అశోకుడు దండయాత్ర జరి పాడు. ఒరిస్సాలోని దయానది ఒడ్డున ధౌలి కొండల్లో ఈ యుద్ధం జరిగింది. ధౌలి గుట్టల మీద యుద్ధానంతరం అశోకుడు వేయించిన శాసనాలు నాటి చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యాలు. అప్పటి యుద్ధంలో ఒక లక్షమంది మరణించగా, లక్షమంది క్షతగాత్రు లయ్యారనేది అంచనా! లక్షమందిని అశోకుడు బంధించి తీసుకుపోయాడు. దయానది రక్తప్రవాహమై రోదించింది. వైదికం లేని, వర్ణ వ్యవస్థ లేని, కేవలం జాతులుగా గల కళింగ బృందాలు మాత్రమే అశోకునితో తలపడ్డాయి. యుద్ధానంతరం క్షతగాత్రులుగా మిగిలిన ప్రజలు దక్షిణాదికి ప్రయాణించి మహేంద్రగిరి, నాగావళి మధ్యప్రాంతానికి చేరుకున్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న కళింగ సామాజిక వర్గం అలా వచ్చి స్థిరపడినవారే అంటారు.

అశోకుని మరణానంతరం 'చేది' వంశానికి చెందిన 'ఖారవేలుడు' తొలి కళింగరాజ్య స్థాపకుడు. ఇతడు 'మహా లింగం' రాజధానిగా పాలించాడు. దానినే 'కళింగనగర' మనేవారు. (ఖారవేలుడనే పదం ఖారవేలుడయింది. ఉప్పు సముద్రమనుకులవాడు). ఇతడు ఇటు గోదావరి తీరం వరకూ ఆక్రమించాడు. అటు ఆర్యావర్తంలో ఇతని దాటికి భయపడి గ్రీకురాజైన డిమిత్రియ మథుర నుండి పారిపోయాడు. ఖార



ఖారవేలుడు ఏలిన కళింగం; హాథిగుంఫ శాసనం

వేలుడు మగధరాజులు తవ్వించిన కాలువలకు మరమ్మత్తులు చేయించాడు. ఇతడు వేయించిన 'హాథిగుంఫ' శాసనం ప్రకారం జైనధర్మప్రవక్త వర్ధమాన మహావీరుడు కళింగంలో ప్రవేశించాడు. ఖారవేలుడు జైనుడు. నేటికీ ముఖలింగం ఆలయాల్లో జైన శిల్పాలున్నాయి. ఆంధ్రదేశంలో శాతవాహనులు, కళింగంలో ఖారవేలుడు ఒకేకాలంలో పరిపాలించారు. ఖారవేలుని తరువాత కళింగాన్ని శాతవాహనులు ఆక్రమించారు. క్రీ.శ. ఒకటో శతాబ్దం నాటికే శాతవాహన రాజ్యం మహేంద్రగిరి వరకూ విస్తరించింది. వీరి కాలంలోనే ఈ ప్రాంతంపై శకుల దండ యాత్రలు జరిగాయి. శాతవాహనుల శాసనం ముఖలింగంలో ఉంది. క్రీ.శ.343 లో సముద్రగుప్తుడు కళింగంపై దండెత్తాడు. ఈ విషయం అతడు వేయించిన అలహాబాద్ స్తంభశాసనంలో ఉంది. ఈ శాసనంలో తాను జయించిన రాజ్యాలపేర్లను చెప్పుకొని ఉన్నాడు. వాటిలో గిరికొట్టూరు (మహేంద్రగిరికి 12మైళ్ల దూరం), పిఠాపురం (అమలాపురం) ఉన్నాయి. పితృభక్త వంశీయులు(350–420) సింహపురాన్ని పాలించారు. మాఠర వంశీయులు పితృభక్తులను జయించి కొన్నాళ్ళు పాలించారు. ప్రస్తుతం శ్రీకాకుళం, నరసన్నపేట మధ్య ఉన్న 'సింగుపురమే వీరి రాజధాని సింహపురం. అనంతరం దేవపురాన్ని (విశాఖ జిల్లా దేవాడ) పాలిస్తున్న వశిష్ఠరాజు అనంతవర్మ ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాడు.

"శాలంకాయనులు పిశాపురం మీద దాడి చేసి తరిమి వేయడం వల్ల, వాశిష్ఠ వంశీయులు తమ రాజ్యాన్ని శ్రీకాకుళం దగ్గర సింగుపురానికి, టెక్కలి సమీపంలో ఉన్న 'వర్ధమానపురా'నికి, పొందూరు సమీపంలో ఉన్న 'సిరిపుర'నికి మార్చుకొన్నార'ని చరిత్రకారులు తేల్చారు. ఐతే పాలకొండ దగ్గరి 'వడమ' గ్రామమే వర్ధమానపురమని చరిత్ర కారులు నిర్ధారించారు.

వీరి అనంతరం క్రీ.శ 500 ప్రాంతంలో మైసూరు నుండి వచ్చిన గంగవంశీయులు సుమారు 950 సంవత్సరాలు కళింగాన్ని పాలించారు. విష్ణుకుండినులను ఓడించి తొలుత ఆముదాల వలస దరి 'దంతపురం'లోను, పిదప ముఖలింగంలోను పాలన సాగించారు. వీరిని పూర్వగాంగులు, అర్వాచీన గాంగులు అని కాలవిభాగం చేసి పిలుస్తారు. అర్వాచీన గాంగులలో అనంతవర్మ చోడగంగదేవుడు మిక్కిలి ప్రసిద్ధుడు. 75 ఏళ్లపాటు కళింగాన్ని పాలించాడు.

పూరీ ఆలయంలోని 'మాదాలపంజి' అనే పురాతన కావ్యం, రాయపూర్ జిల్లా (మధ్యప్రదేశ్)లో దొరికిన బంగారు నాణెం వలన అనంతవర్మ రాజ్యం ప్రస్తుత మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా ప్రాంతాలకు, ఆంధ్రాలోని గోదావరి వరకూ వ్యాపించి నట్టు తెలుస్తోంది. రాజ్యం మధ్యలో రాజధాని ఉండాలని భావించి శ్రీముఖలింగం నుండి రాజధానిని 'కటకం'కు మార్చాడు. వేములవాడ భీమకవి పేర్కొన్న 'కళింగ గంగు' ఈయనే! మొదటి నరసింహదేవుని కాలంలో కాకతీయులపై దాడికి తన సోదరుడు అనంతదేవుని పంపించాడు. ఈ అనంత పాలుడే విజయవాడ దగ్గర శ్రీకాకుళంలోని 'శ్రీకాకుళాంధ్ర విష్ణువు' ఆలయ నిర్మాత. తదనంతర కాలంలో ఢిల్లీ సుల్తాన్ ఫిరోజ్‌షా తుగ్లక్ ఉత్తరం నుండి కళింగంపై దండెత్తాడు. కొండవీటిరాజు కుమారగిరి సేనాని కాటయ వేమారెడ్డి కటక్ వరకూ ఆక్రమించాడు. మరోవంక ముస్లిం, రాచకొండ పద్మ నాయకుల దాడులు తీవ్రమయ్యాయి.

నాల్గవ వీరభానుదేవుడు గాంగరాజుల్లో చివరివాడు. ఆతడు రెడ్డి రాజ్యంపై దండయాత్రకు వెళ్లిన సమయంలో అతని మంత్రుల్లో ముఖ్యుడైన కపిలేశ్వరగజపతి సింహాసనం ఆక్ర మించాడు. గజపతుల పాలన 1439లో ప్రారంభమైనా వందేళ్లకే వారి పాలన అంతమైంది. దక్షిణాన విజయనగరం, తూర్పున కళింగం తమ ప్రాభవాలను కోల్పోయిన తరుణంలో కళింగం దక్షిణం నుండి గోల్కొండ నవాబులు, బెంగాల్ నుండి మహ మ్మదీయులు ఆక్రమించుకున్నారు. భరతభూమి యావత్తూ స్వాతంత్య్రోద్యమంలో తలమునకలై ఉండగా ఒరిస్సా ప్రజలు ప్రయత్నించి పైనాలుగు పట్టణాలతోపాటు రాష్ట్రాన్ని సాధించు కున్నారు. పర్లాకిమిడితో పాటు ఆ తాలూకాను దక్కించుకోడానికి గిడుగు రామ్మూర్తి పంతులు తన మిత్రుడైన జమీందారుతో పోరాడారు. ఒరిస్సా పోగా మిగిలిన కళింగమే నేడు కళింగాంధ్ర, ఉత్తరాంధ్రగా పిలువబడుతోంది.

1757లో ఫ్రెంచి సేనాని బుస్సీని ఎదిరించి జరిపిన 'బొబ్బిలి' యుద్ధం, 1794లో ఆంగ్లేయున్నాన్ని ఎదిరించి చేసిన 'పద్మనాభ' యుద్ధం కూడా చరిత్ర గుర్తుంచిన ప్రథమ స్వాతంత్య్ర పోరాటాలే!

ఆంగ్లేయుల పాలనలో కళింగంలోని మన్యరాజుల పితూ రీలూ, జమీందారుల పాలనకు ఎదురొడ్డిన వీరసన్యాస్యమ్మల బలిదానాలూ, శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటంలో అసువులు బాసిన వేలాది మన్య ప్రజలూ, ఇటీవలి కాకరాపల్లి, సోంపేటలలో కార్పొరేట్ శక్తులకు ఎదురొడ్డిన వీరుల త్యాగాలూ... వెరసి కళింగ చరిత్ర అంతా కదన కదనమే!

వ్యాసకర్త కార్యదర్శి సభ్యుడు, 'ఉదకవే' ॥ 98857 58123
(కళింగాంధ్రలో విశాఖ ఓ రాజధాని అవుతుందన్న ఆనందంతో)

క్లుప్తంగా

విజయ గోల్డ్, ఫుల్ క్రీమ్ పాల ధర పెంపు

లీటరుపై రూ.2 పెంపు...

ఒకటో తేదీ నుంచే అమలు



చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): విజయ ఫుల్ క్రీమ్ మిల్క్(ఎఫ్‌సీఎం), గోల్డ్ పాల ధర లీటర్‌కు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డెయిరీ) ఎండీ కొల్లి ఈశ్వరబాబు తెలిపారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి నూతన ధరలు అమల్లోకి వస్తాయని చెప్పారు. విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ పరిపాలన భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం విజయ గోల్డ్ పాలు అరలీటర్ ప్యాకెట్ రూ.35 ఉండగా, రూ.36లకు, ఫుల్ క్రీమ్ మిల్క్ అర లీటర్ ప్యాకెట్ రూ.34 ఉండగా, రూ.35లకు విక్రయిస్తామని వివరించారు. పాల దిగుబడి తక్కువగా ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయడం వల్ల రవాణా, నిర్వహణ ఖర్చుల భారం కారణంగా ధరలను పెంచక తప్పలేదన్నారు. వ్యాపార అవసరాల కోసం గోల్డ్, ఫుల్‌క్రీమ్ మిల్క్‌ను ఎక్కువగా వినియోగిస్తుంటారని, వాటి ధరలను మాత్రమే పెంచామని తెలిపారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలు వినియోగించే అన్ని రకాల పాల ధరలు యథాతథంగా ఉంటాయన్నారు.

14న సాగరతీరంలో దీపోత్సవం

టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి



మాట్లాడుతున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

ఎంవీపీ కాలనీ/మద్దిలపాలెం (విశాఖ తూర్పు): ఆర్కే బీచ్‌లో నవంబర్ 14వ తేదీన కార్తీక పౌర్ణమి రోజు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించనున్నట్టు టీటీడీ కార్యనిర్వహణాధికారి ఎ.వి.ధర్మారెడ్డి తెలిపారు. విశాఖలో మూడోసారి నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లపై దీపోత్సవ కమిటీతో టీటీడీ కల్యాణమండపంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ దీపోత్సవం నిర్వహణపై నిర్వాహక కమిటీలకు పలు సూచనలు చేశామని చెప్పారు. టీటీడీ అర్చకులు, వేద పండితులు, వాయిద్య కళాకారులు, నాట్య బృందాలు అక్కడి నుంచి వచ్చి దీపోత్సవంలో పాల్గొంటాయన్నారు. ముఖ్యఅతిథులుగా టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, బోర్డు మెంబర్లు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్తీక దీపోత్సవం నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గ్రంధి రాజేష్, పైడా కృష్ణ ప్రసాద్, హిమాంశు ప్రసాద్, ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్ పాల్గొన్నారు.

కేంద్రం నిధులు పక్కదారి..


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



శ్రీకాకుళం న్యూకాలనీ: కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. శ్రీకాకుళంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో వేసిన రోడ్లన్నింటికీ కేంద్రమే నిధులు మంజూరు చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే అంతా చేస్తున్నట్టుగా చెప్పుకొంటోందన్నారు. రాష్ట్రంలో కేంద్రం ఇస్తున్న నిధులతో నిర్మిస్తున్న పేదల ఇళ్లకు జగనన్న పేరు పెడితే ఊరుకునేది లేదని చెప్పారు. అమరావతి రైతులు సిక్కోలు వరకు పాదయాత్రగా ఎందుకు రాకూడదో చెప్పాలని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులను సోము వీర్రాజు ప్రశ్నించారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు మెండుగా ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

ఇంటికి రావద్దన్నారని..

మనస్తాపంతో నారాయణ విద్యార్థి ఆత్మహత్య



ముఖేష్ (ఫైల్)

ఆనందపురం (భీమిలి) : మండలంలోని వెల్లంకిలో ఉన్న నారాయణ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ రామచంద్రరావు శనివారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా, వీరఘట్టం మండలం, తెట్టంగి గ్రామానికి చెందిన పొట్నూరు లక్ష్మణరావు, సుమతి దంపతులకు ఇద్దరు పిల్లలు శరణి, ముఖేష్ ఉన్నారు. వారిలో ముఖేష్‌ను ఈ ఏడాది మండలంలోని వెల్లంకిలో ఉన్న నారాయణ కళాశాల హాస్టల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేర్పించారు. ఇదిలా ఉండగా ముఖేష్ శుక్రవారం సాయంత్రం తల్లి దండ్రులకు ఫోన్ చేశాడు. అందరూ నాగులచవితికోసం ఇంటికి వెళ్తున్నారని తమ గదిలో నలుగురు విద్యార్థులమే మిగిలామని తాను కూడా ఇంటికి వస్తానని కోరాడు. అయితే ఇంటికి రావద్దని తల్లి దండ్రులు వారించారు. కాగా రాత్రి హాస్టల్‌లో నిర్వహిస్తున్న స్టడీ అవర్‌లో ఉన్న ముఖేష్ మధ్యలోనే తన గదిలోకి వెళ్లి, చేతిపై లైఫ్‌నిల్ అని రాసుకుని నైలాన్ తాడుతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ఇది గమనించిన కళాశాల సిబ్బంది కొన ఊపిరితో ఉన్న ముఖేష్‌ను తగరపువలసలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసును ఎస్‌ఐ నరసింహమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

యుద్ధప్రాతిపదికన 'తారకరామతీర్థ' పనులు

- కుమిలి రిజర్వాయర్‌లో మిగిలిన పనులకు రూ.150.24 కోట్లతో ప్రతిపాదన
- జ్యుడిషియల్ ప్రివ్యూ అవగానే టెండర్ నోటిఫికేషన్
- ప్రాజెక్టు పూర్తయితే 24,710 ఎకరాలు సస్యశ్యామలం
- విజయనగరం కార్పొరేషన్‌కు తీరనున్న తాగునీటి సమస్య



విజయనగరం జిల్లా నెల్లిమర్లలోని తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు

సాక్షి, అమరావతి: ఉత్తరాంధ్రలో అత్యంత కీలకమైన తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో అంతర్భాగమైన కుమిలి రిజర్వాయర్‌లో మిగిలిన పనులను పూర్తి చేయడానికి రూ.150.24 కోట్లతో జలవనరుల శాఖ అధికారులు జ్యుడిషియల్ ప్రివ్యూకు ప్రతిపాదనలు పంపారు. జ్యుడిషియల్ ప్రివ్యూ ఆమోదించగానే టెండర్ నోటిఫికేషన్ జారీ చేసి, ఎంపికైన కాంట్రాక్టర్‌కు పనులు అప్పజెప్పి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే విజయనగరం జిల్లాలో పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లోని 49 గ్రామాల్లోని 24,710 ఎకరాలకు సాగునీరందుతుంది. ఆ గ్రామాల్లో తాగు నీటికి కూడా 0.162 టీఎంసీలు సరఫరా చేస్తారు. విజయనగరం కార్పొరేషన్‌కు తాగునీటి కోసం 0.48 టీఎంసీలను సరఫరా చేస్తారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జలయజ్ఞంలో భాగంగా తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు చేపట్టారు. ఈ ప్రాజెక్టులో భాగంగా విజయనగరం జిల్లా గుర్ల మండలం కోటగండ్రేడు వద్ద చంపావతి నదిపై 184 మీటర్ల పొడవున బ్యారేజ్ నిర్మిస్తారు. అక్కడి నుంచి 13.428 కిలోమీటర్ల కాలువ ద్వారా కుమిలిలో నిర్మించే రిజర్వాయర్‌కు 2.7 టీఎంసీల నీటిని తరలిస్తారు. దీని ద్వారా కుమిలి చానల్ సిస్టమ్ పరిధిలోని 8,172 ఎకరాలను స్థిరీకరించడంతోపాటు కొత్తగా 16,538 ఎకరాలకు నీళ్లందిస్తారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో అంతర్భాగమైన బ్యారేజ్ నిర్మాణం దాదాపు పూర్తయింది. మళ్లింపు కాలువ, కుమిలి రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కుమిలి రిజర్వాయర్ డైక్–2, డైక్–3లలో 2.2 కిలోమీటర్ల మట్టికట్ట పనుల్లో రూ.150.24 కోట్ల పనులు మిగిలాయి. వాటిని చేపట్టిన కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. దీంతో 60–సీ నిబంధన కింద కాంట్రాక్టర్‌ను తొలగించి, ఆ పనులను మరో కాంట్రాక్టర్‌కు అప్పగించడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఈమేరకు ప్రతిపాదనలను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపారు.

వడివడిగా భూసేకరణ, పునరావాసం

తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టుకు అవసరమైన 3,446.97 ఎకరాల భూమికిగాను ఇప్పటికే 3,243.28 ఎకరాలను సేకరించారు. మిగతా 203.69 ఎకరాల సేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. కుమిలి రిజర్వాయర్‌లో మూడు గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఇందులోని 2,219 కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. భూసేకరణ, పునరావాసానికే రూ.209.88 కోట్లు అవసరం. ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలోగా నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. నిర్వాసితులకు పునరావాసం కల్పించాక చంపావతి నుంచి నీటిని మళ్లించి, ఆయకట్టుకు నీళ్లందించడంతోపాటు విజయనగరం కార్పొరేషన్‌కు తాగు నీరు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పూర్తికావస్తోన్న అవుకు రెండో టన్నెల్

- కూలిన ప్రాంతంలో 130 మీటర్ల పనులు పూర్తి
- మరో 30 మీటర్ల పనులు డిసెంబరులోగా పూర్తి
- గాలేరు–నగరి కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కుల తరలింపునకు మార్గం సుగమం
- గండికోట రిజర్వాయర్‌ను నింపి ఆయకట్టుకు నీరందించే అవకాశం


సాక్షి, అమరావతి: నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన జలయజ్ఞాన్ని నేడు ఆయన తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫలవంతం చేసి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారు. అప్పట్లో చేపట్టిన ప్రాజెక్టులను చకచకా పూర్తి చేస్తున్నారు. రాయలసీమకు నీరందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాలేరు–నగరి సుజల స్రవంతి పథకాన్ని కూడా వేగంగా పూర్తిచేస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వ చర్యలతో గాలేరు–నగరి సుజల స్రవంతి పథకంలో అంతర్భాగమైన అవుకు రెండో టన్నెల్ (సొరంగం) పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. ఫాల్ట్ జోన్ (కూలిన ప్రాంతం)లో 30 మీటర్ల మేర మాత్రమే టన్నెల్ తవ్వకం పనులు మిగిలాయి. ఈ పనులు డిసెంబర్‌కు పూర్తవుతాయని అధికారవర్గాలు తెలిపాయి. ఈ సొరంగం పూర్తయితే గాలేరు–నగరి వరద కాలువ ద్వారా ప్రస్తుత సామర్థ్యం మేరకు రోజుకు 20 వేల క్యూసెక్కులు తరలించవచ్చు. తద్వారా గండికోట రిజర్వాయర్‌ను త్వరితగతిన నింపి ఆయకట్టుకు నీరందించి, రైతులకు జలయజ్ఞం ఫలాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. శ్రీశైలానికి వరద వచ్చే రోజుల్లో 38 టీఎంసీలను తరలించి నంద్యాల, వైఎస్సార్, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు నీళ్లందించడమే లక్ష్యంగా 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి గాలేరు–నగరి సుజల స్రవంతి పథకాన్ని చేపట్టారు. గాలేరు–నగరి వరద కాలువలో అవుకు రిజర్వాయర్ వద్ద 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 1038 మీటర్ల పొడవున రెండు సొరంగాలి తవ్వాలి. ఇందులో ఒకటి పూర్తి కాగా.. మరొక టన్నెల్‌లో పెళుసు మట్టి (లూజ్ సాయిల్) రావడంతో 160 మీటర్ల పొడవున కూలిపోయింది. ఈ ప్రాంతంలో పాలీ యురేథిన్ (పీయూ) గ్రౌటింగ్ విధానంలో జల వనరుల శాఖ అధికారులు పనులు చేపట్టారు. ఇప్పటికే 130 మీటర్ల పనులు పూర్తి చేశారు. మిగిలిన 30 మీటర్ల పని డిసెంబర్‌లోగా పూర్తవుతుందని కర్నూలు ప్రాజెక్ట్స్ సీఈ కబీర్ బాషా తెలిపారు.

'చెట్టు'గొడుగు!



ఇది పుట్టగొడుగే.. కానీ పుట్ట నుంచి పుట్టింది మాత్రం కాదు. జమ్మి చెట్టు బెరడులోంచి పుట్టిన ఈ పుట్టగొడుగు ఆయస్టర్ జాతికి చెందినది. ఔషధ విలువ ఉన్న దీనికి విదేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే మన ప్రాంతంలో మాత్రం వీటిని తినరు. గుంటూరుజిల్లా గణపవరం చుండిరంగనాయకులు కళాశాల ఆవరణలో ఇది పుట్టింది. స్థానికంగా దీనిని ముత్యపు చిప్ప పుట్టగొడుగులుగా పిలుస్తారని కళాశాల బోటనీ అధ్యాపకురాలు ఉషారాణి చెప్పారు. – నాదెండ్ల

సాగర్‌లో కొనసాగుతున్న నీటి విడుదల



సాగర్‌లో రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ వద్ద శనివారం రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. రెండు క్రస్ట్‌గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 16,200 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 70,145 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. సాగర్ నుంచి కుడి, ఎడమ, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, ఎస్‌ఎల్‌బీసీ, వరదకాలువ ద్వారా 54,215 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం గరిష్ట స్థాయిలో 590.00 అడుగుల వద్ద ఉండగా, ఇది 312.0450 టీఎంసీలకు సమానంగా ఉంది.

పాఠశాల స్థాయి నుంచే శిక్షణ

- క్రీడలకు, క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం
- తిరుపతి వేదికగా చెస్ పోటీలను ప్రారంభించిన మంత్రి రోజా



జాతీయ స్థాయి చెస్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి రోజా

తిరుపతి ఎడ్యుకేషన్: రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని క్రీడా శాఖ మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, రాష్ట్ర చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి వేదికగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో తిరుమల తిరుపతి ఆలిండియా ఓపెన్ ఫైడ్ ర్యాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌ను శనివారం మంత్రి ప్రారంభించారు. రెండు రోజుల పాటు పోటీలు నిర్వహించనున్నారు. పోటీల్లో 10 రాష్ట్రాల నుంచి 350 మంది క్రీడాకారులు, 100 మంది అంతర్జాతీయ రేటింగ్ కలిగిన క్రీడాకారులు, ఆరుగురు అంతర్జాతీయ మాస్టర్లు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదరంగంపై మక్కువ పెంచుకునేలా పాఠశాల స్థాయి నుంచే చదరంగాన్ని పరిచయం చేసి, నిపుణులైన కోచ్‌లతో శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా చదరంగ భారతి కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని, అందులో భాగంగా 33 మంది కోచ్‌లను వర్చువల్ విధానంలో శిక్షణ ఇచ్చి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నవంబర్ నుంచి డిసెంబర్ 21వ తేదీ వరకు కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించడం, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రూ.50 లక్షలు కేటాయించామన్నారు. సీఎం జగన్ జన్మదినం నాటికి తుది పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి రోజా చెస్ ఆడారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, శాప్ వీసీ, ఎండీ ప్రభాకర్‌రెడ్డి, ఏపీ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శర్మ పాల్గొన్నారు.

ఘనంగా స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదిన వేడుకలు



స్వామీజీ ఆశీస్సులు తీసుకుంటున్న మంత్రులు అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు

సింహాచలం: విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదిన వేడుకలు శనివారం చినముషిడివాడలోని శారదాపీఠంలో ఘనంగా జరిగాయి. మంత్రులు అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు తదితరులు స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. స్వామీజీకి టీటీడీ ఈవో ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. సింహాచలం, శ్రీశైలం, అన్నవరం, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాల ఈవోలు, పండితులు శారదాపీఠానికి వచ్చి స్వామీజీకి ఆయా దేవతామూర్తుల ప్రసాదాలను అందించారు.

విశాఖ దినదినాభివృద్ధి సాధించాలి: స్వరూపానందేంద్ర

విశాఖ దినదినాభివృద్ధి సాధించాలని స్వరూపానందేంద్ర సరస్వతి ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్ల నుంచి చినముషిడివాడతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఏర్పడిందన్నారు. దేశంలో అనేకచోట్ల శారదాపీఠాన్ని విస్తరిస్తున్నా తాను ఎక్కువకాలం చినముషిడివాడలోనే ఉండాలనుకుంటానన్నారు.

పెద్దశేష వాహనంపై మలయప్ప కటాక్షం



ఆలయం వెలుపల కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ



ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్

తిరుమల: నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి తిరుమలలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు పెద్ద శేషవాహనంపై భక్తులను కటాక్షించారు. రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమిచ్చారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, డిప్యూటీ ఈవోలు రమేష్‌బాబు, జగన్‌మోహన్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, పేష్కార్ శ్రీహరి, వీజీవో బాలిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 20 గంటలు

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్టుమెంట్లు నిండిపోయాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 63,512 మంది స్వామి వారిని దర్శించుకోగా, 35,549 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీలో కానుకల రూపంలో భక్తులు రూ.3.72 కోట్లు సమర్పించుకున్నారు. శ్రీవారి దర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. అలాగే ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది.

శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి, హైకోర్టు జడ్జి

తిరుమల శ్రీవారిని శనివారం కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్, ప్రముఖ సినీ దర్శకుడు, డ్యాన్స్ మాస్టర్ రాఘవ లారెన్స్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వీరంతా వాహన సేవలో పాల్గొన్నారు.

ఖతార్ నుంచి హతమార్చేందుకు ప్లాన్

- దొరికిపోయిన 'సుపారీ' నిందితులు
- 8 మందిని అరెస్ట్ చేసిన నల్లపాడు పోలీసులు
- కారు, కత్తులు, మారణాయుధాలు స్వాధీనం

గుంటూరు రూరల్: వాళ్లిద్దరూ చిన్నప్పటి నుంచీ ప్రాణ స్నేహితులు. బాగా చదువుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఆ తరువాత ఇద్దరిమధ్యా తలెత్తిన ఆర్థిక లావాదేవీలు దూరం పెంచాయి. చివరకు కిరాయి హంతకుల సాయంతో మిత్రుడునే హత్య చేయించే స్థాయికి పురిగొల్పాయి. చివరకు పన్నాగం బెడిసికొట్టడంతో నిందితులు పోలీసులకు చిక్కారు. గుంటూరు జిల్లా నల్లపాడు సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు మండలం ఏటీ అగ్రహారానికి చెందిన ప్రశాంత్, అవినాష్‌రెడ్డి చిన్ననాటి నుంచి స్నేహితులు. ప్రశాంత్ ఖతార్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుండగా.. అవినాష్‌రెడ్డి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలోనే స్థిరపడ్డారు. కాగా, అవినాష్‌రెడ్డికి ప్రశాంత్ తన సొంత ఖర్చుతో పెళ్లి చేశాడు. అనంతరం ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో వివాదాలు ఏర్పడ్డాయి. అవినాష్‌రెడ్డి వైఖరిపై విసుగు చెందిన ప్రశాంత్ అతడిని అంతం చేయాలని పథకం పన్నాడు. తాను ఖతార్‌లో నుంచి గుంటూరు సుందరయ్య కాలనీకి చెందిన నామాల చందు, దేవళ్ల సూర్య, రాచకొండ గోపీకృష్ణ, వెంగలశెట్టి దుర్గాప్రసాద్, షేక్ కరీముల్లా, షేక్ బాజీ, పూసల బాలాజీ, కమతం కృష్ణను సంప్రదించాడు. అవినాష్‌రెడ్డిని హతమార్చాలని, ఇందుకోసం ఎంత ఖర్చయినా భరిస్తానని చెప్పాడు. సుమారు రూ.30 లక్షల వరకు సుపారీ చెల్లించాడు.

చంపేందుకు వెళ్తూ దొరికిపోయారు

సుపారీ తీసుకున్న 8 మంది ఇటీవల విజయవాడలో కత్తులు కొనుగోలు చేసి తెచ్చుకున్నారు. కాగా, నిందితులకు స్థానికంగా కొందరితో వివాదాలు ఉండటంతో.. హైదరాబాద్‌లో హత్య చేసి తిరిగొచ్చాక ఇక్కడి వారి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. అనంతరం శుక్రవారం రాత్రి వారంతా కారులో హైదరాబాద్ బయలుదేరగా.. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న నల్లపాడు పోలీసులు పేరేచర్ల వద్ద 8 మందినీ అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి కత్తులు, ఇతర మారణాయుధాలు, కారును స్వాధీనం చేసుకున్నారు. స్నేహితుడి హత్యకు పథకం వేసిన ప్రశాంత్‌ను ఖతార్ నుంచి స్వగ్రామానికి రప్పించేందుకు చర్యలు చేపట్టారు.

పేదలకు పట్టాలివ్వడం చరిత్రాత్మక విజయం

762వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ: రాజధాని ప్రాంతంలో పేదలకు పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం చరిత్రాత్మక విజయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 762వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ సీఆర్డీఏ చట్టం మార్చకూడదని కులవాదులు మాట్లాడుతుండడం సిగ్గుచేటని, రాజధాని ప్రాంతంలో పేదలకు స్థానం లేదని నిస్సిగ్గుగా చెబుతున్నారని.. ఇది కేవలం పెద్దల రాజధానిగానే ఉండాలని వారు కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. బహుజనులకు ఈ ప్రాంతంలో స్థానం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఆయనకు సహకరిస్తున్న తోక పార్టీలు ఇకనైనా బుద్ధి తెచ్చుకుని మసలుకుంటే మంచిదని, లేకుంటే రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పట్టుమని 600 మంది రైతులు లేని అమరావతి ఉద్యమం కుప్పకూలిందన్నారు. ఇక త్వరలోనే విశాఖ కేంద్రంగా రాజధాని పాలన కొనసాగించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. తాను చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించిన చంద్రబాబు..అది ఫేక్ ఉద్యమం అని తేలడంతో దొంగ ఉద్యమం మూసేసి పారిపోయాడని ఎద్దేవా చేశారు.


హాలోవీన్ వేడుకల్లో తొక్కిసలాట..
120 మంది దుర్మరణం

- 100 మందికి పైగా గాయాలు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- దక్షిణ కొరియాలోని సియోల్‌లో ఘటన

సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో హాలోవీన్ వేడుకలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. హాలోవీన్‌ను పురస్కరించుకుని శనివారం రాత్రి వీధుల్లో సంబరాలకు గుమిగూడిన జనం అకస్మాత్తుగా ఒక ఇరుకైన వీధిలోంచి పోటెత్తడంతో తొక్కిసలాట సంభవించింది. ఈ అనూహ్య ఘటనలో 120 మంది ప్రాణాలు కోల్పోగా మరో 100 మందికి పైగా గాయపడ్డారు. తొక్కిసలాటలో ఊపిరాడక ఈ మరణాలు సంభవించాయి. ఇటెవోన్ ప్రాంతంలో శనివారం రాత్రి జరిగిన హాలోవీన్ ర్యాలీలో సుమారు లక్షమంది పాల్గొన్నాట్లు సమాచారం. వేల సంఖ్యలో గుమికూడిన ప్రజలు హ్యామిల్టన్ హోటల్ సమీపంలోని ఇరుకు మార్గం గుండా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తోపులాట జరిగి వందల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. కొందరు ఊపిరాడక స్పృహ తప్పి పడిపోగా మరికొందరు చనిపోయారు. ఇప్పటివరకు 74 మృతదేహాలను ఆస్పత్రులకు తరలించారు. మరో 46 వరకు మృతదేహాలు వీధుల్లోనే పడి ఉన్నాయని సియోల్ ఫైర్ విభాగం చీఫ్ చెప్పారు. పదుల సంఖ్యలో ఒకరిపై ఒకరు పడిపోయి అపస్మారక స్థితిలో ఉన్న వారికి సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి ఆస్పత్రులకు తరలించారు. రక్షణ, సహాయక చర్యల నిమిత్తం 400 మంది సిబ్బందిని, 140 వాహనాలను వినిగించామన్నారు. ఊపిరాడక స్పృహ తప్పి పడిపోయిన 150 మందిపైగా బాధితులకు సీపీఆర్ అందించినట్లు తెలిపారు. ఘటన అనంతరం ఆ ప్రాంతమంతా అంబులెన్సులు, పోలీసు వాహనాల సంచారంతో నిండిపోయింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. తోపులాటకు దారి తీసిన కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఇరుకు వీధిలోని ఇటెవాన్ బార్‌కు ఓ సెలబ్రిటీ వచ్చారన్న వార్తలతో జనం అక్కడికి చేరుకునేందుకు ఒక్కసారిగా ప్రయత్నించడమే తోపులాటకు కారణమని స్థానిక మీడియా అంటోంది. కరోనా మహమ్మారి అనంతరం జరుగుతున్న ఈ వేడుకలకు జనం పెద్ద సంఖ్యలో హాజరైనట్లు సమాచారం. ఆ ప్రాంతం అంత సురక్షితమైంది కాదంటూ శనివారం సాయంత్రం నుంచే సోషల్ మీడియాలో పోస్టులు ప్రత్యక్షం కావడం గమనార్హం. విషాద ఘటన అనంతరం దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అత్యవసర సమావేశం నిర్వహించారు.


ఘటనాస్థలి వద్ద మృతదేహాలు

శివుడి ‘విశ్వాస స్వరూపం’



జైపూర్: ప్రపంచంలోని అతి ఎత్తయిన 369 అడుగులున్న శివుడి విగ్రహం ‘విశ్వాస స్వరూపం’ ప్రజల సందర్శనార్థం ప్రారంభమైంది. రాజస్తాన్‌లోని రాజ్‌సమంద్ జిల్లా నాథ్‌ద్వార వద్ద ఏర్పాటైన విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ప్రారంభించారు. మత ప్రబోధకుడు మోరారి బాపు, రాజస్తాన్ స్పీకర్ సీపీ. జోషి, యోగా గురు రామ్‌దేవ్ బాబా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామకథలోని ప్రతీ సందర్భం ప్రేమ, సహనం, సోదరభావాన్ని చాటిచెబుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి అది కావాలని అశోక్ గెహ్లోట్ అన్నారు. అలాంటి కథల్ని ప్రచారం చేయడానికి, శివకేశవులొక్కటేనన్న తత్వాన్ని చాటి చెప్పడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

విగ్రహం ప్రత్యేకతలు ఇవీ ..!

- రాజస్తాన్‌లోని ఉదయపూర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాథ్‌ద్వార వద్ద 369 అడుగులు ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తత్ పదమ్ సంస్థానం దీనిని తయారు చేసింది.
- కొండపైన 51 బిఘాల పరిధిలో శివుడు ధ్యాన ముద్రలో ఉన్నట్టుగా ఈ విగ్రహాన్ని తయారీ చేశారు. 20 కిలోమీటర్ల దూరం నుంచి చూసినా ఈ విగ్రహం కనిపిస్తుంది.
- ఈ విగ్రహం దగ్గరకు వెళ్లడానికి భక్తుల సౌకర్యార్థం నాలుగు లిఫ్టులు, మూడు చోట్ల మెట్లు ఏర్పాటు చేశారు. రాత్రిపూట విగ్రహం స్పష్టంగా కనిపించడానికి లైట్లు ఏర్పాటు చేశారు.
- విగ్రహాన్ని చేరుకోవడానికి నిర్మించిన హాలులోకి ఒకేసారి 10 వేల మంది వెళ్లే వీలుంది.
- 3,000 టన్నుల ఉక్కు, ఇనుము, 2.5 లక్షల క్యూబిక్ టన్నుల కాంక్రీట్ వినియోగించి విగ్రహాన్ని తయార చేశారు. తయారీకి పదేళ్లు పట్టింది. 2012లో అప్పట్లో కూడా ముఖ్యమంత్రి అయిన గెహ్లోట్ ఈ ప్రాజెక్టుని ప్రారంభించారు.
- గంటకు 250 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచినా తట్టుకునేలా విగ్రహాన్ని రూపొందించారు. 250 ఏళ్ల పాటు ఈ విగ్రహం చెక్కు చెదరదని అంచనాలున్నాయి.

క్లుప్తంగా...

10 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి: ప్రధాని మోదీ

గాంధీనగర్: దేశంలోని యువతకు 10 లక్షల ఉద్యోగాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. యువతకు ఇచ్చే ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య కూడా పెరుగుతుందని చెప్పారు. రాబోయే నెలల్లో జాతీయ, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల స్థాయిల్లో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామన్నారు. గుజరాత్ ప్రభుత్వం శనివారం గాంధీనగర్‌లో ‘ఉద్యోగమేళా’ ప్రారంభం సందర్భంగా ఆయన ఈ మేరకు ఒక వీడియో సందేశం పంపించారు. ధంతెరాస్ సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి ఉద్యోగమేళాలో 75 వేల మందికి నియామక పత్రాలను అందజేసినట్లు ప్రధాని పేర్కొన్నారు. 2022లో 35 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వాలన్న లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా సాధించిందని చెప్పారు. ఈ మేళా సందర్భంగా గుజరాత్ పంచాయతీ సర్వీస్ బోర్డు నుంచి 5 వేల మందికి, సబ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి 8 వేల మందికి సీఎం భూపేంద్ర పటేల్ నియామక పత్రాలను అందజేశారు.

ఆస్పత్రులూ ఖాళీ
ఖేర్సన్ నుంచి రష్యా సేనల పలాయనం

కీవ్: ఖేర్సన్ ప్రాంతంపై మళ్లీ ఉక్రెయిన్ సైన్యం పట్టు సాధిస్తుండటంతో అక్కడి నుంచి రష్యా సేనలు పలాయనం చిత్తగించాయి. ‘యుద్ధంలో గాయపడి ఖేర్సన్ ఆస్పత్రుల్లో చికిత్సపొందుతున్న తోటి సైనికులను రష్యా బలగాలు వెంట తీసుకెళ్తున్నాయి. వెళ్తూ వెళ్తూ ఖేర్సన్‌లోని ఆస్పత్రులను నిరుపయోగం చేస్తున్నాయి. ఔషధాలు, ఉపకరణాలు, చివరకు అంబులెన్స్‌లనూ తరలిస్తున్నాయి. స్థానిక వైద్యులను తమతోపాటు రష్యాకు రావాలని బెదిరిస్తున్నాయి’ అని ఉక్రెయిన్ సాయుధ దళాల విభాగం శనివారం ఒక ప్రకటన విడుదలచేసింది. మరోవైపు, 2014 నుంచి రష్యా ఆక్రమణలో ఉన్న క్రిమియా ద్వీపకల్పంలోని రష్యా నౌకల్లో పేలుళ్లు సంభవించాయి.

వందేభారత్ రైలుకి మరో ప్రమాదం

ముంబై: వందే భారత్ రైలుని పశువు ఢీకొనడంతో మరోసారి ప్రమాదానికి గురైంది. ముంబై నుంచి గాంధీనగర్‌కి వెళుతున్న ఈ సూపర్ ఫాస్ట్ రైలుకి గుజరాత్‌లోని అతుల్ రైల్వే స్టేషన్ దగ్గర శనివారం ఉదయం ప్రమాదం జరిగింది. దీంతో ఇంజిన్ బోగీలో ముందు భాగం నుజ్జు నుజ్జయింది. ఈ రైలు ప్రారంభమైన నెల రోజుల్లో ఇలా ప్రమాదం జరగడం ఇది మూడోసారి. రైల్వే ట్రాక్‌పైకి వచ్చిన ఎద్దు ఢీకొట్టడంతో రైలు 15 నిమిషాల సేపు నిలిచిపోయింది. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని పశ్చిమ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి సుమిత్ ఠాకూర్ చెప్పారు.

గుజరాత్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు సన్నాహాలు

అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) అమలు చేయడం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. శనివారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. గుజరాత్ హోం శాఖ సహాయ మంత్రి హర్ష సంఘ్వి కేబినెట్ నిర్ణయాన్ని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా కూడా పాల్గొన్నారు. ‘‘హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటవుతుంది. ఈ కమిటీలో ముగ్గురు నుంచి నలుగురు సభ్యులు ఉంటారు. కమిటీలో సభ్యుల్ని ఎంపిక చేసే అధికారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు కేబినెట్ అప్పగించింది’’ అని రూపాలా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రాక ముందే ఈ కమిటీ ఏర్పాటవుతుందని చెప్పారు. అందరికీ ఒకే తరహా చట్టాన్ని అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకూ ఉందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 చెబుతోందని సంఘ్వి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర నేతృత్వంలో తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం ఇదని అన్నారు.

ఉగ్ర ‘టూల్‌కిట్’లో సోషల్ మీడియా

- భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆందోళన
- ముష్కరుల చేతుల్లో నూతన టెక్నాలజీ దుర్వినియోగం
- ఢిల్లీలో కౌంటర్–టెర్రరిజం సదస్సు

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద సంస్థలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యథేచ్ఛగా వాడుకుంటున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికలు ఉగ్రవాదుల టూల్‌కిట్‌లో ముఖ్యమైన సాధనాలుగా మారిపోయాయని చెప్పారు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్, క్రిప్టో–కరెన్సీ వంటి నూతన సాంకేతికతలను ముష్కరులు దుర్వినియోగం చేయకుండా అంతర్జాతీయంగా కఠిన చర్యలు చేపట్టాలని, ఇందుకోసం ప్రపంచదేశాలు గట్టి ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యూఎన్‌ఎస్సీ) ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలో జరిగిన కౌంటర్–టెర్రరిజం కమిటీ(సీటీసీ) ప్రత్యేక సమావేశంలో జైశంకర్ మాట్లాడారు. భద్రతా మండలిలోని 15 సభ్యదేశాల ప్రతినిధులు, పలువురు అంతర్జాతీయ నిపుణులు ఈ భేటీకి హాజరయ్యారు. ఉగ్ర చర్యలపై యూఎన్‌ఎస్సీ భారత్‌లో సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి.


ఐరాస ప్రతినిధులను రాష్ట్రపతి ముర్ముకు పరిచయం చేస్తున్న మంత్రి జైశంకర్

ప్రపంచ మానవాళికి పెనుముప్పు

ఉగ్రవాదాన్ని అణచివేయడానికి భారత్ అంకితభావంతో కృషి చేస్తోందని జైశంకర్ పునరుద్ఘాటించారు. ‘ఐక్యరాజ్యసమితి ఫండ్ ఫర్ కౌంటర్–టెర్రరిజం’కు ఈ ఏడాది భారత్ స్వచ్ఛందంగా 5 లక్షల డాలర్లు ఇవ్వబోతోందని ప్రకటించారు. గత రెండు దశాబ్దాలుగా సాంకేతికంగా ఎన్నో మార్పులు వచ్చాయని చెప్పారు. ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు చేరవేయడానికి, లక్ష్యాలపై దాడులు చేయడానికి ఉగ్రవాద సంస్థలు, వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠాలు మానవ రహిత విమానాలు, డ్రోన్లు వాడుతుండడం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలకు పెద్ద తలనొప్పిగా మారిందన్నారు. ఉగ్రవాదం ప్రపంచ మానవాళికి పెద్ద ముప్పుగా పరిణమించిందని చెప్పారు.

గ్లోబల్ యాక్షన్ కావాలి: గుటేరస్

ఉగ్రవాద సంస్థలు ఆధునిక టెక్నాలజీని వాడుకోకుండా కట్టడి చేయాలని, ఇందుకోసం ప్రపంచ దేశాలన్నీ ఉమ్మడిగా కృషి (గ్లోబల్ యాక్షన్) చేయాలని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటేరస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఒక సందేశాన్ని పంపారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం కొత్త టెక్నాలజీని వాడుకోవడం వేగంగా పెరుగుతోందని ఐక్యరాజ్యసమితిలో భారతదేశ ప్రతినిధి రుచిరా కాంబోజ్ చెప్పారు. ‘ఢిల్లీ డిక్లరేషన్’ను 15 సభ్యదేశాల ప్రతినిధులు ఆమోదించారు. ఉగ్ర సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రైవేట్ రంగం, పౌర సమాజంతో కలిసి పనిచేయాలని ప్రభుత్వాలకు కౌంటర్–టెర్రరిజం కమిటీ పిలుపునిచ్చింది.

ఉగ్రవాదాన్ని ఉపేక్షించవద్దు
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

భారత్ కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాద బాధిత దేశమేనని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఉగ్రవాద చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఉగ్రవాదులకు ప్రేరణ ఏదైనప్పటికీ వారి కార్యకలాపాలను అరికట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ముష్కర శక్తుల ఆట కట్టించే విషయంలో ప్రపంచ దేశాలకు భారత్ మార్గదర్శిగా కొనసాగాలని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో జరిగిన కౌంటర్–టెర్రరిజం కమిటీ(సీటీసీ) సమావేశాన్ని ఉద్దేశించిన ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. ఉగ్రవాదంపై భారత్ అలుపెరుగని పోరాటం సాగిస్తోందని ఉద్ఘాటించారు. భారత్ ఉగ్రవాదం బారినపడిందని పేర్కొన్నారు.

దాతలు భయపడుతున్నారు.. అందుకే విరాళాలన్నీ బీజేపీకే
రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లోట్ వ్యాఖ్యలు

సూరత్: ఇతర పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు దాతలు భయపడుతున్నందునే ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చే మొత్తం విరాళాల్లో 95% బీజేపీకి అందుతున్నాయని రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లోట్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సూరత్‌లో మాట్లాడారు. కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చే కార్పొరేట్ సంస్థలను బీజేపీ బెదిరిస్తోందని ఆయన ఆరోపించారు. ఇతర పార్టీలకు విరాళాలిచ్చే వారిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), ఆదాయ పన్ను శాఖల అధికారులు సోదాలు జరుపుతున్నారని తెలిపారు. ‘మన ప్రజాస్వామ్యంలో విరాళాలు కూడా కేవలం ఒక్క పార్టీకే వెళ్తున్నాయి. బీజేపీ భారీగా డబ్బు పోగేసుకుంటూ దేశవ్యాప్తంగా ఫైవ్ స్టార్ తరహా పార్టీ కార్యాలయాలను నిర్మించుకుంటోంది. ఆ డబ్బుతో ప్రతిపక్ష పాలిత రాష్ట్రప్రభుత్వాలను అస్థిరపరుస్తోంది. ఫాసిస్ట్ శక్తిగా మారింది. ఒక విధానం, పథకం, సిద్ధాంతం అనేది లేకుండా కేవలం మతం ప్రాతిపదికగానే బీజేపీ ఎన్నికల్లో గెలుస్తోంది’ అని గెహ్లోట్ ఆరోపించారు. ఆప్‌పైనా గెహ్లోట్ ఆరోపణలు గుప్పించారు. ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ డబ్బుతో మీడియాను నియంత్రిస్తున్నారని, వ్యతిరేక వార్తలు రాకుండా చూసుకుంటున్నారని ఆరోపించారు. ఆయన ప్రజాస్వామ్యానికి హాని చేస్తున్నారని అన్నారు.

ఢిల్లీలో నిర్మాణ కార్యకలాపాలు బంద్

న్యూఢిల్లీ: ఢిల్లీలో కాలుష్య స్థాయి పెరగడంతో నివారణ చర్యలకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఢిల్లీలో శనివారం సాయంత్రం నాలుగింటికి 24 గంటల సగటు వాయు నాణ్యత సూచీ 397కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి చూస్తే ఇంతగా గాలి కాలుష్యం నమోదవడం ఇదే తొలిసారి. దీంతో సూక్ష్మ ధూళి కణాలు గాల్లో మరింతగా పెరగకుండా చూసేందుకు నిర్మాణ కార్యక్రమాలను ఆపాలని, కూల్చివేతలకు స్వస్తిపలకాలని కమిషనర్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్(సీఏక్యూఎం) శనివారం ఆదేశాలు జారీచేసింది. దేశ భద్రత, రక్షణ, రైల్వే, మెట్రో రైలు ప్రాజెక్ట్ పనులకు మినహాయింపునిచ్చింది. బీఎస్–3 పెట్రోల్, బీఎస్–4 డీజిల్ వాహనాల రాకపోకల నిషేధానికి నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధి రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని సీఏక్యూఎం సూచించింది. చలి పెరగడం, ఢిల్లీ పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడంతో వెలువడే పొగ ఢిల్లీని కమ్మేస్తోంది. నిషేధకాలంలో బోర్లు వేయడం, డ్రిల్లింగ్, వెల్డింగ్, రోడ్ల నిర్మాణం, మరమత్తు, ఇటుకల తయారీ, తదితర నిర్మాణరంగ పనులను చేయకూడదు.

పేలుళ్లతో దద్దరిల్లిన సోమాలియా రాజధాని

పదుల సంఖ్యలో మృతి

మొగదిషు: సోమాలియా రాజధాని మొగదిషులో కీలక ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలోని జంక్షన్ వద్ద శనివారం రెండు కారు బాంబులు పేలాయి. ఈ ఘటనలో పదుల సంఖ్యలో జనం మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. బాధితులంతా పేలుడు సమయంలో అటుగా వాహనాలపై వెళ్తున్న పౌరులేనని మీడియా పేర్కొంది. పేలుడు ధాటికి వాహనాలు తుక్కుతుక్కైనట్లున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. అల్ ఖైదా అనుబంధ అల్ షబాబ్ తదితర ఉగ్రసంస్థలు రాజధాని లక్ష్యంగా పాల్పడుతున్న హింసాత్మక చర్యలకు చెక్ పెట్టేందుకు అధ్యక్షుడు, ప్రధాన మంత్రి, ఇతర సీనియర్ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కాగా, పేలుళ్లపై తమదే బాధ్యతంటూ ఎవరూ ప్రకటించుకోలేదు. సరిగ్గా ఇదే జోబ్ జంక్షన్‌లో 2017లో ఉగ్ర సంస్థ అల్ షబాబ్ అమర్చిన ట్రక్ బాంబు పేలి 500 మంది బలయ్యారు.


భీతావహంగా మారిన పేలుడు ప్రాంతం

100 బోగీలు..1.9 కిలోమీటర్ల పొడవు!

ప్రపంచంలోనే అతిపొడవైన స్విస్ ప్రయాణికుల రైలు



జెనీవా: ప్రపంచంలోనే అతి పొడవైన ప్రయాణికుల రైలు తమదేనంటూ స్విట్జర్లాండ్‌కు చెందిన రేషియన్ రైల్వే కంపెనీ ప్రకటించింది. 100 బోగీలతో 1.9 కిలోమీటర్ల పొడవైన ఈ రైలును ఆల్ప్స్ పర్వతాల గుండా అల్బులా/బెర్నినా మార్గంలో నుంచి ప్రీడా నుంచి బెర్గ్యున్ వరకు శనివారం విజయవంతంగా నడిపినట్లు తెలిపింది. సుమారు 25 కిలోమీటర్ల ప్రయాణానికి గంట సమయం పట్టిందని వివరించింది. పర్వతాల దిగువన మెలికలు తిరుగుతూ ఉండే 22 టన్నెళ్లు, 48 వంతెనల మీదుగా సాగే సుందరమైన ఈ మార్గాన్ని 2008లో యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చిందని తెలిపింది. 175వ వార్షిక ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటున్న స్విస్ రైల్వేల ఇంజినీరింగ్ ప్రతిభను చాటేందుకే ఈ ప్రయత్నాన్ని చేపట్టినట్లు రేషియన్ రైల్వే డైరెక్టర్ రెనాటో ఫసియాటి చెప్పారు. ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు.

ఎగుమతి ఒప్పందం రద్దు చేస్తాం: రష్యా

కీవ్: ఉక్రెయిన్ నుంచి ఆహార ధాన్యాల ఎగుమతికి సంబంధించిన ఒప్పందాన్ని రద్దు చేయబోతున్నట్లు రష్యా రక్షణ శాఖ శనివారం ప్రకటించింది. రష్యా దండయాత్ర ప్రారంభమైన తర్వాత ఉక్రెయిన్ నుంచి ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాల ఎగుమతి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో ఉక్రెయిన్ నుంచి ఎగుమతులకు రష్యా అంగీకరించింది. ఈ మేరకు ఉక్రెయిన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కింద ఉక్రెయిన్ 9 మిలియన్ టన్నులకుపైగా ఆహార ధాన్యాలను విదేశాలకు ఎగుమతి చేసింది. దీనివల్ల పలు దేశాల్లో ఆహారం ధరలు దిగివచ్చాయి. ఉక్రెయిన్‌పై ప్రతీకారంగానే ఎగుమతుల ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇది అమల్లోకి వస్తే ఉక్రెయిన్ నుంచి ఎగుమతులు మళ్లీ ఆగిపోవడం ఖాయం.

సీఈ20 ఇంజన్ పరీక్ష విజయవంతం


జీఎస్‌ఎల్‌వీ రాకెట్ ప్రయోగాల్లో ఉపయోగించే కీలకమైన క్రయోజనిక్ దశ ఇంజన్ ఇదే

సూళ్లూరుపేట: ఎల్‌వీఎం3–ఎం3 రాకెట్ ప్రయోగానికి సంబంధించి క్రయోజనిక్ దశలో ఉపయోగపడే కొత్త ఇంజన్‌ను(సీఈ–20) భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) విజయవంతంగా పరీక్షించింది. సీఈ–20 ఇంజన్ భూస్థిర పరీక్షను నిర్వహించినట్టుగా ఇస్రో శనివారం ప్రకటించింది. తమిళనాడు రాష్ట్రం మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్(ఐపీఆర్‌సీ) ఈ పరీక్షకు వేదికగా నిలిచింది. ఈ నెల 22న నిర్వహించిన ఎల్‌వీఎం3–ఎం2 రాకెట్ ప్రయోగం ద్వారా లండన్ శాటిలైట్ కమ్యూనికేషన్ల సంస్థ ‘వన్‌వెబ్’కు చెందిన 36 ఉపగ్రహాలను భూమికి 601 కిలోమీటర్ల ఎత్తులోని లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. వన్‌వెబ్‌కు చెందిన మరో 36 శాటిలైట్లను వచ్చే ఏడాది జనవరి–ఫిబ్రవరిలో ఎల్‌వీఎం3–ఎం3 రాకెట్ ద్వారా ప్రయోగించాల్సి ఉంది. ఈ ఉపగ్రహాలను వదిలిపెట్టాల్సిన కక్ష్య తక్కువ దూరంలో ఉండడంతో క్రయోజనిక్ దశలో నింపే 25 టన్నుల ఇంధనంలో 5 టన్నుల భారాన్ని, ఖర్చును తగ్గించేందుకు సీఈ–20 పేరిట నూతనంగా క్రయోజనిక్ ఇంజన్‌ను డిజైన్ చేశారు. సుమారు 25 సెకండ్లపాటు మండించి ఈ ఇంజన్ సామర్థ్యాన్ని నిర్ధారించుకున్నారు. దీన్ని ఎల్‌వీఎం3 రాకెట్ ప్రయోగాల కోసమే రూపొందించినట్లు ఇస్రో వెల్లడించింది. జీఎస్‌ఎల్‌వీ మార్క్–2 రాకెట్ ప్రయోగాలకు సీఈ–12.5, జీఎస్‌ఎల్‌వీ మార్క్–3 ప్రయోగాలకు సీఈ–25, వాణిజ్యపరంగా ఎల్‌వీఎం3 ప్రయోగాలకు సీఈ–20.. అనే మూడు రకాల క్రయోజనిక్ ఇంజన్లు అందుబాటులోకి రావడం విశేషం.

తెలంగాణ తరహాలో ఢిల్లీలో ఎమ్మెల్యేలకు ఎర

సంబంధిత ఆడియో క్లిప్‌ను విడుదల చేసిన మనీష్ సిసోడియా

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో తరహాలో ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ యత్నిస్తోందని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి, ఆప్ నేత మనీశ్ సిసోడియా విమర్శించారు. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో తెలంగాణలో బయటకువచ్చిన మధ్యవర్తుల ఆడియో టేపుల ద్వారా ఈ కుట్ర కోణం స్పష్టంగా తెలుస్తోందన్నారు. కుట్రలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రమేయం ఉందని తేలితే అరెస్ట్ చేసి విచారించాలని డిమాండ్‌చేశారు. శనివారం సిసోడియా ఢిల్లీలోని ఆప్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ దళారిగా చెబుతున్న ఒక వ్యక్తి మాట్లాడిన ఆడియో టేప్‌ను మీడియాకు వినిపించారు. ‘టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో హైదరాబాద్‌లో అరెస్ట్ అయిన ముగ్గురిలో ఒకరు నేరుగా బీజేపీ అగ్రనేతలతో సంబంధాలు ఉన్నాయి’ అని సిసోడియా తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, కిషన్ రెడ్డి, ఇతర నేతలతో నిందితుల్లో కొందరు దిగిన ఫొటోలను మీడియాకు సిసోడియా చూపించారు. రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మ అనే మధ్యవర్తి టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ ఎలా కుట్ర పన్నారో ఆడియో టేప్‌లో స్పష్టంగా వెల్లడైందన్నారు. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఆశ చూపిస్తూ ఢిల్లీలోనూ ఎమ్మెల్యేలను కొనే వ్యవహారాన్ని నడిపిస్తున్నామని ఆడియో టేప్‌లో వినిపించిన అంశాన్ని సిసోడియా ప్రస్తావించారు. ‘ఇంకో ఆడియోలో ఢిల్లీలో 43 మంది ఎమ్మెల్యేల కొనుగోలు తతంగం కొనసాగుతోందన్నారు. అంటే అంతటి భారీమొత్తంలో బీజేపీ నగదు సిద్ధం చేసుకున్నట్లు అర్థమవుతోంది’ అని అన్నారు. ‘టేపుల్లో దళారులు అమిత్ షా పేరును పరోక్షంగా ప్రస్తావించడం తీవ్ర ఆందోళనకరం. షా ప్రమేయం ఉంటే ఆయన్ను వెంటనే అరెస్ట్ చేసి విచారించాలి. హోంశాఖ మంత్రి పదవి నుంచి తప్పించాలి. ఈడీ విచారణ చేపట్టాలి’ అని అన్నారు. వేరే పార్టీ ఎమ్మెల్యేలను కొనే అలవాటున్న బీజేపీకి ఉన్న రాజకీయపార్టీ గుర్తింపును ఈసీ రద్దుచేయాలని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ డిమాండ్‌చేశారు.

4న సీఎం అభ్యర్థిని ప్రకటిస్తాం

ఎవరైతే బాగుంటుందో గుజరాత్ ప్రజలే చెప్పాలి: కేజ్రీవాల్ వినతి

సూరత్: గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును నవంబర్ 4న ప్రకటిస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ చెప్పారు. గుజరాత్ ప్రజల అభిప్రాయం మేరకే సీఎం అభ్యర్థిని ఖరారు చేస్తామని అన్నారు. ఆయన శనివారం సూరత్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం అభ్యర్థి విషయంలో ఎస్ఎంఎస్, వాట్సాప్, వాయిస్ మెయిల్, ఈ–మెయిల్ తదితర మాధ్యమాల ద్వారా అభిప్రాయాలు తెలియజేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు. 6357000360 అనే నంబర్ ద్వారా సంప్రదించాలన్నారు. నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల దాకా ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైతే బాగుంటుందో ప్రజలే చెప్పాలన్నారు. గుజరాత్‌లో ఈసారి మార్పు వచ్చే వాతావరణం కనిపిస్తోందని, తమ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని జనం విశ్వసిస్తున్నారని వెల్లడించారు. అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలను అడగకుండానే విజయ్ రూపానీ స్థానంలో భూపేంద్ర పటేల్‌ను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టారని ఆక్షేపించారు. కారణంలేకుండా ముఖ్యమంత్రులను మార్చే సంప్రదాయం ఆమ్ ఆద్మీ పార్టీలో లేదన్నారు.

కేజ్రీవాల్, భగవంత్ మాన్‌కు నిరసన సెగ

నవ్‌సారి: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ రాక పట్ల గుజరాత్‌లో బీజేపీ కార్యకర్తలు శనివారం నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేజ్రీవాల్, భగవంత్ మాన్ నవ్‌సారి జిల్లాలోని చిఖ్లీలో బహిరంగ సభలో పాల్గొనేందుకు వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. చిఖ్లీ సభలో కేజ్రీవాల్ మాట్లాడారు. నల్ల జెండాలు చూపించినవారిని తన సోదరులుగా భావిస్తానని అన్నారు. ఏదో ఒకరోజు వారి హృదయాలను గెలుచుకొని, ఆమ్ ఆద్మీ పార్టీలో చేర్చుకుంటానని చెప్పారు. గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ సర్కారు అవినీతి సర్కారుగా మారిపోయిందన్నారు.

బీజేపీ టికెటిస్తే బరిలో దిగుతా
కంగనా రనౌత్

న్యూఢిల్లీ: ప్రత్యక్ష రాజకీయాల్లో తన ఆసక్తిని బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ బయటపెట్టారు. సొంత రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో మండీ స్థానంలో బీజేపీ టికెట్ ఇస్తే రంగంలో దిగేందుకు సిద్ధమని ఆమె ప్రకటించారు. హిమాచల్‌లోని మనాలీ ఆమె స్వస్థలం. శనివారం షిమ్లాలో ఒక చానెల్ కార్యక్రమంలో మాట్లాడారు. ‘క్రియాశీలక రాజకీయాల్లోకి బీజేపీ నన్ను ఆహ్వానిస్తే అందుకు సిద్ధం. సొంత రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం నిజం అదృష్టం. ప్రధాని మోదీ మహాపురుషుడు’ అని అన్నారు.

ట్విట్టర్ ఖాతా ‘తెరిస్తే’ మళ్లీ మసాలా

విద్వేషపూరిత ట్వీట్లు చేస్తున్నారంటూ కంగనా ట్విట్టర్ ఖాతాను సంస్థ స్తంభింపచేయడం తెల్సిందే. ‘ట్విట్టర్ ఖాతాను పునరుద్ధరిస్తే మళ్లీ చాలా మందికి సంచలనాలతో కూడిన ఉత్సాహభరిత చర్చనీయాంశాలు దొరుకుతాయి. మళ్లీ ‘మసాలా’ లభిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏడాదికాలంగా కొనసాగుతున్నా. ఇప్పటికే మూడుసార్లు హెచ్చరికలు వచ్చాయి. ఇకమీదట ఇన్‌స్టాగ్రామ్ వాడబోనని చెప్పేశా’ అని వ్యాఖ్యానించారు.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 30 । అక్టోబర్ । 2022



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడ విద్యాధర పురానికి చెందిన జి.దొరబాబు కుటుంబం శనివారం రూ.1,01,116 విరాళం సమర్పించింది.



68 మందికి ఐటీఐలో సీట్లు

మొగల్రాజపురం: ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో 68 మందికి సీట్లు కేటాయించామని ఐటీఐ కౌన్సెలింగ్ జిల్లా కన్వీనర్ ఎం.కనకారావు తెలిపారు.

బులియన్ మర్చంట్స్ సంఘ జాయింట్ సెక్రటరీగా మహంకాళి



జగ్గయ్యపేట అర్బన్: ఏపీ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా జగ్గయ్యపేటకు చెందిన మహంకాళి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ బులియన్ గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కపిలవాయి విజయకుమార్ నుంచి నియామక పత్రం అందుకున్నారు.

న్యూస్‌రీల్

చిత్రకారుడు ఆశీర్వాదానికి గౌరవ డాక్టరేట్



విజయవాడ కల్చరల్: ప్రముఖ చిత్రకారుడు ఉండ్రు ఆశీర్వాదంనకు అమెరికన్ యూనివర్సిటీ (ఏయూజీపీ) శనివారం చెన్నైలో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సంస్థ ఏటా సాంస్కృతిక, కళారంగాల్లో ప్రతిభ చూపిన వారి సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరిస్తోంది. 2022 సంవత్సరానికి గానూ ఆశీర్వాదానికి డాక్టరేట్ లభించిందని సంస్థ ప్రధాన కార్యదర్శి బాలయోగి తెలిపారు. ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య విజయవాడలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆశీర్వాదం కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆశీర్వాదానికి సంస్థ సభ్యులు పీరన్, సన్నాల, శివకుమార్, హిమ కరిణ్, మురళీకృష్ణ అభినందనలు తెలిపారు.

ఒకటి నుంచి యోగాలో ఉచిత శిక్షణ

విజయవాడ స్పోర్ట్స్: మనో వికాస యోగ, లైఫ్ స్కిల్స్ ఆధ్వర్యంలో నవంబర్ ఒకటో తేదీ నుంచి యోగా ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని యోగా గురువు కె.కృష్ణమూర్తి శనివారం తెలిపారు. పది రోజుల పాటు వర్చువల్‌గా శిక్షణ తరగతులు కొనసాగుతాయని పేర్కొన్నారు. సులభతర వ్యాయామాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారం, కార్య సిద్ధి ధ్యానం, మెడిటేషన్, యోగ నిద్ర, అత్యుత్తమ డైట్ ప్లాన్, అధిక బరువు తగ్గించుకోవడం, మేలైన లైఫ్ స్కిల్స్‌ను శిక్షణలో వివరిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 88854 88100 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

రేపు బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ కస్టమర్ మీట్

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, సత్వరమే పరిష్కరించేందుకు ఈ నెల 31వ తేదీన టెలిఫోన్ కస్టమర్ మీట్ నిర్వహించనున్నట్లు సబ్ డివిజనల్ ఇంజినీర్ ఫిరోజ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వినియోగదారులు తమ సమస్యలను టెలిఫోన్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. విజయవాడ అర్బన్ వినియోగదారులు 94403 35666, గన్నవరం, ఉయ్యూరు, గుడివాడ, కైకలూరు, చల్లపల్లి, అవనిగడ్డ, మచిలీపట్నం (రూరల్ ఈస్ట్) వినియోగదారులు 0866-2471122, హనుమాన్ జంక్షన్, నూజివీడు, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం (రూరల్ వెస్ట్) వినియోగదారులు 0866-2492422 నంబర్లకు ఫోన్ చేసి తమ సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

తిరుపతమ్మ సేవలో ఉన్నతాధికారులు



పెనుగంచిప్రోలు (జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ హర్షవర్ధన్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ యోగానంద శ్రీనివాసరావు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఇరిగేషన్ ఎస్ఈ తిరుమలరావు, డీఈ మోహన్ తదితరులు దర్శించుకున్నారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, జె.ఎస్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







కమనీయం.. శ్రీనివాస కల్యాణం

మధునాపంతుల సీతామహాలక్ష్మి ప్రసాద్ నృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన శ్రీ శ్రీనివాస కల్యాణం కూచిపూడి నృత్యరూపకం ఆద్యంతం కమనీయంగా సాగింది. ముమ్మనేని సుబ్బారావు సిద్దార్థ కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురం సిద్దార్థ ఆడిటోరియంలో ఈ నృత్య రూపకాన్ని శనివారం రాత్రి ప్రదర్శించారు. శ్రీనివాసుడిగా ప్రవల్లిక, పద్మావతిగా మనీషా, విష్ణుమూర్తిగా ఇంద్రాణి, లక్ష్మీదేవిగా శ్రీనిజ, ఇతర పాత్రల్లో నేహ, సునంద, సాహితి, సంస్కృతి, ఆత్రి యామిని తదితరులు తమ హావభావాలతో ప్రేక్షకులను మైమరపింపజేశారు. ఈ నృత్య రూపకానికి రచన ఎస్.సీహెచ్.జగన్నాథాచార్యులు, నట్టువాగం సీతామహాలక్ష్మి, సంగీతం బుచ్చయ్యచార్యులు అందించారు. ప్రదర్శన అనంతరం కళాకారులను సత్కరించారు.

– విజయవాడ కల్చరల్

3 నుంచి స్కూల్ గేమ్స్

విజయవాడ స్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్ - 19 బాలికల స్కూల్ గేమ్స్ నవంబర్ మూడు, నాలుగు తేదీల్లో జరుగుతాయని జిల్లా స్కూల్ గేమ్స్ (అండర్-19) కార్యదర్శి వి.రమాకాంత శనివారం తెలిపారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. విజయవాడ లబ్బీపేటలోని సిద్ధార్థ మహిళా కళాశాల ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతాయని వివరించారు. 2004 జనవరి ఒకటో తేదీ తరువాత పుట్టిన వారు ఈ పోటీలకు అర్హులని, ఆసక్తి గల క్రీడాకారులు పదో తరగతి మార్కుల ధ్రువీకరణ పత్రం(ఒరిజినల్), కళాశాల ప్రిన్సిపాల్‌తో సంతకం చేయించిన స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో పోటీలకు హాజరుకావాలని సూచించారు. పోటీల అనంతరం ఆయా క్రీడాంశాల్లో జిల్లా జట్లను ఎంపిక చేస్తామని వెల్లడించారు.

కృష్ణా నదిలో జల విహారం



కృష్ణా నదిలో మళ్లీ జల విహారం మొదలైంది. వరద ఉధృతితో సుమారు మూడు నెలల పాటు బోటింగ్ నిలిచిపోయింది. భవానీ ద్వీపానికి వెళ్లే అన్ని బోట్లను నిలిపేశారు. తాజాగా వరద ఉధృతి తగ్గుముఖం పట్టడం, కార్తిక మాసం ప్రారంభం కావడంతో మళ్లీ బోటింగ్ మొదలైంది. పర్యాటకులు ఉత్సాహంగా నదీ విహారం చేస్తున్నారు. పర్యాటకులు అందరికీ లైఫ్ జాకెట్లు వేసిన అనంతరమే బోట్ల నిర్వాహకులు నదీ విహారానికి తీసుకెళ్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

• ఘనంగా నాగుల చవితి



ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజలు నాగుల చవితి పండుగను శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. వేకువ జామునే పుణ్యస్నానాలు ఆచరించి పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించారు. పెనమలూరు మండలం చోడవరంలో పుట్టలో పాలుపోస్తున్న భక్తులను ఈ చిత్రంలో చూడొచ్చు.

- పెనమలూరు

ప్రకృతి అందించిన దివ్య ఔషధం మునగ

కేతనకొండ (ఇబ్రహీంపట్నం): ప్రకృతి అందించిన ఆకుపచ్చ బంగారం మునగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. కేతనకొండలో డ్వామా ఆధ్వర్యంలో శనివారం మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్య ఔషధాలు గల మునగాకు, చెట్టు, పువ్వు, కాయ వ్యాధి నిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడతాయన్నారు. మునగాకులో పొటాషియం, జింకు, కాల్షియం, ప్రొటీన్లు, ఖనిజ లవణాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఇవి మధుమేహం, క్యాన్సర్ నివారణ, గర్భిణుల ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. ఉసిరి, వేప, తులసి వంటి మొక్కలపై పాశ్చాత్య దేశాలు పేటెంట్ హక్కులు పొంది, మందులు తయారు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మునగ చెట్టుపై పేటెంట్ హక్కు పొందినా ఆశ్చర్య పోనవసరం లేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మునగ మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 97 ఎకరాల్లో మునగ తోటలు పెంచుతున్నారన్నాని డ్వామా పీడీ జె.సునీత తెలిపారు. 20 నర్సరీల్లో లక్షకు పైగా మొక్కలు పెంచి, ఇంటికి రెండు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎంపీపీ పాలడుగు జోత్స్న, సర్పంచ్ నళినీఆశాలత, పీఏసీఎస్ చైర్మన్ జానీ, ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, తహసీల్దార్ సూర్యారావు పాల్గొన్నారు.



మహిళలకు మునగ మొక్కలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు

నెట్‌బాల్ టోర్నీ ప్రారంభం



నెట్‌బాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

విజయవాడ రూరల్: అంతర్ జిల్లాల బాల బాలికల నెట్‌బాల్ టోర్నీ శనివారం ప్రారంభమైంది. నున్న లోని వికాస్ బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీడీ) కాలేజీ మైదానంలో సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 48 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు తరలివచ్చాయి. వికాస్ విద్యాసంస్థల చైర్మన్ ఎస్.సత్యనారాయణరెడ్డి ఈ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిభగల క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మెలకువలతో ఆడితే గెలుపు దక్కుతుందని సూచించారు. ఏపీ నెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.శివరామ్ మాట్లాడుతూ.. ఒకేసారి సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న జిల్లా నిర్వాహకులు, పోటీలకు సహకరిస్తున్న వికాస్ కాలేజీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. క్రీడాకారులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. బీపీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, నెట్‌బాల్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కార్యదర్శులు బి.హిమబందు, బి.వెంకట్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బాలుర జూనియర్ విభాగం మ్యాచ్‌లలో నెల్లూరు జట్టు విశాఖపట్నంపై 11-3 గోల్స్ తేడాతో, నెల్లూరు జట్టు విజయనగరం జట్టుపై 8-1, కర్నూలు జట్టు గుంటూరుపై 4-0, కృష్ణా జట్టు ప్రకాశంపై 11-4 గోల్స్ తేడాతో విజయం సాధించాయి. బాలికల విభాగంలో శ్రీకాకుళం జట్టు తూర్పుగోదావరి జట్టుపై 10-2 గోల్స్ తేడాతో గెలిచింది. కడప జట్టు ప్రకాశంపై 12-2, విశాఖ జట్టుపై 12-2 గోల్స్‌తో గెలిచింది. సీనియర్స్ పురుషుల విభాగంలో తూర్పు గోదావరి 15-1 గోల్స్ తేడాతో విజయనగరంపై, కడప జట్టు 14-3 గోల్స్‌తో చిత్తూరుపై గెలిచాయి. కర్నూలు 3-2 గోల్స్ తేడాతో గుంటూరుపై, విశాఖ జట్టుపై 13-1తో గెలుపొందింది.

మంగినపూడి బీచ్‌కు ప్రత్యేక బస్సులు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు, డీఎంలు

మచిలీపట్నం టౌన్: కార్తిక పౌర్ణమి సముద్ర స్నానాలకు మంగినపూడి బీచ్‌కు వెళ్లే భక్తుల కోసం నవంబర్ ఏడు, ఎనిమిది తేదీల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతుందని కృష్ణా జిల్లా ప్రజా రవాణాధికారి జి.నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని అన్ని డిపోలు, విజయవాడ నుంచి మంగినపూడి బీచ్‌కు ప్రత్యేక బస్సులు తిరుగుతాయని పేర్కొన్నారు. బందరు డిపోలో ప్రత్యేక సర్వీసులకు సంబంధించిన పోస్టర్లను ఆయన శనివారం ఆవిష్కరించి, వివరాలు వెల్లడించారు. కృష్ణా జిల్లాలోని ఐదు ఆర్టీసీ డిపోల నుంచి ఒక్క రోజులోనే పంచారామాల దర్శనం పేరిట ప్రత్యేక బస్సులను నడుపుతామని తెలిపారు. అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను ఈ సర్వీసు ద్వారా దర్శించుకోవచ్చని సూచించారు. ప్రతి శని, ఆదివారాల్లో, ముఖ్యమైన రోజుల్లో అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు రాత్రి 11 గంటలకు బయలుదేరి మర్నాడు రాత్రికి తిరిగి స్వస్థలాలకు చేరుతాయని వివరించారు. బందరు నుంచి పంచారామాలకు సూపర్ లగ్జరీకి రూ.1,220, అల్ట్రా డీలక్స్‌కు రూ.1,170 చార్జీ చెల్లించాలని పేర్కొన్నారు. ఉయ్యూరు నుంచి త్రిలింగ దర్శనం పేరిట ప్రత్యేక సర్వీసులు నడుపుతామని తెలిపారు. నవంబరు ఏడో తేదీ రాత్రి ఉయ్యూరు డిపో నుంచి ఈ సర్వీసులు బయలుదేరి శ్రీశైలం, మహానంది, యాగంటి క్షేత్రాలను దర్శించుకుని, మూడో రోజు రాత్రికి తిరిగి స్వస్థలానికి చేరుతాయని వివరించారు. అయ్యప్ప మాలధారులు శబరిమల వెళ్లేందుకు నవంబర్ 16వ తేదీ నుంచి ప్రత్యేక సర్వీసులు నడపాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఐదు ఆర్టీసీ డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

ఊరెళ్లొచ్చేసరికి సొత్తంతా ఊడ్చేశారు!



పెనమలూరు: కానూరులో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం కానూరు తులసీనగర్ రెండవ లైన్‌కు చెందిన విశ్రాంత బ్యాంకు అధికారి కంచర్ల రాజేంద్రకుమార్ కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. వారి కుమారుడు అవినాష్‌కు లక్నోలో మెడిసిన్ సీటు రావటంతో అతనిని కాలేజీలో చేర్పించటానికి ఈ నెల 23వ తేదీన ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లారు. వారు శుక్రవారం కానూరుకు తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చి చూసుకునే సరికి ఇంటికి వేసిన తాళం పగులకొట్టి ఉంది. ఇంట్లో ఉంచిన 245 గ్రాముల బంగారు ఆభరణాలు, ల్యాప్‌టాప్ చోరీ జరిగినట్లు గుర్తించారు. పోయిన బంగారు ఆభరణాల విలువ దాదాపు రూ.ఏడు లక్షలకు పైగా ఉందని బాధితులు పోలీసులకు తెలిపారు. అయితే మరో బ్యాగ్‌లో ఉన్న దాదాపు రూ.5 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు దొంగలు గమనించకపోవటంతో అవి చోరీ జరగలేదు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలానికి సీఐ, గోవిందరాజు, క్లూస్ టీం, సీసీఎస్ సిబ్బంది వెళ్లి పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

క్రేన్ ప్రమాదంలో యువకుడి మృతి

పెనమలూరు: క్రేన్‌తో లారీ సామగ్రి తరలిస్తుండగా ప్రమాదవశాత్తు మీద పడటంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం కానూరు ఆటోనగర్‌లో కృష్ణలంకకు చెందిన షేక్ బాజీ (24) క్రేన్ ఆపరేటర్ వద్ద పని చేస్తున్నాడు. ఆటోనగర్‌లో శుక్రవారం లారీ విడి భాగాలు క్రేన్‌తో తరలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విడిభాగాలు బాజీ తలపై పడ్డాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతనిని విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న అతను అదే రోజు రాత్రి మృతి చెందాడు. మృతుడికి ఏడాది క్రితమే వివాహం జరిగింది. భార్య గౌసియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనకు బాధ్యుడైన క్రేన్ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

6న స్విమ్మింగ్ మాస్టర్స్ రాష్ట్ర జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: స్విమ్మింగ్ మాస్టర్స్ జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర జట్లను నవంబర్ ఆరో తేదీన విజయవాడ గాంధీనగర్‌లోని సర్ విజ్జి మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్ వద్ద ఎంపిక చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఐ.రమేష్ తెలిపారు. 25–29, 30–34, 35–39, 40–44, 45–49, 50–54, 55–59, 60–64, 65–69, 70–79, 80 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు ఈ పోటీలు నిర్వహించి ఆయా వయసు కేటగిరీల వారీగా రాష్ట్ర జట్లను ఎంపిక చేస్తామన్నారు. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ)లో గుర్తింపు ఉన్న క్రీడాకారులు మాత్రమే ఈ ఎంపిక పోటీలకు అర్హులన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు నవంబర్ ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటల లోపుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రాష్ట్ర జట్లకు ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 25 నుంచి 27వ తేదీ వరకు హరియాణలోని అంబాల డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ప్రత్యేక గ్రీవెన్స్‌లో 5 అర్జీలకు పరిష్కారం



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఐదు అర్జీలకు పరిష్కారం చూపారు. అర్జీదారులు, అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో విస్సన్నపేటకు చెందిన బొట్టు నవీన్, జి.కొండూరు మండలం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పచ్చిగోళ్ల బాపు, కంచికచర్ల మండలం కునికినపాడు గ్రామానికి చెందిన నల్లకమల కుమారిలకు సంబంధించిన రెవెన్యూపరమైన సమస్యలు, విజయవాడ టైలర్‌పేటకు చెందిన ఏనుగుల ఆదిలక్ష్మి హౌసింగ్ సమస్య, జి.కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన సూరెడ్డి ఝాన్సీలక్ష్మికి చెందిన విద్యుత్‌పరమైన సమస్యను కలెక్టర్ పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటో పల్టీ : డ్రైవర్ దుర్మరణం



పెనమలూరు: గంగూరు వద్ద ఆటో పల్టీ కొట్టిన ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంకిపాడు మండలం మాదాసువారిపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ జరుగు కోటేశ్వరరావు (40) శుక్రవారం రాత్రి కానూరు నుంచి మాదాసువారిపాలెంకు ఇటుకలు లోడ్ చేసుకుని ఆటోలో బయలుదేరాడు. అతను గంగూరు చేపల కుండీల వద్దకు రాగా రోడ్డుపై పిల్లి అడ్డు రావటంతో సడన్ బ్రేక్ వేశాడు. దీంతో ఆటో పల్టీ కొట్టి, ఆటోలో ఉన్న ఇటుకలు అతనిపై పడ్డాయి. తీవ్రంగా గాయపడిన అతనిని విజయవాడ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి జరుగు శివయ్య ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్బీకేల్లో ఈ-పంట ముసాయిదా జాబితా

మచిలీపట్నం: కృష్ణాజిల్లాలో ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో శనివారం ప్రదర్శించారు. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 1వ తేదీలోగా రైతులు తెలియజేయాలని కృష్ణాజిల్లా వ్యవసాయాధికారి మనోహర్‌రావు తెలిపారు. రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, నవంబర్ 5న తుది జాబితా వెల్లడిస్తామన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILES

VEHICLE FOR SALE

- JCB Cat (424) Model 2005 * Hitachi-70 imported * Tractor Ferguson with Trolley. Working Condition Vehicles for Sale. 94948 01001, 84980 98079

EDUCATION

- Education Shorthand English Learning, Lower, Higher Grade Speed dictations. Machilipatnam. Contact: ✆ 95504 65464
- శ్రీనివాస టైప్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
- From Andhra University BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA, PG Diploma. Authorised Study & Exam Centre. Cont: 80747 27692
- దివ్యాంగులకు & పేదవారికి సమర్థనం ట్రస్ట్ నందు ఉచిత వసతి, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, BPO స్కిల్స్ నందు శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 6364867800, 0863 2345456
- గోల్డెన్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ [illegible] www.bssve.in ఫోన్: 99639 76632

DISTANCE EDUCATION

- ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA, డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్. భవ్య అకాడమి (since - 2001) VJA Ph: 97053 35678

HOME TUITIONS

- ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT అల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

REAL ESTATE

- గుంటూరుసిటీ, జనచైతన్య, అభినందన, అంజలి, మధురానగర్, కల్పతరువు, GPR, మల్లికార్జునపురం, సొసైటీ, గోరంట్ల, లాం, వెనిగండ్ల, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, ఇన్నర్‌రింగ్‌రోడ్డు 1, 2 & అన్ని వెంచర్లలో ప్లాట్స్ అమ్మదలచిన/కొనదలచిన సంప్ర: 9849522257

FLAT FOR SALE

- సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413
- కానూరు & మురళీనగర్‌లో నిర్మాణంలో ఉన్న G+1 ఇండిపెండెంట్ హౌసెస్ మరియు 2 & 3 BHK గ్రూప్ హౌస్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర✆ 70750 17255
- విజయవాడ, బందరురోడ్డు, బృందావన్ కాలనీ రవి కిరణ్ టవర్స్‌లో 3 BHK ఫ్లాట్ కారు & బైక్ పార్కింగ్ సౌకర్యాలతో అమ్మకము. ✆ 98481 29345
- కానూరు : కెనడి స్కూల్ వెనుక, శ్రీరామ్ నగర్ 1వ రోడ్డులో గ్రూప్ హౌస్ నందు న్యూ 2 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశంకు సిద్ధం : ✆ 94406 54164 / 85558 65222

- న్యూ 2 BHK & 3 BHK ఫ్లాట్ గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర శ్రీ కనకదుర్గా నగర్ కాలనీ నందు కలవు. PVR Constructions. సంప్ర ✆ 97034 19192
- నందమూరి నగర్, రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో 2, 3 BHK మారుతీ నగర్‌లో 4 BHK, రామకృష్ణాపురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. పైపులరోడ్‌లో 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం ✆ 94403 20398, 93943 24991, 92945 61111
- 1775 S.ft. 3 BHK కారు పార్కింగ్, వెస్ట్ ఫేస్, గురునానక్ కాలనీ, డాన్‌బాస్కో స్కూల్ ప్రక్క వీధిలో చెర్రి Apts. నందు ఫ్లాట్‌నెం. 301 అమ్మకం ✆ 96664 56799
- VJA, సింగ్‌నగర్, పైపులరోడ్డు దగ్గర గృహ ప్రవేశానికి సిద్ధముగా వున్న 2 BHK Flat (1324 చ.అ) 2 & 4 వీలర్ పార్కింగ్, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు ✆ 98660 69898, 83286 43232
- ధరణికోట-అమరావతిలో బుద్ధుని విగ్రహం దగ్గర MSL డెవలపర్స్ వారి బృందావనము CRDA అప్రూవల్ పొందిన ఫైనల్ లే-అవుట్ నందు ప్లాట్లు అమ్మకము కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 99485 58089
- కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ గాను ఉపయోగపడే రెండు బెడ్ రూమ్స్ బిల్డింగ్ కొత్తది అజిత్‌సింగ్‌నగర్‌లో అమ్మకానికి కలదు. 78933 91949, 86887 87825
- కానూరు: చాలసాని నగర్ 4th లైన్, E/F, Luxurious 3BHK (1650+100 S.Ft) ఫ్లాట్ అన్ని సౌ॥తో అమ్మకం. UDS 84 చ॥గ॥. ఫోన్: 9945985852 / 8309601388.

HOUSE FOR SALE

- మున్నలో 100 చ॥గ॥లలో తూర్పు ఫేస్‌తో న్యూ ఇండివిడ్యువల్ హౌస్‌లు అతి తక్కువ డౌన్ పేమెంట్‌తో అమ్మకమునకు కలవు. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. బిల్డర్ ✆ 85003 78399

FOR SALE

- భారతీనగర్‌లో 309 చ.గజాలు, 329 చ.గజాలు గల కమర్షియల్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. సంప్రదించండి ✆ 92464 77699, 99637 22999

LAND FOR SALE

- కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియా నందు 3 వేలు / 6 వేలు చ॥గ॥లలో, 10 వేల అడుగుల బిల్ట్ ఏరియా గల స్థలం అమ్మకం. ✆ 98481 29345
- Open Land-1000 Sq yrd, Etukuru Road @ 9000/sq yrd Call- 88733 88766 .
- రామవరప్పాడురింగ్Fly Over నుండి ముస్తాబాద్ వెళ్ళు దారిలో ఆంధ్రజ్యోతికి దగ్గరలో ఒక ఎకరం పొలం అమ్మబడును. ఫోన్: 9898935258

PLOT FOR SALE

- విజయవాడ, పోరంకిలో త్వరలో రాబోతున్న 40 ఎ.లో గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్ కాలనీలో ఇల్లు, విల్లాలు, మంచి ప్లాట్లు కావాలంటే డైరెక్ట్ బుకింగ్‌కు సిద్ధంగా ఉండండి. ✆ 92464 73929
- విజయవాడ, కానూరులో ఈస్ట్ & సౌత్ కార్నర్ (54.5x60) 363 చ.గ. లే-అవుట్ స్థలం అమ్మబడును. చ.గ. 26,500/- ✆ 92913 64999
- రాజమండ్రీ, దేవిచౌక్ సెంటర్లో, మలబార్, భీమా, సౌత్ ఇండియా & లలితా జ్యూవలరీల మధ్యలో 600 గ॥ (60x90)ల కమర్షియల్ స్థలం. ✆ 92474 76646
- విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో తారు రోడ్డు ఫేసింగ్‌తో ఎన్నో సినిమాలు తీసిన ఊరికి అనుకొని ఓపెన్ ప్లాట్స్ కలవు. (వెంచర్‌లో ఇళ్ళ నివాసం కలవు) సంప్ర: ✆ 93470 98897
- విజయవాడ సిటీకి దగ్గరలో CRDA అప్రూవ్డ్ వెంచర్స్‌లో ఓపెన్ ప్లాట్స్, డూప్లెక్స్, ఇండిపెండెంట్ హౌస్‌లు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 63028 94072
- VJA, బెంజిసర్కిల్‌కి 10కి.మీ. దూరంలో CRDA LP No. 16/22 గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్స్ & హౌసెస్, విల్లాస్ 80% బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94404 83810, 97054 33765
- చిన్న పెట్టుబడి 3,60,000/- 10 సెంట్ల భూమి 40 ఎర్రచందనం మొక్కలతో మీకు + మీ పిల్లల భవిష్యత్‌కి ఉపయోగపడే ప్రాజెక్టు. ఒకసారి ప్రాజెక్టు చూసిన తర్వాతే కొనండి ✆ 99128 94567
- ఊటీ (Ooty, Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 50 సెంట్లు ప్లాట్లు Guest Houses & విల్లాలు కట్టుటకు అమ్మబడును. Ph: 9500108888
- హైదరాబాద్‌లో పసుమాముల, హయత్‌నగర్ కుంట్లూరు,గౌరెల్లి, తారామతిపేట్, బాటసింగారం, కోహెడ ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. ఫోన్ : 9700663584 / 9391125860
- రామలింగేశ్వరనగర్(యనమలకుదురు) సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపు లక్ష్మీపతిరోడ్ నందు, 208చదరపు గజముల తూర్పు ఫేస్ స్థలము అమ్మకము(నో బ్రోకర్స్) 9440760825

షాపు అమ్మకం / లీజ్

- విజయవాడ, టిక్కిల్ రోడ్డులో, DV మానర్ ఎదురుగా, మారుతీ టవర్స్‌లో ఫుల్ ఫర్నిష్డ్ 12x24 కొలతలు గల గ్రౌండ్ ఫ్లోర్ షాపు అమ్మకము/అద్దెకు కలదు. ✆ 94403 37768

HOTEL LEASE

- ప్రముఖ 45 రూమ్స్ గల హోటల్ నందు రెస్టారెంట్ మాత్రమే లీజుకు ఇవ్వబడును. లొకేషన్: విజయవాడ. సంప్ర: 7288884434, 7288885598

TO LET

- కృష్ణలంక సమీప దగ్గర స్టేట్‌బ్యాంక్ రోడ్డులో అన్ని ఆధునిక సౌకర్యాలతో A/c రూములు, ఫ్యామిలీ పోర్షన్లు ఉద్యోగులకు, విద్యార్థులకు, వ్యాపారులకు, ఫ్యామిలీలకు అద్దె కొరకు సంప్ర. ✆ 83099 04493

TO-LET COMMERCIAL

- గన్నవరం మం, సూరంపల్లి పోలవరం కెనాల్ బ్రిడ్జి దగ్గర పాలకుర పార్వతీ దేవి కాలేజ్ రోడ్డులో ఇండస్ట్రియల్‌కు బిల్డింగు & షెడ్డు (11x11mts) 18 HP కరెంటుతో అద్దెకు కలదు ✆ 98665 28979
- విజయవాడ లబ్బీపేట ఏరియాలో 4th ఫ్లోర్‌లో 1600 Sft కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు అద్దెకు * గుంటూరు ఆటోనగర్‌లో 4000 చ॥గ॥లు కారు షోరూమ్‌లకు గోడౌన్లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 90147 67835
- Ground Floor 1000 sft. Show rooms/Shops Fully Furnished, Near MG Road in Moghalrajpuram, Opp. PVP Mall, Vijayawada ✆ 92480 44455 / 56
- 1 Town, Samarangam Chowk, Sri Lalitha Complex, 1st Floor (1242 Sq. Ft) Much Spacious Stair-case with wash room Facilities for Offices, Hospitals, Godowns. ✆ 94412 00474
- విజయవాడ, కానూరు న్యూ ఆటోనగర్ లో నూతనముగా నిర్మించిన కాంప్లెక్స్ ఇండస్ట్రియల్ పవర్‌తో మొదటి, రెండవ అంతస్తులు అద్దెకు ఇవ్వబడును. ఒక్కొక్క అంతస్తు 4000 Sq. Feet వ్యాపారం, పరిశ్రమలకు, వివిధ అవసరములకు ఉపయోగపడును. సంప్ర ✆ 98492 23022
- గవర్నరుపేట, కోదండరామిరెడ్డి వీధి, శ్రీ మహేశ్వరి ప్యాలెస్ నందు 2000 Sft. గ్రౌండ్ ఫ్లోర్, ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును ✆ 95734 77723, 94909 15637
- VJA గొల్లపూడి, ఆంధ్రా హాస్పిటల్ ప్రక్కనందులో జి+3 బిల్డింగ్ 10000 Sft & పప్పుల బజార్ రోడ్‌లో 1500 Sft షాప్, కమర్షియల్ పర్పస్ కి అద్దెకు కలదు. 9440052489, 9441753656

SERVICES

- మన్నికైన మస్కిటో డోర్స్ & విండోస్ మరియు ఉడవర్క్స్, మాడ్యులర్ కిచెన్, సీలింగ్ హ్యాంగర్స్ మొ॥లగు వర్క్స్ చేయబడును. Elite Systems. ✆ 99127 86497

BUSINESS OFFER

- ఊటీ (హిల్ స్టేషన్) తమిళనాడు ఊటీలో హై ఎండ్ రిసార్ట్ నిర్మాణం చేయుటకు 50% వాటాను పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి ఉన్న ఎవరైనా. 9500108888ని సంప్రదించండి.
- శుభవార్త: బిజినెస్ సాంప్రదాయ పద్ధతిలో కల్తీలేని కారం, పసుపు, ధనియాలు, మిరియాలు, సొంటి, చికెన్, మటన్ అన్ని రకముల మసాలాలు పొడులకు బల్క్‌గా. హోల్ సేల్ ధరలు సంప్ర: మార్కెటింగ్ టీం కమిషన్‌పై సంప్ర-8328269759.
- స్త్రీ/పు 2-5 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటి వద్దే కోల్డ్ ప్రెస్ (గానుగ) వంట నూనెలు కాంట్రాక్టు పద్ధతిలో తయారు చేసి మాకు సప్లై చేయండి. ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన.7013544075 / 7386036562.

ASTROLOGY

- సువర్ణసాయి జ్యోతిష్యాలయం : వస్తువు పోయినా, ఎవరైనా తప్పిపోయినా, పెళ్లి, పిల్లలు, అనారోగ్యం, నాగదోషం, భార్య భర్తల సమస్యలకు వాక్కు చెప్పబడును. VJA ✆ 91338 97455

ఆయుర్వేదము

- మోకాళ్ల నొప్పులు, కీళ్లవాతం, ఆయాసం, పిల్లల పాల ఉబ్బసం, మూత్రపిండాలు పనిచేయక రక్తంలో క్రియాటిన్ % తగ్గడానికి ఏ సైడ్ ఎఫెక్ట్ లేని మూలికా వైద్యం 93906 89215

PHYSIOTHERAPY

- ఆషా ఫిజియోథెరపీ క్లినిక్:పక్షవాతం, ఇతర వ్యాధులకు అత్యాధునిక పరికరములతో చికిత్స చేయబడును. అడ్రస్ : డా. బాబు హాస్పిటల్, ఎన్.టి. హౌస్, బెంజిరోడ్,పటమట✆97038 76916

INSURANCE

- Fixed Deposits with Insurance and Guranteed Maturity. 100 years Guranteed Money Back Policy. Gupta ✆ 99858 99774

HOSTEL

- కొండవీడు ఆకాడమి & జెట్టి సూర్యనారాయణమ్మ సాయిబాబారెడ్డి గార్ల వసతి గృహము, VJA. పేద విద్యార్థులకు తక్కువ అద్దెతో విద్యానంద్ లకు దగ్గరగా హాస్టల్ కలదు. ✆ 95504 92782

PEST CONTROL

- Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తపంతా సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

SECOND SALE

- సాయిరామ్ ఆక్షన్ హాల్ ఇంటి వస్తువులు/ ఆఫీస్ వస్తువులు/షాప్ వస్తువులు/అన్ని రకాల పాత వస్తువులు కొనబడును, అమ్మబడును. 78703 33777

OLD AGE HOME

- శేఖ ఓల్డేజ్ హోమ్,విజయవాడ ఖరీదైనకాని కుటుంబం, పెద్ద కుటుంబం, వృద్ధాప్యం, అనారోగ్యంతో ఉన్న మీ పెద్దల గురించి ఆందోళన వద్దు, మా హోమ్‌లో చేర్చండి. Ph : 8897730222, 7093911010, 9573000987

WANTED

- Manufacturing & Trading firm Require Experience Accountant-2, Admin - 2, Attractive Salary. Cont: ✆ 9866536239 / 9989182777
- మెడికల్ లాబ్ టెక్నీషియన్స్ (CMLT/ MLT) 2 వీలర్ ఉన్న PRO (10th/ Inter) కావలెను. చిన్ని డయాగ్నోస్టిక్స్, బెంజిసర్కిల్. ✆ 98483 05991
- VJA, గాంధీనగర్‌లో మా సంస్థ నందు ఫుల్ టైం పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన లేడీస్ కావలెను. సంప్రదించండి. ✆ 88011 44299
- స్త్రీ/పు 10th పైన చదివి పార్ట్/ఫుల్ టైం 30 సం. దాటిన గృహిణులు, రిటైర్డ్ వారు, సేల్స్ ప్రమోటర్స్, అడ్వైజర్స్, ఉద్యోగం కావాలన్నా ఇవ్వాలన్నా సంప్రదించండి. ✆ 89851 55334
- ప్రముఖ రైస్ షాపులో పనిచేయుటకు జంట్స్ & లేడీస్ కావలెను. అకౌంటెంట్ కావలెను (with Tally) & డెలివరీ బాయ్స్ కావలెను. Qly: 10th, Inter, Degree. ✆ 94941 19188
- Wanted Only Female Telecallers in Vijayawada & Gosala. Qly: +2 or Degree, Sal: Up to 15K + Bonus. ✆ 81428 54567, 94931 85066
- VJAలోని ప్రముఖ షాపింగ్ మాల్‌లో పని చేయుటకు అనుభవంగల ASO, మేల్ సెక్యూరిటీ గార్డులు కావలెను. మంచి జీతం, PF, ESI. షిఫ్ట్ Q:10-12th, వ: 22-45. ✆ 78938 84421
- విజయవాడ, బిసెంట్ సెంటర్, మొబైల్ షాపులో సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర॥ ✆ 99852 96525
- విజయవాడ, సూర్యారావుపేటలోని లాండ్రీ షాపు నందు పనిచేయుటకు వర్కర్లు మరియు డ్రైవర్ కావలెను. సంప్రదించండి ✆ 94943 99626
- వాటర్ ప్లాంట్‌కి 35 సం॥ లోపు మగవారు కావలెను. జీతం 11000/- నెలకు 2 సెలవులు టైం 8 AM to 6 PM గాంధీనగర్ D.మార్ట్ దగ్గర. ✆ 95502 77168, 0866 - 2432771
- విజయవాడ నక్కలరోడ్డులోని దంత వైద్యశాలలో పనిచేయుట కొరకు అసిస్టెంట్లు కావలెను. సంప్రదించండి ✆ 98496 79454
- VJA సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ దగ్గర ఆఫీసులో ఆఫీస్ పనులు మరియు బయట పనులు చేయుటకు 2 వీలర్ కలిగిన బాయిస్ కావలెను. ✆ 91548 84291
- ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో అనుభవం కలిగిన కెప్టెన్స్, వెయిటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 88971 39376, 63007 52989
- Join as an insurance company (LIC) agent, part time or full time. No target. suitable for employees, businessman, housewives and students etc. ✆ 73869 15591
- Wanted Teachers 6th to 10th N.S., P.S & Incharge. Royal Vidyaniketan EM High School, Labour Colony, VD Puram. ✆ 92926 58326
- విజయవాడ, అయోధ్యనగర్‌లో గల దేయాత స్పెషల్ స్కూల్ నందు ఐస్టార్నా పనిచేయుటకు అనుభవజ్ఞులైన స్త్రీలు కావలెను. Qly: Any PG with Computer Knowledge. ✆ 94404 21781
- పూజిత జాబ్ కన్సల్టెన్సీ: Any Jobs & Any Qly. సెక్యూ, కంప్యూ, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, హెల్పర్స్, హౌస్ కీపింగ్, మా.ఎగ్జి, ఆ.బాయ్స్ కావలెను. ✆ 98668 96601, 89786 56384
- శ్రీ సారథి ఆటోమొబైల్స్ & యాక్సెసరీస్ షాపులో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, నవరంగ్ థియేటర్ దగ్గర, విజయవాడ. ✆ 95507 91946, 9292 009 773
- విజయవాడ డబ్బావాలాకు లోకల్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన 2 వీలర్ కల్గిన పార్ట్‌టైం డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 99487 08094, 78936 40640
- ప్రముఖ ట్రావెల్ కంపెనీ నందు పనిచేయుటకు టూరిజం నందు కనీసం 4 సం॥లు అనుభవం గల స్టాఫ్ M/F టెలీకాలర్ కావలెను. సంప్ర : ✆ 81210 45396, 79959 93576
- టాటా ఏస్ వాహనము నడుపుటకు లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్లు మరియు హెల్పర్లు విజయవాడ లోకల్‌నందు లోడింగ్, అన్‌లోడింగ్ చేయుటకు కావలెను. మంచి జీతం ✆ 97040 70426
- ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
- హౌస్ కీపింగ్ బాయ్స్, సూపర్‌వైజర్స్, పిట్ట ఇంటర్నేషనల్ స్కూల్ నందు కావలెను. 8 గం. డ్యూటీ, 7am-3pm, 2pm-10pm, 10pm-7am. శాలరీ: 9,500/-+ PF, ESI. ✆ 8179134727
- అనుభవం గల క్వాలిఫైడ్ నర్సులు-1 (ANM/GNM), పున్నమ్మ ఫిజియోథెరపీ హాస్పిటల్ నందు పనిచేయుటకు కావలెను. అడ్రస్: 29-26-44, జగదంబా వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2 ✆ 98852 22525
- ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసులో పని చేయుటకు టెలికాలర్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్ కలదు. సంప్రదించండి ✆ 99490 01969
- ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్-2 posts, Q. 10th, లేడీ క్లర్క్ (1 post) - కంప్యూటర్ నాలెడ్జి కలిగినవారు కావలెను. బ్రాంచి ఇంచార్జ్ (3 post) డిగ్రీ అర్హతతో హిందీ, ఇంగ్లీష్ వచ్చినవారు సంప్ర. 10 AM to 6 PM. ప్రియాంక ఫైనాన్స్, 29-4-11, కోదండరామిరెడ్డి వీధి, గవర్నర్‌పేట, VJA-2 ✆ 98488 39877
- విజయవాడలోని ఆఫీసు నందు పనిచేయుటకు Female HR, Female అడ్మినిస్ట్రేటివ్ కౌన్సిలర్స్ కావలెను. Age: Below 35, Sal: 20-25. ✆ 88857 74406
- ఆయాలు, సెక్యూరిటీ గార్డ్స్ : విజయవాడ, బెంజిసర్కిల్, తాడిగడప & లబ్బీపేట, నక్కలరోడ్డు ఏరియాలలో పనిచేయుటకు కావలెను.✆93982 32899, 79817 83436
- గుడివాడ మా "VRK Welness Center" నందు PROగా పన్ను చేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ. Good and Fair Looking person కావలెను. ✆ 92472 47798
- Full Stack Java / Python Trainers కావలెను. ఆకర్షణీయమైన వేతనం, కాంట్రాక్ట్ / ఫుల్ టైం అవకాశం. ✆ 90100 24191
- VJA, ఆటోనగర్, నవత ట్రాన్స్‌పోర్టు దగ్గర, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్‌కు ప్యాకింగ్ కొరకు హెల్పర్ M/F & సేల్స్‌మెన్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును ✆ 99080 70822, 7382 11 55 88
- ఎర్రచందనం - మొక్కల పెంపకంలో గల ప్లాట్స్ అమ్ముటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్‌గా పనికి రియల్ ఎస్టేట్, ఇన్సూరెన్స్, టెలికాం రంగంలో అనుభవం గలవారికి అవకాశం కలదు. వర్క్‌ఫ్రమ్ హోమ్ కూడా కలదు. ✆ 73865 55568
- 1.కిచెన్ సూపర్ వైజర్స్, 2. హౌస్‌కీపర్స్, 3.రిసెప్షనిస్ట్స్, 4.కంప్యూటర్ ఆపరేటర్స్, 5.కెప్టెన్స్, 6.వెయిటర్స్ (పార్ట్ టైం/ఫుల్‌టైం), 7.ఎలక్ట్రీషియన్స్, 8.డ్రైవర్స్ కావలెను. వెంటనే సంప్ర. హోటల్ మయూరి పాత బస్టాండ్ ఎదురుగా ఏలూరురోడ్ విజయవాడ ✆ 2571251
- విజయవాడలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అకౌంట్స్‌లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ 9346222241
- OPDSS వారికి విజయవాడ ఆటోనగర్ నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు : 40 సం॥లోపు, 10th పాస్ అయి ఉండాలి. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ : 91542 93908, 98669 59908
- అతికొద్ది కాలంలోనే అగ్రగామి సంస్థగా రూపు దిద్దుకున్న ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు స్త్రీ రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, మార్కెటింగ్ సిబ్బంది కావలెను. 94931 95422, 78933 91949
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేల వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586
- మంగళగిరి టూ వీలర్ ఆటోమొబైల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ బాయ్స్ & గర్ల్స్ వెంటనే కావలెను. సంప్రదించండి. ✆ 97050 91906/73869 05677
- టైలర్ పనిచేయుటకు మాస్టర్స్ & ఫేర్ మాస్టర్ అర్జంట్‌గా కావలెను. మంచిజీతం కలదు. ఎల్బీపేట, బొడ్డపాటిపాడు (V), తాళ్ళూరు (మం) ప్రకాశం (Dt) అనుభవంగల వారికి ప్రాధాన్యత ✆ 88858 00017
- Pharmacist కావలెను. విక్రమ్ హాస్పిటల్ పంట కాలువ రోడ్డు, పటమట, విజయవాడ. ✆ 88855 61230.
- Accountant Required for Publication, Accounts knowledge, 3 to 4 yrs Exp. in Tally, Hanumanpet, Vijayawada, What sapp Resume. Cont: 9154121921
- Urgent requirement, Field Executives and Tele Calles HDFC Bank Collections Department Vijayawada location, Good Salary and Incentives. ✆ 8790068665, 9182976397
- హరికృష్ణ హోమ్ కేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకోవడానికి వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9640258899, 9640198899
- High End Motor Cycles సేల్స్‌లో 1-5 సం॥ అనుభవం ఉన్న సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం+Incentives. మరియుసర్వీస్ అడ్వైజర్, టెక్నీషియన్లు కావలెను.వివరాలకు: కాసా మోటార్స్, Ph: 9100882228
- యశోద సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను జీతం. 13-18వేలు. Ph: 9059200742, 8276971388
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగాకావలెను.ఆయా,వార్డ్‌బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th-డిగ్రీ, 10-30 వేల జీతం,భో+రూం ఫ్రీ. Hyd. 7995374999
- TANMAYEE ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్‌వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ. ఆయాలు, వంట మనిషి కావలెను. వయసు20నుండి 50 సం॥.Ph: 9652423559,7093911010, 9573000987
- అర్జెంటుగా టెలికాలర్స్-5 కావలెను జీ: 25000/-, వ: 20-30. రోజుకి 5Ads బుకింగ్ (టార్గెట్ బేస్) TV 24x7 News TV Channel అజిత్‌సింగ్ నగర్, విజయవాడ. 8976315155
- Walk in Interview Medical Representative HQ: Tirupathi & Vijayawada Qly: Any Graduation or D.Pharmacy. Ph: 8919730457
- మెట్రోపాలిటన్ హోటల్‌లోకి స్టాఫ్ కావలెను. (1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్,(2)సోషల్ మీడియా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, (3) ఎలక్ట్రికల్ ఇంజనీర్, (4) వెల్డర్, ఎలక్ట్రీషియన్ కావలెను. VJA. Ph: 7288885598
- School Teachers PT/FT all subjects (nursery to 10th) @ Cheemalapadu & Gampalagudem. PET, Drivers. Ph: 9032184194
- Wanted Service technicians and Manager for Ashok Layland Authorized Industrial Engine Service Dealer. Contact: 8499017199
- విజయవాడలో బందరు రోడ్ రామ మందిరం, పైపుల రోడ్, కానూరు షోరూమ్ నందు పనిచేయడానికి 60 సం॥లోపు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర: 94410 35528, 08812-235528
- విజయవాడలో సిటీలో హాస్పిటల్‌లో పనిచేయుట కొరకు ఆడ & మగ వార్డ్‌లో పనిచేయుటకు కావలెను. అనుభవంగల సెక్యూరిటీ ఫీల్డ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్ర. 9494309096

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో లోకల్‌గా ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశేషంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారుల తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో మా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

కోచ్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

పటమట(విజయవాడ తూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్‌పూల్స్ (లైఫ్‌గార్డ్)లు, జిమ్ కోచ్‌లలో తాత్కాలిక పద్ధతిలో రూ.12 వేల గౌరవ వేతనంపై పనిచేయటానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్విమ్మింగ్ పూల్‌ల్లో లైఫ్‌గార్డ్‌కు నాలుగు ఖాళీలున్నాయని, అభ్యర్థులు ఇంటర్మీడియట్ విద్యార్హతతో, 40 ఏళ్లలోపు, స్పోర్ట్ అథారిటీ నుంచి సేవింగ్ స్విమ్మింగ్ కోర్సు చేయాలని, మూడేళ్ల అనుభవంతోపాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. జిమ్ కోచ్‌లకు ఇంటర్మీడియట్ విద్యార్హతతోపాటు 40 ఏళ్లలోపు వయస్సు, ఏదైనా గుర్తింపు పొందిన సంస్థ నుంచి జిమ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలని తెలిపారు. మూడేళ్ల అనుభవంతోపాటు జాతీయ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన సంస్థల నుంచి స్విమ్మింగ్ కోర్సు పూర్తిచేసిన వారికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, ధ్రువీకరణ పత్రాలతో నవంబర్ 7వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు స్వయంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

పటమట(విజయవాడ తూర్పు): కార్తిక మాసం సందర్భంగా ఆటోనగర్ డిపో ఆధ్వర్యంలో పంచారామాలు, త్రిలింగ దర్శిని, అరుణాచలంకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పంచారామాలకు శని, ఆది, సోమవారం బస్సులు నడపుతున్నామని, త్రిలింగ దర్శిని ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పి.యన్.బి.యస్) నుంచి బస్సు బయలుదేరుతుందన్నారు. అరుణాచలంకు బస్సు ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు పి.యన్.బి.ఎస్ బస్టాండ్ నుంచి బయలుదేరుతుందన్నారు. పంచారామాలకు ఒక్కొక్కరికి చార్జి రూ.1100, త్రిలింగ దర్శిని చార్జి రూ.1800, అరుణాచలం చార్జీ రూ.2960 గా నిర్ణయించామన్నారు. యాత్రికులు ఈ సౌకర్యమును వినియోగించుకోవాలని, వివరాలకు డిపో మార్కెటింగ్ సూపర్‌వైజర్ సురేష్ సెల్–7382899266 ను సంప్రదించాలన్నారు.

కోదండరామాలయంలో అన్నసంతర్పణ

కృష్ణలంక(విజయవాడ తూర్పు): రాణిగారితోటలోని కోదండ రామాలయంలో శనివారం నాగులచవితి పర్వదినం సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి శనివారం ఆలయ ఆవరణంలో అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. కమిటీ ప్రెసిడెంట్ కుమ్మర నాగేశ్వరరావు, కోశాధికారి పిండిమర చెన్నయ్య, కమిటీ సభ్యుడు బోగాల రామచంద్రారెడ్డి ఉన్నారు.

ఊర్వశివో రాక్షసివో చిత్రం యూనిట్ సందడి

పటమట(విజయవాడ తూర్పు): ఊర్వశివో రాక్షసివో చిత్రం యువతను ఎంతగానో ఆకట్టుకుంటుందని హీరో అల్లు శిరీష్ తెలిపారు. ఒక వినూత్నమైన ప్రేమ కథతో చిత్రాన్ని దర్శకుడు చాలా చక్కగా తీసాడని పేర్కొన్నారు. అల్లు శిరీష్ హీరోగా, అను ఇమ్మానియేల్ జంటగా నటించిన ఊర్వశివో రాక్షసివో చిత్రం నవంబర్ 4న రిలీజ్ కానున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ సందర్భంగా శనివారం భారతినగర్‌లోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ తమిళ్‌లో సూపర్ హిట్ సాధించిన ప్యార్ ప్రేమ కాదల్ చిత్రాన్ని తెలుగులో ఊర్వశివో రాక్షసివో పేరుతో రీమేక్ చేసినట్లు చెప్పారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ట్రైలర్ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

చిత్రకారుడు 'బొండా'కు నెల్సన్ మండేలా అవార్డు

భవానీపురం(విజయవాడ పశ్చిమ):ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్‌మోహన్‌రావుకు నెల్సన్ మండేలా గ్లోబల్ బ్రిలియన్స్ అవార్డు లభించింది. భవానీపురం హౌసింగ్‌బోర్డ్‌కాలనీకి చెందిన జగన్‌మోహన్‌రావు గిరిజనుల జీవన విధానంపై వందలాది చిత్రాలను గీసి వారి గురించి ప్రపంచానికి తెలియచేస్తున్నందుకుగాను ఈ అవార్డు దక్కింది. ఇంటర్నేషనల్ హ్యూమానిటీ మిషన్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో నీతి అయోగ్, డిజిటల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న ఆయనకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన ఒక కార్యక్రమంలో అవార్డును అందుకోవాల్సిన తాను అనివార్య కారణాల వల్ల వెళ్లలేకపోవడంతో నిర్వాహకులు శనివారం పోస్ట్‌లో పంపించినట్లు డాక్టర్ జగన్‌మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సామాజిక అంశాలపై సుమారు 1000కుపైగా చిత్రాలను గీసిన తనకు వందకు పైగా జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక నెల్సన్ మండేలా గ్లోబల్ బ్రిలియన్స్ అవార్డు కూడా దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి పూజలు



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర భక్తుల పూజలు



రాజ్‌భవన్ సమీపంలోని పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



నాగేంద్రస్వామికి పూజలు చేస్తున్న భక్తులు



సిద్ధార్థ కళాశాల మైదానంలో ఉన్న పుట్ట దగ్గర భక్తుల పూజలు



నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో నాగేంద్రునికి పూజలు చేస్తున్న భక్తులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):నాగుల చవితి సందర్భంగా శనివారం శివగిరిపై ఉన్న నాగదేవత, ఏడు అడుగుల నాగపుట్ట దగ్గర భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు శివలింగానికి, పుట్ట దగ్గర పూజలు చేశారు. సిద్ధార్థ కళాశాల మైదానంలో ఉన్న పుట్ట దగ్గర భక్తులు పూజలు చేసి పాలు పోసి టపాసులు కాల్చారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉన్న పుట్ట దగ్గర భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు. విశాలాంధ్ర రోడ్డులోని శాతవాహన కళాశాల మైదానంలో ఉన్న పుట్ట దగ్గర కూడా భక్తులు పూజలు నిర్వహించారు. రాజ్‌భవన్ సమీపంలోని నాగేంద్రస్వామి పుట్ట వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి పాలు పోశారు.

కృష్ణలంక(విజయవాడ తూర్పు): కృష్ణలంక, రాణిగారితోట ప్రాంతాల్లో శనివారం నాగులచవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాలు, పుట్టల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని నాగేంద్రునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాణిగారితోటలో ఆర్‌సీఎం స్కూల్ ఎదురురోడ్డులోని నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఉన్న పుట్టకు, వారధి సమీపంలో కరకట్టపై వేంచేసి ఉన్న మహాశక్తి అమ్మవారి దేవస్థానం ఆవరణంలో ఉన్న పుట్టకు భక్తులు పసుపు, కుంకుమ, పండ్లు, గుడ్లు వేసి పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి మధు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

స్ట్రోక్‌పై అవగాహనకు వాక్‌థాన్



స్ట్రోక్‌పై అవగాహన ర్యాలీలో డాక్టర్ రమేష్‌బాబు, ఇతర వైద్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): వరల్డ్ స్ట్రోక్ డేను పురస్కరించుకుని పక్షవాతం రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వస్తే వెంటనే గోల్డెన్ అవర్‌లో చేసే చికిత్సా విధానాలపై అవగాహన కలిగించేందుకు రమేష్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో శనివారం వాక్‌థాన్ నిర్వహించారు. మహాత్మాగాంధీరోడ్డులోని బ్రాంచి నుంచి మెయిన్ బ్రాంచి వరకూ నిర్వహించిన వాక్‌థాన్‌లో వివిధ కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రమేష్ హాస్పటల్ న్యూరాలజిస్టులు డాక్టర్ శానంపూడి బాలకృష్ణ, డాక్టర్ లక్ష్మీ అనూష మాట్లాడుతూ పక్షవాతం ప్రపంచ వ్యాప్తంగా రెండో మృత్యుకారణంగా ఉందన్నారు. అంతేకాక శాశ్వత అంగవైకల్యానికి కూడా గురవుతున్నారని తెలిపారు. ప్రతి నిమిషానికి ముగ్గురు భారతీయులు పక్షవాతం ప్రమాదానికి లోనవుతున్నట్లు చెప్పారు. అనంతరం ఆస్పత్రి ఎండీ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ పక్షవాతాన్ని గుర్తించడంలో కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. లక్షణాలను గుర్తించి గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రిలో చేరాలని సూచించారు. ఎంఎస్ రామ్మోహనరావు, ఎంసీ దాస్, డాక్టర్ పావులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తి కళాకారులను ప్రోత్సహించాలి



క్రాఫ్ట్ బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):చేతివృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎస్‌వీఆర్ ఈవెంట్స్ అధినేత గరిమెళ్ళ జానకిరామయ్య అన్నారు. నిమ్మతోట సెంటర్‌లోని మైదానంలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ బజార్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతివృత్తి కళాకారులను ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చేనేత వస్త్ర, చేతివృత్తులు, ఆకృత్తులు, కొండపల్లి బొమ్మలు, కలంకారీ బెడ్‌షీట్స్, డోర్ కటెన్స్, జ్యూయలరీ, హైదరాబాద్ బ్యాంగిల్స్, టాయ్స్, కీచైయిన్స్, వరంగల్ టవల్స్, ఖాదీ షర్ట్స్, ఖాదీ టాప్స్, లెదర్ బ్యాగ్స్, జ్యూట్‌బ్యాగ్స్, హ్యాండులూమ్ శారీస్, డ్రైఫ్రూట్స్‌తో పాటుగా మట్టి గాజులను బజార్‌లో అందుబాటులో ఉంచామని జానకిరామయ్య చెప్పారు. దేశంలోని ఢిల్లీ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న అన్ని రాష్ట్రాలకు చెందిన చేతివృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులను ఈ ప్రదర్శనలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. బజార్‌లో మొత్తం 70 స్టాల్స్ ఉన్నాయన్నారు.

రెడ్ క్రాస్ సేవలలో భాగస్వామ్యం కావడం అభినందనీయం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



రెడ్ క్రాస్ నిమిత్తం కలెక్టర్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఉద్యోగులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు వంటి ఆపద సమయాలలో ప్రజలకు సేవలందించడంలో ముందున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి సహకారం అందిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా పంచాయతీ అధికారులు, ఉద్యోగులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి సహకారం అందించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపు మేరకు డ్వామా, జిల్లా పంచాయతీ అధికారులు, సిబ్బంది కలిసి రూ.1.20 లక్షల ఆర్థిక సహాయాన్ని శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఢిల్లీరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు వంటి ఆపద సమయాలలో ప్రజలకు విశేషమైన సేవలందిస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున కొంత మేర ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. నీటి యాజమాన్య సంస్థ ఉద్యోగులు, సిబ్బంది రూ.60 వేలు, జిల్లా పంచాయతీ ఉద్యోగులు రూ.60 వేలు కలిపి మొత్తం రూ.1.20 లక్షలు డ్వామా పీడీ జె.సునీత ద్వారా అందజేశారని తెలిపారు. సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.పద్మ, ఏపీవో వి.వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రామాంజనేయులు ఉన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న కంచికచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. అనంత్ డైమండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హోమియో శిబిరంలో డాక్టర్ తమ్మినేని రాజ్యలక్ష్మి, డాక్టర్ బిల్లా పూర్ణచంద్రరావు, డాక్టర్ కోనా వీర బ్రహ్మం పాల్గొని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. న్యూట్రీషియన్ ఫుడ్, హార్మోన్స్ అసమతుల్యతపై విద్యార్థినులకు అవగాహన కలిగించారు. అనంత్ డైమండ్స్ అధినేత భానుప్రకాష్ మాట్లాడుతూ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియో వైద్య శిబిరం విజయవాడలో ప్రతి వారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వి.నీరజ, అధ్యాపకురాలు కె.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నలంద ఫ్యాషన్ ఐకాన్ అదుర్స్



లబ్బీపేట(విజయవాడతూర్పు):కో కరిక్యులర్ యాక్టివిటీస్‌లో భాగంగా బెంజిసర్కిల్ సమీపంలోని నలంద విద్యానికేతన్‌లో శనవారం నిర్వహించిన ఫ్యాషన్ ఐకాన్, సంగీత పోటీలు ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ, ఆధునిక దుస్తులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. హెడ్‌మిస్ట్రెస్ సీహెచ్ ఉషారాణి తదితరులున్నారు.

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా 90 శాతం పెయ్యదూడలు

మధురానగర్(విజయవాడ సెంట్రల్): లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించటం ద్వారా 90 శాతం పెయ్యదూడలు పుట్టి రైతులకు పశుపోషణ మరింత లాభసాటిగా మారుతుందని ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ముత్యాలంపాడులోని పశుసంవర్థక శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం లింగ నిర్ధారిత వీర్యంపై పశువైద్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలుజాతి లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించటం వల్ల పెయ్యదూడలను ఎక్కువ ఉత్పత్తి చేసి తద్వారా పాల దిగుబడి పెంపొందించుకోవచ్చన్నారు. వీర్య నాళికలను రెండు పర్యాయాలు రాయితీపై అందిస్తున్నామన్నారు.

వైఎస్సార్ పురస్కారాల కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలన



బెంజిసర్కిల్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడ తూర్పు): నవంబర్ ఒకటో తేదీన నిర్వహించే వైఎస్సార్ పురస్కారాలకు వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఏ కన్వెన్షన్ సెంటర్‌ను, వారధి నుంచి కన్వెన్షన్ సెంటర్ వరకు రోడ్ల మార్గాలను శనివారం ఆయన పరిశీలించారు. వైఎస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్, వైఎస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఆకర్షణీయమైన మొక్కలు ఏర్పాటు చేసి గ్రీనరీ అభివృద్ధి చేయాలని ఉద్యానవన అధికారులకు చెప్పారు. బెంజి సర్కిల్ వద్ద ప్రధాన, అంతర్గత రోడ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, సైడ్ డ్రెయిన్స్‌లో మురుగునీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించాలని అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. డెప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు వి.చంద్రశేఖర్, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏడీహెచ్ శ్రీనివాసు, నేషనల్ హైవే మేనేజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు



ఘాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడ తూర్పు): కార్తికమాసం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న దుర్గామల్లేశ్వర్ల స్వామివార్ల దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ అధికారులను ఆదేశించారు. భవానిఘాట్, దుర్గ ఘాట్, పున్నమి ఘాట్ తదితర ప్రాంతాల్లో శనివారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో ఉంచిన వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఘాట్లలో మెరుగైన పారిశుద్ధ్యం ఉండాలని తెలిపారు. ఘాట్లు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఘాట్‌ల వద్ద భక్తులను నది లోపలకి వెళ్లకుండా ఇనుప మెస్‌లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఘాట్‌ల వద్ద నిరంతరం సిబ్బంది విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, భక్తులు వ్యర్థాలు, దుస్తులు నదిలో పడేయకుండా ఘాట్ ఇన్‌చార్జిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీసుల త్యాగాలు మరువలేనివి

సీఐ ఎం.వి.దుర్గారావు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, సీఐ దుర్గారావు

కృష్ణలంక(విజయవాడ తూర్పు):పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని కృష్ణలంక సీఐ ఎం.వి.దుర్గారావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం కృష్ణలంకలోని పలు వీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన పోలీసింగ్ సాధ్యమన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ పనితీరు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమించే పోలీసులే రియల్ హీరోలని కొనియాడారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్ఐ మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ 4ఎ ఎన్‌రోల్‌మెంట్ కేడెట్స్ ఎంపికలు



ఎన్‌సీసీకి ఎంపికైన కేడెట్స్‌లో కమాండెంట్ నవీన్ కుమార్ రాయ్, ప్రిన్సిపాల్ అనురాధ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఎన్‌రోల్‌మెంట్ ఆఫ్ ఎన్‌సీసీ కేడెట్స్ 2022–23కు ఎంపికలు శనివారం నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. 4(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌కుమార్ రాయ్ పాల్గొన్నారు. ఎన్‌రోల్‌మెంట్‌కు 60 మంది విద్యార్థినులు పాల్గొనగా, 30 మందిని బెస్ట్ క్యాడెట్స్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ ఎన్‌సీసీ ఉపయోగం, ప్రాధాన్యత, క్యాంప్‌ల గురించి వివరించారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ అందరూ క్రమశిక్షణతో ఉండాలని, క్యాంప్‌కు ప్రతి క్యాడెట్ తప్పకుండా హాజరు కావాలని, రిపబ్లిక్ డే పేరేడ్, టీయస్‌సీ క్యాంప్‌కు వెళ్లాలని సూచించారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ దేశ, సంక్షేమ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ప్రిన్సిపాల్ ఎం.అనురాధ, పిఐ స్టాఫ్ మనోహర్‌రెడ్డి, ఎ.జయపాల్‌రెడ్డి, ఎస్‌కే రఫీయాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశాఖ శారదా పీఠాధిపతి జన్మదిన వేడుకలు



సాయిబాబా మందిరం ఆవరణలో రక్తదాన శిబిరంలో పూనూరు గౌతమ్ రెడ్డి

మధురానగర్(విజయవాడ సెంట్రల్): రక్తదానంతో మరొకరికి ప్రాణదానం జరుగుతుందని, రక్తదానం చేయటం అలవాటుగా చేసుకోవాలని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్, బాబా మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ముత్యాలంపాడు శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో శనివారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి జన్మదిన వేడుకలు జరిగాయి. వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి జన్మదినం పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. డెప్యూటీ మేయర్ శ్రీ అవుతు శైలజ రెడ్డి మాట్లాడుతూ తోటివారికి సాయం చేయటం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్ఆర్ఐ కళాశాల విద్యార్థులు, బాబా భక్తులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, వీర్ల వరలక్ష్మి, కమ్మిలి రత్నకుమార్, బల్లం కిషోర్, శ్రీహరి, గుడ్డేటి అనిల్, సామంతపూడి చిన్నా, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై సహస్ర లింగార్చన సేవ

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ):కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై శనివారం స్వామి వారికి సహస్ర లింగార్చన సేవ చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని నటరాజ స్వామి వారి ఆలయ కళావేదిక వద్ద ఆలయ అర్చకులు శివలింగాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. తొలుత పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం పసుపు, కుంకుమ, విభూదితో అలంకరించారు. సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దర్శనం కల్పించారు.







రీ సైక్లింగ్‌కు చెట్ల కొమ్మలు

విజయవాడలోని కాల్వ గట్ల వెంబడి ఎండిపోయిన చెట్ల కొమ్మలను రీసైక్లింగ్‌కు వినియోగిస్తున్నారు. రాజస్థాన్ నుంచి తెప్పించిన ఉడ్ కట్టర్ ద్వారా ఆ కొమ్మలను మిషన్‌లో వేసి పొడిగా చేస్తారు. ఆ తర్వాత ఆ పొడిని ట్రాక్టర్ల ద్వారా సింగ్ నగర్ డంపింగ్ యార్డులో నిల్వ చేస్తారు. అక్కడి నుంచి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎరువులు, కాగితం తయారీ, కరెంటు ఉత్పత్తి చేసేందుకు గానూ ఆయా ఫ్యాక్టరీలకు తరలిస్తారు. సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

హైదరాబాద్ ఎఫ్‌సీ 'హ్యాట్రిక్'

ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. ఫలితంగా 10 పాయింట్లతో అగ్ర స్థానానికి చేరుకుంది. శనివారం సొంత మైదానం జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 1-0 గోల్ తేడాతో గోవా ఎఫ్‌సీని ఓడించింది. హైదరాబాద్ తరఫున ఏకైక గోల్‌ను సివెరియో 11వ నిమిషంలో నమోదు చేశాడు. తొలి మ్యాచ్‌ను 'డ్రా'గా ముగించిన హైదరాబాద్ తర్వాత మూడు మ్యాచ్‌లలో గెలిచింది.



స్వర్ణం నెగ్గిన అనూష

జాతీయ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి మల్లాల అనూష స్వర్ణ పతకాన్ని సాధించింది. బిలాస్‌పూర్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో శనివారం జరిగిన మహిళల ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో అనూష 12.79 మీటర్ల దూరం దూకి విజేతగా నిలిచింది.

'పెర్త్'లో పైచేయి ఎవరిదో?


రోహిత్

- నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మ్యాచ్
- జోరు మీదున్న టీమిండియా
- పేస్ బౌలింగ్‌ను నమ్ముకున్న సఫారీలు
- సాయంత్రం గం.4:30 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

ప్రపంచకప్‌లో పాకిస్తాన్ ఆట కట్టించేశాం... ఆపై చిన్న జట్టయిన నెదర్లాండ్స్‌ను ఓడించేశాం... లీగ్ దశలో చివరి రెండు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, జింబాబ్వేలతోనే కాబట్టి బెంగ పడాల్సిందేమీ లేదు... అటు రెండు మ్యాచ్‌లు, ఇటు రెండు మ్యాచ్‌ల మధ్య మరో కీలక సమరానికి భారత్ సన్నద్ధమైంది. పటిష్ట జట్టయిన దక్షిణాఫ్రికా మనకు సవాల్ విసురుతోంది. టి20 ప్రపంచకప్‌లో రికార్డు, ఇరు జట్ల మధ్య ఇటీవలి సిరీస్, తాజా ఫామ్... ఎలా చూసినా భారత్‌దే పైచేయిగా కనిపిస్తున్నా, అనుకూల పిచ్‌పై సఫారీ పేస్ బౌలింగ్ బలగం చెలరేగితే గెలుపు అంత సులువు కాబోదు. గత మ్యాచ్‌లో భారీ విజయం సాధించిన దక్షిణాఫ్రికా కూడా పాకిస్తాన్‌తో 'నాకౌట్' సమస్య రాకుండా ఇక్కడ గెలిచి తమ సెమీఫైనల్ అవకాశాలు మెరుగు పర్చుకోవాలని పట్టుదలగా ఉంది.

పెర్త్: టి20 ప్రపంచకప్‌లో గత ఆదివారం భారత అభిమానులకు ఎప్పటికీ మరచిపోలేని జ్ఞాపకాన్ని అందిస్తే... ఇప్పుడు మరో ఆదివారం సాయంత్రం అందరికీ అదే స్థాయి వినోదం అందించేందుకు వచ్చేసింది. గ్రూప్-2లో భాగంగా నేడు జరిగే మూడో 'సూపర్ 12' మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. భారత్ గెలిస్తే సెమీఫైనల్ బెర్త్‌ను దాదాపుగా ఖరారు చేసుకోవడంతోపాటు గ్రూప్‌లో టాపర్‌గా నిలిచే అవకాశం కూడా ఉంది.

అదే జట్టుతో...

భారత జట్టు ప్రదర్శన చూస్తే తుది జట్టులో మార్పులకు ఎలాంటి అవకాశం కనిపించడం లేదు. కేఎల్ రాహుల్ మినహా ప్రతీ ఆటగాడు తమదైన రీతిలో గత రెండు విజయాల్లో తగిన పాత్ర పోషించారు. దాంతో రాహుల్ స్థానంలో ఓపెనర్‌గా పంత్ ఆడవచ్చని వినిపించింది. అయితే బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ అలాంటిదేమీ లేదని స్పష్టం చేసేశాడు. పంత్ ఎడంచేతి వాటం అదనపు ప్రయోజనమే అయినా, రాహుల్‌కు మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇస్తోంది. ఈ మ్యాచ్‌లో అసలు సవాల్ భారత టాపార్డర్‌కు ఎదురు కానుంది. 140-150 కిలోమీటర్ల వేగంతో పాటు బంతిని స్వింగ్ చేస్తున్న రబడ, నోర్జేలను సమర్థంగా ఎదుర్కోవడంపైనే గెలుపు అవకాశాలు ఆధారపడి ఉన్నాయంటే తప్పు లేదు. బౌన్సీ పిచ్‌పై ఆరంభంలోనే కోహ్లి, రోహిత్, సూర్యకుమార్ ఎదురు దాడి చేస్తారా లేక సగం ఇన్నింగ్స్ వరకు జాగ్రత్తగా నిలబడి ఆపై దూకుడు ప్రదర్శిస్తారా అనేది ఆసక్తికరం. మన బౌలర్లలో షమీ మంచి వేగంతో పాటు బౌన్స్ రాబట్టగలడు. భువనేశ్వర్, అర్ష్‌దీప్‌ల వేగం ఎంత వరకు ఇక్కడ పనికొస్తుందో చూడాలి. ప్రత్యర్థి జట్టులోని ముగ్గురు ప్రధాన బ్యాటర్లు ఎడంచేతి వాటం కావడంతో అక్షర్ పటేల్‌కు బదులు చహల్‌ను ఆడించే అవకాశం ఉన్నా... అక్షర్ ఎడంచేతి వాటం బ్యాటింగ్ జట్టుకు కీలకమే.



బవుమా మినహా...

దక్షిణాఫ్రికా ప్రధాన బ్యాటర్లంతా దూకుడుగా ఆడగల సమర్థులే. అంతర్జాతీయ టి20ల్లో వరుసగా రెండు సెంచరీలు చేసిన రెండో ఆటగాడైన రిలీ రోసో సమరోత్సాహంతో ఉన్నాడు. భారత్‌తో ఇండోర్‌లో జరిగిన చివరి టి20లోనే అతను శతకం బాదాడు. డికాక్, మిల్లర్ రూపంలో ఇద్దరు మెరుపు బ్యాటర్లు ఉండగా, మార్క్‌రమ్ మిడిలార్డర్‌లో జట్టుకు వెన్నెముక. యువ ఆటగాడు స్టబ్స్ సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నాడు. అయితే వరుసగా విఫలమవుతున్నా, కెప్టెన్ బవుమా విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. పిచ్‌ను బట్టి చూస్తే స్పిన్నర్ షమ్సీని తప్పించి రబడ, నోర్జేకు తోడుగా మూడో పేసర్‌గా ఇన్‌గిడి లేదా జాన్సెన్‌లలో ఒకరు జట్టులోకి రావడం ఖాయం.

పిచ్, వాతావరణం

పేస్, బౌన్స్, ఆరంభంలో స్వింగ్... ఇలా పేసర్లకు అన్ని రకాలుగా అనుకూలమైన పిచ్. ఇరు జట్ల బౌలర్లు దీనిని ఎలా వాడుకుంటారనేది కీలకం. శనివారం పెర్త్‌లో వర్షం కురిసినా, మ్యాచ్ రోజు ఇబ్బంది ఉండకపోవచ్చు.

5 ఇరు జట్ల మధ్య వరల్డ్‌కప్‌లో 5 మ్యాచ్‌లు జరగ్గా, భారత్ 4 గెలిచి, 1 ఓడింది.

టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

గ్రూప్-1

జట్టు	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర
న్యూజిలాండ్	3	2	0	1	5	3.850
ఇంగ్లండ్	3	1	1	1	3	0.239
ఐర్లాండ్	3	1	1	1	3	-1.169
ఆస్ట్రేలియా	3	1	1	1	3	-1.555
శ్రీలంక	3	1	2	0	2	-0.890
అఫ్గానిస్తాన్	3	0	1	2	2	-0.620

గ్రూప్-2

జట్టు	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర
భారత్	2	2	0	0	4	1.425
దక్షిణాఫ్రికా	2	1	0	1	3	5.200
జింబాబ్వే	2	1	0	1	3	0.050
బంగ్లాదేశ్	2	1	1	0	2	-2.375
పాకిస్తాన్	2	0	2	0	0	-0.050
నెదర్లాండ్స్	2	0	2	0	0	-1.625

నోట్: మ్యా-మ్యాచ్‌లు, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు, పా-పాయింట్లు, నె.ర-నెట్ రన్‌రేట్

టి20 ప్రపంచకప్‌లో నేడు

బంగ్లాదేశ్ × జింబాబ్వే (ఉ.గం. 8:30 నుంచి)
పాకిస్తాన్ × నెదర్లాండ్స్ (మ.గం. 12:30 నుంచి)
భారత్ × దక్షిణాఫ్రికా (సా.గం. 4:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

'ఫిలిప్స్' పవర్

- కివీస్ బ్యాటర్ మెరుపు సెంచరీ
- 65 పరుగులతో శ్రీలంక ఓటమి



సిడ్నీ: శ్రీలంక అద్భుత బౌలింగ్‌తో 4 ఓవర్లలో 15 పరుగులకే 3 న్యూజిలాండ్ వికెట్లను పడగొట్టింది. ఏడో ఓవర్లో నిసాంక ఒక సునాయాస క్యాచ్ పట్టి ఉంటే కివీస్ స్కోరు 29/4 అయ్యేది! కానీ ఆ వదిలేసిన క్యాచ్‌కు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 12 పరుగుల వద్ద అదృష్టం కలిసొచ్చిన గ్లెన్ ఫిలిప్స్ ఆ తర్వాత దూకుడు ప్రదర్శించాడు. 45 పరుగుల వద్ద అతనిదే మరో క్యాచ్ షనక వదిలేయడంతో అతను సెంచరీ వరకు దూసుకుపోయాడు. ఈ ప్రదర్శన కారణంగానే చివరకు గ్రూప్-1 కీలక పోరులో న్యూజిలాండ్ చేతిలో 65 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తయింది. తాజా ఫలితంతో కివీస్ గ్రూప్‌లో టాపర్‌గా నిలిచే అవకాశాలు మరింత మెరుగవగా, లంక సెమీస్ చేరడం చాలా కష్టంగా మారింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. అలెన్ (1), కాన్వే (1), విలియమ్సన్ (8) విఫలమయ్యారు. ఈ దశలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' గ్లెన్ ఫిలిప్స్ (64 బంతుల్లో 104; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) లంక బౌలర్లపై విరుచుకు పడ్డాడు. 39 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన అతనికి శతకం చేరేందుకు మరో 22 బంతులు సరిపోయాయి. మిచెల్ (22)తో కలిసి నాలుగో వికెట్‌కు ఫిలిప్స్ 64 బంతుల్లోనే 84 పరుగులు జోడించాడు. ఫిలిప్స్‌కు టి20ల్లో ఇది రెండో సెంచరీ. అనంతరం శ్రీలంక 19.2 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. 10 ఓవర్లు ముగిసేసరికి 58 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన లంక ఆ తర్వాత చేయడానికేమీ లేకపోయింది. రాజపక్స (22 బంతుల్లో 34; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), షనక (32 బంతుల్లో 35; 4 ఫోర్లు, 1 సిక్స్) కొద్దిగా పోరాడగలిగారు. ట్రెంట్ బౌల్ట్ (4/13) తన కెరీర్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలతో లంకను దెబ్బ తీయగా... ఇష్ సోధి (2/21), సాన్‌ట్నర్ (2/21) కూడా రాణించారు.

ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-18, 21-14తో చోయ్ సోల్ గ్యు-కిమ్ వన్ హో (దక్షిణ కొరియా) జోడీపై నెగ్గింది. ఈ ఏడాది వరల్డ్ టూర్ టోర్నీలో సాత్విక్ జోడీ ఫైనల్ చేరడం ఇది రెండోసారి. జనవరిలో ఇండియా ఓపెన్‌లో ఈ జోడీ టైటిల్ సాధించింది. బెన్ లేన్-సీన్ విండీ (ఇంగ్లండ్); లు చింగ్ యావో-యాంగ్ పో హాన్ (చైనీస్ తైపీ) జోడీల మధ్య రెండో సెమీఫైనల్ విజేతతో నేడు జరిగే ఫైనల్లో సాత్విక్-చిరాగ్ తలపడతారు.

చరిత్రకు చేరువలో శంకర్



సాంటిండర్ (స్పెయిన్): మూడు దశాబ్దాల ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ చరిత్రలో అండర్-19 పురుషుల సింగిల్స్ టైటిల్ నెగ్గిన తొలి భారతీయ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించేందుకు తమిళనాడు టీనేజర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ విజయం దూరంలో నిలిచాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో 18 ఏళ్ల శంకర్ 21-13, 21-15తో పనితచాపోన్ తీరారతసకుల్ (థాయ్‌లాండ్)పై గెలుపొందాడు. నేడు జరిగే ఫైనల్లో కువో కువాన్ లిన్ (చైనీస్ తైపీ)తో శంకర్ తలపడతాడు. ఫైనల్ చేరే క్రమంలో ఐదు మ్యాచ్‌ల్లో గెలిచిన శంకర్ తన ప్రత్యర్థులకు కేవలం ఒక గేమ్ మాత్రమే కోల్పోయాడు.

విజేత భారత్

కౌలాలంపూర్: సుల్తాన్ ఆఫ్ జొహోర్ కప్ జూనియర్ హాకీ టోర్నీలో భారత జట్టు మూడో సారి చాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో భారత్ 'షూటౌట్'లో 5-4తో ఆస్ట్రేలియాపై నెగ్గి 2014 తర్వాత ఈ టోర్నీలో మళ్లీ టైటిల్ సొంతం చేసుకుంది. టైటిల్ నెగ్గిన భారత జట్టులోని సభ్యులకు రూ. 2 లక్షల చొప్పున హాకీ ఇండియా నజరానా ప్రకటించింది.

విదేశీ ప్రయాణానికి గిరాకీ

గడిచిన ఆరు నెలల్లో రాష్ట్రం నుంచి వెళ్లిన వారు 50,710 మంది



- పెరుగుతున్న డిమాండ్‌తో సర్వీసులను పెంచుతున్న ఎయిర్‌లైన్స్ సంస్థలు
- గతంలో ప్రభుత్వ ఆర్థిక సాయంతో సింగపూర్‌కు సర్వీసులు
- ఇప్పుడు ఎలాంటి సాయం లేకుండానే షార్జా, మస్కట్, కువైట్‌కు విమానాలు
- ఇదే సమయంలో దేశీయ విమానాలకూ పెరిగిన డిమాండ్
- గత ఏడాదితో పోలిస్తే 91 శాతం పెరిగిన ప్రయాణీకుల సంఖ్య
- గడిచిన ఆర్నెల్లలో ఆరు విమానాశ్రయాల నుంచి 22 లక్షల మంది ప్రయాణం

సాక్షి, అమరావతి: రాష్ట్రం నుంచి విదేశీ ప్రయాణానికి డిమాండ్ బాగా పెరుగుతోంది. కోవిడ్ సంక్షోభం తగ్గుముఖం పట్టడం.. వివిధ దేశాలు పర్యాటకులను ఆకర్షించడానికి ప్యాకేజీలను ప్రకటిస్తుండటంతో ప్రయాణీకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆర్నెల్ల కాలంలో విజయవాడ, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయాల నుంచి 50,710 మంది ప్రయాణించారు. 2021-22 ఆరు నెలల కాలంలో ప్రయాణించిన 12,930 మందితో పోలిస్తే విదేశీ ప్రయాణీకుల సంఖ్యలో 292 శాతం వృద్ధి నమోదైందని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) గణాంకాలు వెల్లడించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆర్నెల్ల కాలంలో ఈ రెండు విమానాశ్రయాల నుంచి 411 విమాన సర్వీసులు నడవగా అంతకుముందు ఏడాది కేవలం 139 సర్వీసులు మాత్రమే నడిచాయి. రాష్ట్రంనుంచి ఇలా విదేశీ ప్రయాణాలకు డిమాండ్ పెరుగుతుండటంతో సర్వీసుల సంఖ్య పెంచడానికి ఎయిర్‌లైన్స్ సంస్థలూ ముందుకొస్తున్నాయి.

గతంలో ప్రభుత్వ నిధులతో సింగపూర్‌కు సర్వీసులు

టీడీపీ హయాంలో ప్రభుత్వ నిధులతో డిమాండ్ అంతగాలేని సింగపూర్‌కు వారానికి రెండు సర్వీసులు నడిపించే వారని.. కానీ ఇప్పుడు కోస్తా జిల్లా ప్రజలు అత్యధిక మందికి ఉపయోగపడే యూఏఈ దేశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సాయం లేకుండానే నాలుగు అంతర్జాతీయ విమాన సర్వీసులు నడిపిస్తుండటంపై ప్రయాణీకులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ప్రస్తుతం స్కూట్ ఎయిర్‌లైన్స్ సింగపూర్‌కు వారానికి ఐదు సర్వీసులను నడుపుతున్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. గతంలో శ్రీలంకకు సర్వీసు ఉన్నా ఇప్పుడు అక్కడ ఆర్థికమాంద్యం నెలకొనడంతో ఆగిపోయినట్లు తెలిపారు.

కోవిడ్ ముందున్న పరిస్థితికంటే మెరుగు

మరోవైపు.. రాష్ట్రంలో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణీకుల సంఖ్య కోవిడ్ ముందున్న పరిస్థితి కంటే మెరుగైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం మొదటి ఆర్నెల్ల కాలంతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య కాలంలో ప్రయాణీకుల సంఖ్యలో 90.93 శాతం వృద్ధి నమోదైంది. 2021-22లో రాష్ట్రంలోని ఆరు విమానాశ్రయాల నుంచి 11,91,326 మంది ప్రయాణిస్తే ఈ ఏడాది ఆర్నెల్ల కాలంలో ఏకంగా 22,74,641 మంది ప్రయాణించారు. రానున్న కాలంలో సర్వీసుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రయాణీకుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు విమాన ప్రయాణీకుల సంఖ్య..

విమానాశ్రయం	2022-23	2021-22
విశాఖపట్నం	11,52,052	6,01,897
విజయవాడ	4,75,583	2,36,263
తిరుపతి	4,54,640	2,14,400
రాజమండ్రి	1,37,887	1,14,178
కడప	32,419	10,364
కర్నూలు	22,060	14,224
మొత్తం	22,74,641	11,91,326

రేపటి నుంచి షార్జా సర్వీసు

ఇక విజయవాడ నుంచి ప్రస్తుతం మస్కట్‌కు నేరుగా విమాన సర్వీసు ఉండగా తాజాగా సోమవారం నుంచి షార్జాకు మరో సర్వీసు నడపడానికి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ముందుకొచ్చింది. వారానికి రెండుసార్లు విజయవాడ-షార్జా సర్వీసు నడుస్తుందని విజయవాడ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా వారానికి ఒకసారి మస్కట్‌కు సర్వీసు నడుపుతుండగా ఇప్పుడు షార్జా రెండు సర్వీసులతో కలిపి వారానికి మూడు సర్వీసులు నడవనున్నాయన్నారు. దీనికి అదనంగా ప్రతీ బుధవారం కువైట్ నుంచి విజయవాడకు మరో ఎరైవల్ సర్వీసు ఉందన్నారు.

● తెలంగాణ

'ఎమ్మెల్యేలకు ఎర' నిందితులకు రిమాండ్

సాక్షి, హైదరాబాద్: 'ఎమ్మెల్యేలకు ఎర' కేసులో పోలీసుల ఎదుట లొంగి పోవాల్సిందిగా ఈ కేసులో ముగ్గురు నిందితులు రామచంద్రభారతి అలియాస్ సతీష్ శర్మ (ఏ-1), నందకుమార్ (ఏ-2), సింహయాజీ స్వామి (ఏ-3)లను హైకోర్టు ఆదేశించింది. ఒకవేళ వారు లొంగిపోని పక్షంలో పోలీసులు అరెస్టు చేయవచ్చని తెలిపింది. ఈ నెల 27వ తేదీన ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను శనివారం కొట్టేసింది. ఈ నేపథ్యంలో సాయంత్రం సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్‌ఓటీ) పోలీసులు ముగ్గుర్నీ అరెస్టు చేశారు. సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టు జడ్జి ఇంటిలో హాజరు పరిచారు. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

హైకోర్టు విచారణ

ఈనెల 26న రాత్రి మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని ఫామ్‌హౌస్‌పై ఆకస్మిక దాడులు చేసిన పోలీసులు రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజీలను అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ న్యాయ స్థానంలో హాజరు పరిచారు. అయితే భౌతికంగా నగదు పట్టుబడకపోవటంతో పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టును జడ్జి తిరస్కరించిన సంగతి తెలిసిందే. దీంతో ఏసీబీ కోర్టు జడ్జి ఉత్తర్వులను సవాల్ చేస్తూ సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై జస్టిస్ సీహెచ్ సుమలత విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. 'ఎమ్మెల్యేలకు ఎర కేసులో పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే నిందితుల రిమాండ్ అవసరం. అన్ని ఆధారాలతో పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల ముగ్గురి వెనుక ఉన్న కీలక పెద్దలు ఎవరో నిగ్గు తేల్చాల్సి ఉంది. దీంతో నిందితులను రిమాండ్‌కు పంపేలా కింది కోర్టుకు ఉత్తర్వులు జారీ చేయాలి' అని నివేదించారు. నిందితుల తరఫున న్యాయమూర్తి ఇమ్మనేని రామారావు వాదనలు వినిపిస్తూ.. 'ఘటనా స్థలంలో నగదు ఏమీ లభ్యం కాకున్నా, కావాలని కేసులో ఇరికించారు. సీఆర్‌పీసీలోని 41ఏ కింద నోటీసు ఇవ్వకుండా రిమాండ్‌కు పంపడం చట్ట వ్యతిరేకం. ఈ కేసు నమోదు, దర్యాప్తు చేసే అధికారం సివిల్ పోలీసులకు లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. నిందితులను లొంగిపోవాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నందకుమార్ ఇంట్లో అరెస్టు

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో షేక్‌పేటలోని ఆదిత్యా హిల్‌టాప్ అపార్ట్‌మెంట్‌లోని నందకుమార్ ఇంట్లో ముగ్గుర్నీ పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ ఠాణాకు తరలించి, మరోసారి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. న్యాయమూర్తి, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు ఆదేశించారు. కాగా, నవంబర్ 4 తర్వాత కస్టడీ పిటిషన్‌ను సిద్ధం చేస్తామని పోలీసు వర్గాలు తెలిపాయి.

దర్యాప్తుపై యథాతథ స్థితి

సాక్షి, హైదరాబాద్: 'ఎమ్మెల్యేలకు ఎర' కేసులో యథాతథ స్థితి కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసుల దర్యాప్తును నిలిపేస్తూ ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణ వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. 26న పంచనామా జరిపి, సంతకాలు 27న తీసుకోవడం, ముఖ్య సాక్షుల సంతకాలు కూడా 27న తీసుకోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. సీజ్ చేసిన వస్తువుల అంశాలపై కూడా ఎంఆర్‌ఓ (మండల రెవెన్యూ అధికారి) 27న సంతకాలు చేయడం సరికాదంది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నలుగురు టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై నమోదైన కేసులో విచారణను సీబీఐ లేదా సిట్‌తో జరిపించేలా ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి శనివారం విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) రామచందర్‌రావు వాదనలు వినిపిస్తూ.. 'హోం శాఖ జారీ చేసిన జీవో నంబర్ 51 ప్రకారం అసలు ఈ కేసులో బీజేపీకి పిటిషన్ వేసే అర్హతే లేదు. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 2 ప్రకారం ఎమ్మెల్యేలు ప్రభుత్వ ఉద్యోగుల కిందకే వస్తారు. చట్టప్రకారం కోరిన దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని ఓ రాజకీయ పార్టీ విజ్ఞప్తి చేయలేదు' అని నివేదించారు. ఇదే హైకోర్టులో మరో ధర్మాసనం నిందితులను అరెస్టు చేయమని ఆదేశించిందని ఏఏజీ.. న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. ఏసీబీ కోర్టు ఉత్తర్వులను కొట్టివేసిందని చెప్పారు. ఈ దశలో న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి కల్పించుకుని.. క్రైం నంబర్ 455/2022లో తాము కలుగజేసుకోవడం లేదన్నారు.

సీఎం వైఎస్‌ది గోల్డెన్ పీరియడ్: చాడ

హుస్నాబాద్: దివంగత సీఎం వైఎస్సార్ హయాం గోల్డెన్ పీరియడ్ అని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. వైఎస్ కాలంలో తాను సీపీఐ శాసన సభాపక్ష నేతగా ఉన్న సమయంలో అసెంబ్లీలో ప్రజాసమస్యలు చర్చించేందుకు ఎక్కువ అవకాశం కలిగిందన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో శనివారం చాడ రచించిన 'అసెంబ్లీ సాక్షిగా నా పోరాటం.. శాసనసభ ప్రసంగాలు' అనే పుస్తకావిష్కరణ జరిగింది.

ఆర్‌కే సెల్వమణి కారు అద్దాలు ధ్వంసం


ఆర్‌కే సెల్వమణి

తమిళసినిమా: సినీ దర్శకుడు, సినీ దర్శకుల సంఘం, పెప్సీ(దక్షిణభారత సినీ కార్మికుల సంఘం) అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశాడు. ఆర్‌కే సెల్వమణి దంపతులు స్థానిక సాలిగ్రామంలో నివసిస్తున్నారు. శుక్రవారం తన ఇంటి సమీపంలోని కన్నామ్మాళ్ వీధిలోని కార్యాలయానికి సెల్వమణి కారులో వెళ్లారు. అనంతరం ఆయన కారును డ్రైవరు బాలమురుగన్ అబుసాలీ వీధిలో రోడ్డు పక్కన నిలిపి కార్యాలయం వైపు వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత వచ్చి చూస్తే కారు అద్దాలు ధ్వంసమై ఉన్నాయి. దీనిపై స్థానిక విరుగంబాక్కం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ ప్రాంతంలోని సీసీ టీవీ పుటేజీని పరిశీలించగా, ఒక ఆటో డ్రైవర్ కారు అద్దాలను ధ్వంసం చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

సముద్ర మార్గంలో స్వర్ణం స్మగ్లింగ్

- తమిళనాడులో రూ.18 కోట్ల విలువైన 35 కిలోల బంగారం పట్టివేత
- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న చెన్నై డీఆర్‌ఐ


స్వాధీనం చేసుకున్న బంగారం

సాక్షి చెన్నై: సముద్రమార్గంలో తమిళనాడులోకి అక్రమంగా తరలిస్తున్న 35.6 కిలోల విదేశీ బంగారాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్‌ఐ) స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 18.34 కోట్లు ఉంటుందని అధికారుల అంచనా. శ్రీలంక నుంచి సముద్ర మార్గంలో తమిళనాడులోకి విదేశీ బంగారం తరలిస్తున్నట్లు డీఆర్‌ఐకి సమాచారం అందింది. దీంతో ఆ విభాగం చెన్నై బృందం మధురై - రామనాథపురం జాతీయ రహదారిపై ఓ టోల్ ప్లాజా వద్ద నిఘా వేసింది. ఓ కారులో సోదాలు చేయగా.. వేర్వేరుగా ప్యాక్ చేసిన బంగారం బయటపడింది. ఈ బంగారాన్ని డీఆర్‌ఐ స్వాధీనం చేసుకుంది. కారులో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. శ్రీలంక నుంచి సముద్ర మార్గంలో ఈ బంగారాన్ని తరలించినట్లు విచారణలో తేలింది. కాగా నిషిద్ధ వస్తువుల స్మగ్లింగ్‌ను అరికట్టడంలో చెన్నై డీఆర్‌ఐ వర్గాలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు తమిళనాడు తీరం గుండా అక్రమంగా రవాణా చేసిన 105 కిలోల విదేశీ బంగారాన్ని చెన్నై డీఆర్‌ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

రౌడీ రాజ్యాన్ని మారుద్దాం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

సాక్షి, అమరావతి: అక్రమ కేసులు, నిర్బంధాలకు వెరవబోమని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పారు. విశాఖ ఘటనల సందర్భంగా నమోదైన కేసుల్లో నిందితులైన 9 మంది జనసేన నాయకులు, వారి కుటుంబ సభ్యులతో శనివారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ప్రజాస్వామ్య పంథాలో సమిష్టిగా బలమైన పోరాటాల ద్వారా రౌడీ రాజ్యాన్ని మారుద్దామని అన్నారు.

జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ కేసులో అరెస్టులు

సాక్షి, అమరావతి: కాకినాడ, విశాఖ జిల్లాల్లో కార్యకలాపాలు సాగిస్తోన్న జయలక్ష్మి మ్యాచువల్లీ ఎయిడెడ్ మల్టీపర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో జరిగిన ఆర్థిక నేరాల కేసులో సీఐడీ ముగ్గుర్ని అరెస్టుచేసింది. ఈ కేసులో ఏ4 ముద్దాయిగా ఉన్న జయదేవమణి, ఏ1 ముద్దాయి రాయవరపు సీతా రామాంజనేయులు, ఏ2 రాయవరపు బదరీ విశాలాక్షిలను శనివారం అరెస్టుచేశామని పేర్కొంది.

సేవకు మకుటం ప్రతిభకు పట్టం




ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు స్వాగతం పలుకుతున్న వై.ఎస్.భారతీ రెడ్డి

నిస్వార్థంగా సేవ చేసిన వారు కొందరైతే.. తిండిలేని స్థితి నుంచి పదిమంది ఆకలి తీర్చే స్థాయికి ఎదిగిన వారు మరికొందరు... పిన్న వయస్సులోనే ప్రతిభ చూపే వారు కొందరైతే... తమ ప్రతిభ ను సమాజ హితం కోసం, దేశానికి పతకాల పంటను అందించడం కోసం తోడ్పడేవారు ఇంకొందరు. ఎంచుకున్న రంగంలో విశేష కృషి చేసిన వారు మరికొందరు! ఇలాంటి వారిలో ప్రతి ఏటా తమ దృష్టికి వచ్చిన కొందరిని సాక్షి గుర్తించి అభినందిస్తోంది... గౌరవించి సత్కరిస్తోంది. ఇందులో భాగంగా 2021 సంవత్సరానికి సంబంధించి సాక్షి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ హాలులో అక్టోబర్ 21, శుక్రవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దలు, ప్రముఖుల సమక్షంలో కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో పురస్కారాలు అందుకున్న వారి వివరాలు, స్పందనలు.

మరుప్రోలు జస్వంత్ రెడ్డి : (తల్లి వెంకటేశ్వరమ్మ, తండ్రి శ్రీనివాసులురెడ్డి) - స్పెషల్ జ్యూరీ పురస్కారం (మరణానంతరం)



బాపట్లలోని దరివాద కొత్తపాలెం గ్రామానికి చెందిన జశ్వంత్ 18 ఏళ్ల వయసులోనే మద్రాస్ రెజిమెంట్‌లో శిక్షణ పూర్తి చేశాడు. తర్వాత ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా జమ్ముకాశ్మీర్‌కు వెళ్లాడు. 2021 జులై 8న జమ్మూకాశ్మీర్‌లోని సుందర్ బని సెక్టార్లో ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద టెర్రరిస్టులతో తలపడ్డ జశ్వంత్, ఎదురు కాల్పులలో తీవ్రంగా గాయపడి తుది శ్వాస విడిచాడు.

అమ్మా! కంగారు వద్దు... అవే చివరి మాటలు!! మా అబ్బాయి ఎప్పుడు ఫోన్ చేసినా 'అమ్మా! నేను బాగున్నాను. మీరు జాగ్రత్త' అని చెప్పేవాడు. గతేడాది సరిహద్దులో ఎదురు కాల్పులు జరుగుతున్న సమయంలో... జూలై 6న ఫోన్ చేసినప్పుడు కూడా 'ఇక్కడ (జమ్ము) బాగుంది. నా నుంచి ఫోన్ లేకపోయినా మీరేం కంగారు పడకండి. మీరు జాగ్రత్త' అన్నాడు. అవే చివరి మాటలు. ఎనిమిదవ తేదీ ప్రాణాలు వదిలాడు.


జస్వంత్ రెడ్డి (ఫైల్ ఫొటో)

డాక్టర్ డి. పరినాయుడు : జట్టు సంస్థ - ఎక్సలెన్స్ ఇన్ ఫార్మింగ్



ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పిస్తూ పురుగుమందులు లేకుండా వ్యవసాయం ఎలా చేయాలో గిరిజనులకు అవగాహన కల్పిస్తోంది జట్టు సంస్థ. పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో 206 గ్రామాలకు చెందిన దాదాపు పదివేల మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ పాఠాలు నేర్పించడంతోపాటు స్కూల్ టు ఫీల్డ్ స్కూల్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు నాచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది ఈ సంస్థ.

సేద్యానికి సేవ చేశాను: పదహారేళ్లుగా వ్యవసాయ పద్ధతుల్లో ఆచరణీయమైన ప్రయోగాలు చేశాను. అవార్డులు అందుకున్నాను. నాచురల్ ఫార్మింగ్‌కి ప్రచారం బాగానే ఉంది. కానీ రైతులు రావాల్సినంత స్థాయిలో ముందుకు రావడం లేదు. ఇలాంటి గుర్తింపులు, అవార్డులు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయి.

సహదేవయ్య-విక్టోరియా : ఎక్సలెన్స్ ఇన్ సోషల్ డెవలప్‌మెంట్ - నవజీవన్ సంస్థ, నెల్లూరు



ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్రంగా అణగారిన వర్గాలకు అండగా నిలవడం కోసం 1996లో ఏర్పడిన ఈ సంస్థ అణచివేతకు గురైన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు కృషి చేస్తోంది. సాధికారత, స్వయంసమృద్ధి, సహజ వనరుల సంరక్షణ, సమాన అవకాశాలు, రక్షిత మంచినీరు, బాలల హక్కులు, ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోంది. నిరుపేదలు, నిస్సహాయుల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేస్తోంది.

ప్రచారం లేకుండా పని చేశాం: ప్రచారం చేసుకోకుండా మా పని మేము చేసుకుంటూ ఉన్న సమయంలో సాక్షి మా సేవలను గుర్తించడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి అవార్డులు ప్రోత్సాహాన్నిస్తాయి. మరింత ఉత్సాహంగా పని చేయడానికి దోహదం చేస్తాయి.

బొల్లంపల్లి ఇంద్రసేన్ రెడ్డి: ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్



బొల్లంపల్లి ఇంద్రసేన్‌రెడ్డి వాతావరణంలోకి విడుదలయ్యే గ్రీన్ హౌస్ వాయువులను నియంత్రించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. రెన్యూవబుల్ ఎనర్జీతో ఉన్న ప్రయోజనాల గురించి, సౌరశక్తి వినియోగం గురించి దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలో నివసించేవారికి పర్యావరణ పరిరక్షణ గురించి వర్క్‌షాప్‌లు నిర్వహించారు. యునైటెడ్ నేషన్స్ ఆధ్వర్యంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ నిర్వహించే పలు సదస్సుల్లో పాల్గొన్నారు.

ప్రకృతి విలువ తెలియచేయాలి: చిన్నప్పటి నుంచి ప్రకృతికి దగ్గరగా పెరిగాను. ప్రకృతి మీద ప్రత్యేకమైన మమకారం కూడా. అది కాలుష్యపూరితం అవుతుంటే చూస్తూ ఊరుకోలేక దాని పరిరక్షణ కోసం చిన్నచిన్న కార్యక్రమాలు చేస్తున్నాను. ప్రతి ఒక్కరికీ ప్రకృతి విలువ తెలియజేయాలనేది నా ప్రయత్నం.

అనిల్ చలమలశెట్టి, భార్య స్వాతి : గ్రీన్ కో గ్రూప్ - ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ క్లీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది గ్రీన్‌కోగ్రూప్. ఈ కంపెనీ అధినేతలు అనిల్ చలమలశెట్టి, ఆయన భార్య స్వాతి. 2030 నాటికి ఒక గిగా వాట్ సామర్థ్యం గల సంప్రదాయేతర ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని, 2040 నాటికి పర్యావరణ సమతుల్యతను నెట్ జీరో కార్బన్ స్థాయికి తీసుకురావాలనేది వారి లక్ష్యం. ఈ సంస్థ కర్నూలులో 15 వేల కోట్ల వ్యయంతో 5,410 మెగావాట్ల విద్యుత్ కేంద్ర నిర్మాణం తలపెట్టింది. ఒకే యూనిట్ నుంచి సోలార్, విండ్, హైడల్ పవర్‌ని ఉత్పత్తి చేయడం వీరి ప్రాజెక్టు ప్రత్యేకత.



పర్యావరణం కోసం పనిచేస్తాం: ఈ పురస్కారం మా టీమ్‌లో అందరికీ కలిపి సంయుక్తంగా ఇచ్చిన గౌరవం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మా కార్యక్రమాలను ఇంకా ఇంకా కొనసాగిస్తాం.

తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి : ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్



ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి స్వస్థలం కామారెడ్డి జిల్లా బీబీ పేట మండలంలోని జనగామ గ్రామం. తల్లి దండ్రులు సుశీల, నారాయణ రెడ్డి. భవన నిర్మాణ రంగంలో అంచెలంచెలుగా ఎదిగిన సుభాష్‌రెడ్డి ఆరు కోట్ల రూపాయలతో బీబీపేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల భవనాన్ని అత్యాధునికంగా పునర్నిర్మించి ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు మన బడి కార్యక్రమానికి ప్రేరణగా నిలిచారు. సీతారాంపల్లిని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నారు.

నాణ్యతకు నా పనే గీటురాయి: దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాటి నాయకులలా మనం జీవితాలను త్యాగాలు చేయలేకపోయినా సమాజానికి మనకు చేతనైనంత సహాయం చేయాలనేది నా అభిమతం. రోడ్లు, స్కూలు బిల్డింగ్... ఏ పని చేసినా సరే... నాణ్యతకు నేనే గీటురాయి అన్నట్లుగా చేశాను. ఈ అవార్డు మా బాధ్యతను పెంచింది. ఈ సర్వీస్‌ని ఇలాగే కొనసాగిస్తాను.

అక్షత్ సరాఫ్ : (రాధా టీఎమ్‌టీ) - బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ లార్జ్ స్కేల్



1960లో శ్రీ రాధేశ్యామ్ జీ షరాఫ్ టి.ఎమ్.టి. సంస్థను స్థాపించారు. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో హై క్వాలిటీ స్టీల్ ఉత్పత్తి చేస్తూ మార్కెట్లో తన ప్రత్యేకతను చాటుతున్నారు రాధా టి.ఎమ్.టి. కంపెనీ డైరెక్టర్ అక్షత్ షరాఫ్. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న ఈ సంస్థ శంకరంపేట్, చిన్న శంకరంపేట్ గ్రామాల ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తోడ్పాటునందిస్తోంది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మొక్కలు నాటించడం, స్టీల్ ప్లాంట్లలో కాలుష్య నివారణకు కృషి చేస్తోంది.

ఇదే బాధ్యతను కొనసాగిస్తాం: మా వంతు సామాజిక బాధ్యతగా విద్యారంగానికి తోడ్పాటునందిస్తున్నాం. ఈ అవార్డు స్ఫూర్తితో... మా సేవలను నాణ్యత తగ్గకుండా ఇలాగే కొనసాగిస్తామని తెలియచేస్తున్నాను.

పి.జ్ఞానేశ్వర్ : యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ - ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్



సంగారెడ్డి జిల్లా నాగిల్‌గిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన పాలడుగు జ్ఞానేశ్వర్ జువాలజీలో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. తాను పుట్టిపెరిగిన గ్రామంలో పచ్చదనం తగ్గిపోవడం, మంజీరా నదీతీరం కళ తప్పడం చూసి పర్యావరణ పరిరక్షణకు కంకణం కట్టుకున్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తున్నారు. పిల్లలను గ్రీన్ బ్రిగేడ్‌గా తయారుచేసి వారి చేత మొక్కలు నాటిస్తున్నారు.

ఎర్త్ లీడర్లను తయారు చేస్తాను: మంజీర నది ఎండిపోయి నీరు లేక పక్షులు చనిపోయాయి. చెట్లు ఎండిపోయాయి. నా వంతుగా పరిరక్షణ బాధ్యత చేపట్టాలనుకుని, పర్యావరణవేత్తల సహకారంతో పనిచేస్తున్నాను. పర్యావరణ పరిరక్షణ కోసం కోటి మంది ఎర్త్ లీడర్‌లను తయారు చేయాలనేది నా లక్ష్యం.

నిఖత్ జరీన్ : యంగ్ ఎచీవర్ ఆఫ్ ది ఇయర్ - స్పోర్ట్స్



బాక్సింగ్ రింగులో పవర్ ఫుల్ పంచ్‌లతో విజృంభిస్తూ ఒక్కో పతకాన్ని ఒడిసిపట్టుకుంటూ తన సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిన నిఖత్ జరీన్ 1996 జూన్ 14న తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాకు చెందిన జమీల్ అహ్మద్, పర్వీన్ సుల్తానా దంపతులకు జన్మించింది. 13 సంవత్సరాల వయసులో తండ్రి వద్ద బాక్సింగ్‌లో ఓనమాలు నేర్చుకున్న నిఖత్, ఇస్తాంబుల్‌లో జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకాన్ని అందుకుని ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తొలి తెలుగు అమ్మాయిగా రికార్డు నమోదు చేసింది.

తల్లిగా గర్వపడుతున్నాను: మా అమ్మాయికి అవార్డు రావడం తల్లిగా నాకు ఎంత సంతోషంగా ఉంది. తను హైదరాబాద్‌లో లేదు. ఆమె తరఫున నేను అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉంది.

సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి : యంగ్ ఎచీవర్ ఆఫ్ ది ఇయర్ (స్పోర్ట్స్)


సాత్విక్ తండ్రి కాశీవిశ్వనాథం, తల్లి రంగమణి

బ్యాడ్మింటన్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఈ అమలాపురం కుర్రాడు అంతర్జాతీయ పోటీల్లో రాకెట్‌లా దూసుకుపోతూ పతకాల పంట పండిస్తున్నాడు. చిరాగ్ శెట్టితో కలిసి భారత పురుషుల డబుల్స్ టీమ్‌లో సత్తా చాటుతున్నాడు. 2022లో జరిగిన థామస్ కప్‌లో స్వర్ణ పతకాన్ని, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణపతకంతోపాటు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్యపతకాన్నీ గెలుచుకుని అంతర్జాతీయ స్థాయిలో మూడు పతకాలు సాధించి రికార్డు నెలకొల్పాడు.

సాక్షి ప్రోత్సాహాన్ని మరువలేం: మా అబ్బాయికి అర్జున అవార్డు వచ్చినప్పుడు ఎంత సంతోషించానో, ఇప్పుడూ అంతే సంతోషిస్తున్నాను.. మా సాత్విక్ క్రీడాప్రస్థానంలో తొలి నుంచి సాక్షి పత్రిక అండగా వెన్నంటే ఉందని చెప్పాలి. మా బాబు ఫైల్ తిరగేస్తే సాక్షి పత్రికలో వచ్చిన వార్తలే ఎక్కువగా ఉంటాయి.

షేక్ సాదియా అల్మాస్ : యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ (స్పోర్ట్స్)



మంగళగిరికి చెందిన షేక్ సాదియా అల్మాస్ పవర్ లిఫ్టింగ్‌లో సత్తా చాటుతోంది. పవర్ లిఫ్టింగ్‌లో నేషనల్ చాంపియన్ అయిన తండ్రిని చూసి ప్రేరణ పొందిన సాదియా పదవ తరగతి నుంచి ప్రాక్టీస్ ప్రారంభించి ఒక్కో పతకం గెలుచుకుంటూ సంచలనాలు సృష్టిస్తోంది. మన దేశంలో జరిగిన పలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఎన్నో బంగారు పతకాలను తన ఖాతాలో వేసుకుంది. 2021లో టర్కీలో జరిగిన ఏషియన్ చాంపియన్‌షిప్ పోటీల్లో 57 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ గెలుచుకుంది.

ఆత్మవిశ్వాసాన్ని పెంచింది: మన నేల మీద నాకు వచ్చిన గుర్తింపు. అందుతున్న గౌరవం ఇది. ఎంతో మంది క్రీడాకారులున్నారు. అంతమంది నుంచి ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ అవార్డు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

డాక్టర్ రామారెడ్డి కర్రి : ఎక్సలెన్స్ ఇన్ హెల్త్‌కేర్



రాజమండ్రిలో మానస ఆస్పత్రిని స్థాపించి మానసిక వైద్యుడిగా దాదాపు 40 ఏళ్లుగా వైద్యం చేస్తూనే మరోవైపు పలు సామాజిక, సాంస్కృతిక, విద్యా, కళాసంస్థల్లో వివిధ పదవులు నిర్వహించారు రామారెడ్డి. మానసిక సమస్యలు, వర్తమాన రాజకీయాలు, సామాజిక అంశాలపై పత్రికలకు వ్యాసాలు రాస్తున్నారు. మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు రూపొందించి అందరికీ అందుబాటులోకి తెచ్చారు.

అవార్డులు శక్తినిస్తాయి: మానసిక రుగ్మతల గురించి మన సమాజంలో సరైన అవగాహన లేని రోజుల్లో నా సర్వీస్ మొదలుపెట్టాను. నలభై రెండేళ్లలో దాదాపుగా ఒకటిన్నర లక్షల మంది తెలుగు వాళ్లకు స్వస్థత చేకూర్చగలిగాను. తెలుగు మీడియా సంస్థ నుంచి గుర్తింపు లభించడం సంతోషం. అవార్డులు మనసు మీద మనిషి మీద చాలా సానుకూలమైన ప్రభావాన్ని చూపిస్తాయి. ఇంకా బాగా పని చేయడానికి శక్తిని ఇస్తాయి.

సిద్ధార్థ్ శ్రీవాస్తవ్ పిల్లి: యంగ్ అచీవర్ ఆఫ్ ఇది ఇయర్ (ఎడ్యుకేషన్)



తెనాలికి చెందిన ప్రియ మానస, రాజ్‌కుమార్ దంపతుల కుమారుడైన సిద్ధార్థ్ శ్రీవాత్సవ్, పసి వయసులోనే కంప్యూటర్స్‌లో ఆరితేరడంతో మాంటెగ్స్న కంపెనీ ఏడో తరగతిలోనే నెలకు 25 వేల జీతంతో ఐటీ జాబ్ ఆఫర్ ఇచ్చింది. ప్రస్తుతం ఇన్ఫినిటీ లెర్న్ అనే సంస్థలో డేటా సైంటిస్టుగా పార్ట్‌టైమ్ జాబ్ చేస్తూనే అమెరికన్ విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా కోడింగ్ క్లాసులు నిర్వహిస్తున్నాడు. హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో భూకంపాల రాకను ముందుగానే పసిగట్టే ప్రాజెక్టులో సీనియర్ ప్రొఫెసర్లతో కలిసి పరిశోధనలు చేస్తున్నాడు.

ఎంత శ్రద్ధ పెడితే అంత నేర్చుకుంటాం: డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఈ తరానికి చాలా అవసరం. మనం ఎంత నేర్చుకుంటామనేది... నేర్చుకోవడానికి మనం పెట్టిన శ్రద్ధాసక్తులను, ప్రాక్టీస్‌ని బట్టి ఉంటుంది. పేరెంట్స్ సపోర్ట్, పిల్లల ఆసక్తి కలిస్తే అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయి.

డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి : తెలుగు పర్సన్ ఆఫ్ ది ఇయర్



ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి ఒకవైపు పేషంట్లకు చికిత్సలు, మరోవైపు పరిశోధనలతో గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన నాయకత్వంలో ఏఐజీ హాస్పిటల్స్ జీర్ణకోశ సంబంధ వ్యాధుల పరిశోధనలకు, ఎండోస్కోపీ శిక్షణకు ప్రపంచానికి కేంద్ర బిందువుగా అవతరించింది. మూడు దశాబ్దాలుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులకు ఎ.ఐ.జీలో అధునాతన ఎండోస్కోపీ విధానాలలో శిక్షణ ఇస్తున్నారు.

వైద్యుల త్యాగాలకు అంకితం: ఈ గౌరవం నాకు మాత్రమే దక్కుతున్న గుర్తింపు కాదు. మా డాక్టర్లందరికీ అందిన పురస్కారం. కోవిడ్ సమయంలో లక్షలాది పేషెంట్‌లకు వైద్య సేవలందించడంలోనూ, వ్యాక్సిన్ తయారీకి సహకారంలోనూ డాక్టర్‌ల భాగస్వామ్యం మరువలేనిది. ఈ అవార్డు... కోవిడ్ విధుల్లో భాగంగా అనారోగ్యం పాలై ప్రాణాలు వదిలిన డాక్టర్లకు, వారి త్యాగాలకు అంకితం.

రవి పులి: తెలుగు ఎన్నారై ఆఫ్ ద ఇయర్



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓ కుగ్రామంలో రైతు కుటుంబంలో పుట్టిన రవి అంచెలంచెలుగా ఎదిగి అమెరికాలో వాషింగ్టన్‌లో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ గ్రూప్‌కి వ్యవస్థాపక సీఈఓగా ఉన్నారు. అమెరికాలో పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇండియాలోని వారికి సేవలందిస్తున్నారు. వీటి ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులు ఉద్యోగాల కోసం వేచి చూడకుండా.. ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారడానికి గైడెన్స్, మెంటార్‌షిప్ ఇవ్వడంతోపాటు కావాల్సిన పెట్టుబడి అందేలా సహకరిస్తున్నారు. కరోనా కాలంలో రవి చేసిన సాయం ఎంతోమంది తెలుగు వారిని సొంతగూటికి చేర్చింది.

అంత కష్టం వద్దు: పాతికేళ్ల కిందట నేను యూఎస్‌కి వెళ్లినప్పుడు వీసా వంటి ఇతర వివరాల కోసం గైడెన్స్ ఇచ్చేవాళ్లు లేక చాలా కష్టపడ్డాను. అందుకే విదేశాలకు వచ్చే విద్యార్థులకు ఇరవై ఏళ్లుగా సలహాలిస్తున్నాను. ప్రోత్సహిస్తున్నాను. దీన్ని గుర్తించి అవార్డు ఇవ్వడం మరికొందరికి స్ఫూర్తినిస్తుంది. సాక్షికి కృతజ్ఞతలు.

కారింగుల ప్రణయ్: యంగ్ ఎచీవర్ ఆఫ్ ది ఇయర్ (సోషల్ సర్వీస్)



అదిలాబాద్ జిల్లాకు చెందిన కారింగుల ప్రణయ్ సామాజిక స్పృహ కలిగిన తనలాంటి యువకులతో కలిసి స్వాస్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా 11 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ...వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. పేద కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం అందించడం.. వారి చదువులకు తగిన ఆర్థిక భరోసా కల్పించడం, దివ్యాంగులు తమ కాళ్లపై తాము నిలబడేలా స్కిల్ డెవలప్‌మెంట్ క్యాంపులు పెట్టి వారికి శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలతో తమ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారు.

మా గ్రామాలకు సంక్షేమాన్ని తీసుకెళ్తున్నాం: పోషకాహారలోపంతో బతుకీడ్చే ఆదివాసీ మహిళలు, పిల్లల కోసం ఏదో ఒకటి చేయాలనిపించి స్వాస్‌ను స్థాపించాం. మొదలు పెట్టేనాటికి మా బృందంలో ఉన్నది పది మందికి లోపే. ఇప్పుడు 700 మంది సేవలందిస్తున్నారు. ఇది మా అందరి సేవలకు అందిన పురస్కారం.

సుంకరి చిన్నప్పల నాయుడు, సుజాత : బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ (స్మాల్, మీడియమ్)



షీమాక్స్ ఎక్స్పర్ టెక్నోక్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విశాఖ పట్నం కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సంస్థ ఎండీ సుంకరి చిన్నప్పల నాయుడు. పట్టణ యువతతో సమానంగా గ్రామీణ యువతకూ ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇప్పటివరకు 300 మంది గ్రామీణ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి, సామాజిక బాధ్యతను పంచుకుంటున్నారు.

ఈ జ్ఞాపిక ఉత్తేజాన్నిస్తుంది: చిన్న చిన్న సంస్థలకు ఆదర్శంగా మమ్మల్ని చూపించాలనుకోవడమే ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ అవార్డు నాలో ఉత్సాహాన్ని పెంచింది. భవిష్యత్తులో ఎప్పుడైనా నైరాశ్యానికి లోనైనా సరే ఈ జ్ఞాపికను చూడగానే ఉత్తేజం వస్తుంది.

కె. లీలా లక్ష్మారెడ్డి : ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ (ఎన్జీఓ గ్రీన్ రివల్యూషన్)



కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ సంస్థ కె.లీలా లక్ష్మారెడ్డి అధ్యక్షతన 2010లో ఏర్పాటైంది. నాటినుంచి మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టారు. రెండు రాష్ట్రాల్లో 14 జిల్లాల్లో కలిపి 12,485 గ్రామాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటించారు. ఇప్పటివరకు 3,500 పాఠశాలలు, సుమారు 9 లక్షల మంది విద్యార్థులు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

సేవకు పట్టం కడుతోంది: సమాజంలో సేవ చేసే వాళ్లను గుర్తించి. గౌరవించడం చాలా కష్టమైన విషయం. క్లిష్టమైనది కూడా. అలాంటిది 'సేవకు పట్టం' కట్టడాన్ని బాధ్యతగా తలకెత్తుకుంది. ఏడేళ్లుగా ఈ కార్యక్రమాన్ని సమర్థంగా కొనసాగిస్తున్న సాక్షికి అభినందనలు.

చిన్నాలమ్మ: స్పెషల్ రికగ్నిషన్ ఇన్ ఫార్మింగ్



కొండ మీదినుంచి పారుతున్న నీటి ప్రవాహాన్ని తమ పొలాలకు మళ్లించిన 75 ఏళ్ల ఈ బామ్మ పేరు చిన్నాలమ్మ. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామ రాజు జిల్లా పెదబయలు మండలం కిమిడిపల్లి గ్రామంలో నివసిస్తున్న దాదాపు 500 కుటుంబాల కోసం తన పెన్షన్ డబ్బులతో పాటు ఇంట్లో ఉన్న బంగారాన్ని కుదువపెట్టి తెచ్చిన సొమ్ముకు గ్రామస్థుల భాగస్వామ్యంతో కాలువకు ఇరువైపులా కాంక్రీట్‌తో గట్లు నిర్మించుకునేలా చేసింది చిన్నాలమ్మ. ఈ చెక్‌డ్యామ్ వల్ల ఆ పొలాలన్నీ పచ్చదనాన్ని సంతరించుకున్నాయి.

నీటిని నిలుపుకున్నాం: ఊరందరికీ వ్యవసాయమే ఆధారం. పంట పండేనాటికి తుపానులొచ్చి వరదలో పంట కొట్టుకుపోతూ ఉంటే ఎన్నాళ్లని చూస్తూ ఉంటాం ; నీళ్లు నిలుపుకునే వీల్లేకపోవడంతో పొలాలు బీడు పెట్టాల్సి వచ్చేది. దాంతో మా సొంత డబ్బుతో చెక్ డ్యామ్‌లు కట్టుకున్నాం. మరో ఐదారు ఊళ్ల వాళ్ల పంటలూ నిలిచేటట్లు డ్యామ్‌లు కట్టాం. అందుకు గుర్తుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది.

కూరెళ్ళ విఠలాచార్య : జ్యూరీ ప్రత్యేక గుర్తింపు



ప్రముఖ సాహితీవేత్త, రచయిత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యది యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నేముల గ్రామం. పుస్తకాలు కొనలేక ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో ఉద్యోగ విరమణ తరువాత 2014లో వెల్లంకి గ్రామంలో ప్రారంభించిన ఈ లైబ్రరీలో రెండు లక్షలకు పైగా పుస్తకాలు ఉన్నాయి. విఠలాచార్య చేసిన కృషిని భారత ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించారు.

ఆశ్చర్యం కలిగించింది: నేను స్థాపించిన ఈ గ్రంథాలయానికి రీసెర్చ్ స్కాలర్‌లు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు వస్తుంటారు. ఎక్కడో మారుమూల పల్లెలో నా పని నేను చేసుకుంటూ ఉంటే ఆ సంగతి ఎలా తెలిసిందో ఏమో గానీ ప్రధాని నా గురించి మాట్లాడటం, సాక్షి పత్రిక వాళ్లు అవార్డుతో సత్కరించడానికి ఆహ్వానించడం ఆశ్చర్యంగా ఉంది. ఎనభై ఐదేళ్ల వయసులో ఇంతకంటే పెద్ద సంతోషాలు ఇంకేం కావాలి?

సకలజన మనోరంజకమైన సినీ రంగంలోని పాపులర్ చిత్రాలు, ఉత్తమ కళాకారులు, సృజనశీలురను గుర్తించి గౌరవించడం... సాక్షి ఎక్స్‌లెన్స్ అవార్డుల్లో గత ఎనిమిదేళ్ళుగా అవిచ్ఛిన్నంగా సాగుతున్న సత్సంప్రదాయం. గడచిన 2021లో విడుదలైన తెలుగు చిత్రాలకు ఇచ్చిన ఈ 8వ ఎడిషన్ అవార్డుల వేదిక పలువురు తారలతో, జీవనసాఫల్య పురస్కారాలందుకున్న సీనియర్లతో కళకళలాడింది. ఆత్మీయంగా సాగిన ఈ అవార్డుల సందడిలో... వారంతా మనసు విప్పి మాట్లాడిన సంగతుల సమాహారం... సంక్షిప్తంగా...

సాక్షి ఎక్సలెన్స్ అవార్డ్స్ 2021

తారాలోక తోరణం



● ఎనిమిది విభాగాల్లో అవార్డులందుకున్న 'పుష్ప' బృందం: వై.ఎస్. భారతీ రెడ్డితో నిర్మాత నవీన్ ఎర్నేని, రష్మిక మందన్నా, సుకుమార్, అల్లు అర్జున్, దేవిశ్రీ ప్రసాద్, రచయిత చంద్రబోస్, గాయని ఇంద్రావతీ చౌహాన్, గాయకుడు శివమ్



- శేఖర్ కమ్ముల, క్రిటికల్లీ ఎక్లైమ్డ్ డైరెక్టర్ (లవ్‌స్టోరీ)

ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న భారతిగారికి కూడా ఒక అవార్డు ఇవ్వాలి. అవార్డులు ప్రోత్సాహాన్ని అందిస్తాయి. విపత్కర పరిస్థితుల్లో మా సినిమాను(లవ్ స్టోరీ) విడుదల చేశాం. ముఖ్యంగా కులం, చైల్డ్ ఎబ్యూజ్ వంటి అంశాలను చూపించినందుకుగాను సాక్షి అవార్డు రావడం గర్వంగా ఉంది. మా ఇద్దరి (శేఖర్ కమ్ముల, సుకుమార్) ప్రయాణం ఒకేసారి మొదలైంది. ఇండస్ట్రీ గర్వించేలా సుకుమార్ సినిమాలు చేస్తున్నారు.

- అల్లు అర్జున్, మోస్ట్ పాపులర్ యాక్టర్ (పుష్ప)

వరుసగా రెండు సార్లు(2020, 2021) సాక్షి ఎక్సలెన్స్ అవార్డ్ అందుకోవడం ఆనందంగా ఉంది.. హ్యాట్రిక్ కొట్టాలనుకుంటున్నా. ఈ అవార్డు అందించిన సాక్షికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పురస్కారాన్ని 'పుష్ప' బృందానికి అంకితం ఇస్తున్నాను. తెరవెనుక వారి కృషి మాటల్లో చెప్పలేనిది. ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం సుకుమార్‌గారు. ఆయన వల్లే ఇంత మంచి సినిమా తీశాం. దేవిశ్రీతో ప్రయాణం గొప్పగా ఉంటుంది. నా మొదటి సినిమా నుంచి ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూట్యూబ్‌లో ఎక్కువ మంది వింటున్న ఆల్బమ్ వరకు పాటలు అందించిన చంద్రబోస్‌గారికి థ్యాంక్స్. 2021లో 'పుష్ప' తో పాటు బాలకృష్ణగారి 'అఖండ', నాని 'శ్యామ్‌సింగరాయ్', 'జాతిరత్నాలు' వంటి మంచి మూవీస్ విడుదలయ్యాయి.. వాటన్నిటికీ అభినందనలు. కరోనా తర్వాత మళ్లీ వరుసగా సినిమాలు రావడం హ్యాపీ. ఈ మధ్యనే సినిమా ప్రయాణం మొదలుపెట్టిన ప్రతిభావంతులకు ఈ వేదికపై అవార్డు రావడం అభినందనీయం.

- సుకుమార్, మోస్ట్ పాపులర్ డైరెక్టర్ (పుష్ప)

ఈ అవార్డు అందుకోవడం ఎంతో ప్రత్యేకం. అవార్డు గ్రహీతలను సెలెక్ట్ చేసే కోర్ టీం గురించి నాకు తెలుసు.. ప్రతి విషయాన్ని గమనిస్తూ, సాహిత్యానికి ప్రాధాన్యమిస్తూ నిష్పాక్షికంగా ఎన్నుకుంటారు. ఇలాంటి అవకాశం ఇచ్చిన సాక్షికి, భారతిగారికి థ్యాంక్స్. 'పుష్ప' విజయంలో బన్నీ, రష్మిక, దేవిశ్రీ, నిర్మాతలు ఎంతో సహకారాన్ని అందించారు. నా కోసం 'ఊ అంటావా మావా..' పాటని ఐదేళ్లుగా దాచిన చంద్రబోస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. 'సిరివెన్నెల'గారు సినిమాల్లో సాహిత్యాన్ని నింపగలిగారు. ఆయన మరణించినప్పుడు.. 'సిరివెన్నెలగారు బతికే ఉన్నారు... కానీ, పాటే ప్రాణం పోగొట్టుకుంది' అని రాసుకున్నాను.



ఎక్కడ టాలెంట్ ఉన్నా గుర్తించి, వారికి అవార్డులతో ప్రోత్సాహం అందిస్తున్న సాక్షి సంస్థ ఆ పేరుకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఏ రంగంలోని వారికైనా సాక్షి అవార్డు వస్తే వారికి నిజమైన ప్రతిభ ఉందని గుర్తించవచ్చు. సమాజహితమైన వార్తలతో పాటు అవార్డులు అందించడం అద్భుతం.

- ఎస్వీ కృష్ణా రెడ్డి, సీనియర్ డైరెక్టర్

* * *

ఎనిమిదేళ్లుగా సినిమాలతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ ఉన్న వారికి అంకితభావంతో, దిగ్విజయంగా అవార్డులు అందిస్తున్న సాక్షి యాజమాన్యానికి థ్యాంక్స్. టాలెంట్ ఉన్నవారిని ప్రోత్సహించాలనే నిబద్ధతతో సాక్షి సంస్థ పనిచేస్తోంది. వార్తలతో పాటు మరింత మెరుగైన సమాజం కోసం, పర్యావరణ హితం కోసం పుడమి సాక్షిగా వంటి కార్యక్రమాలను, రైతుల కోసం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి.

- అచ్చిరెడ్డి, సీనియర్ నిర్మాత

* * *

నాకు సాక్షివారు అవార్డు ఇస్తున్నారని ఎంతో ఆనందంతో వచ్చాను. 'పుష్ప' మంచి గుర్తింపు ఇచ్చింది. ఎక్కడికెళ్లినా శ్రీవల్లి, సామీ గర్ల్ అనే పిలుస్తున్నారు. ఇకపైన పేరు మార్చుకోవాలేమో అనిపిస్తోంది (నవ్వుతూ...).

- రష్మిక మందన్న, మోస్ట్ పాపులర్ నటి (పుష్ప)

అవార్డ్ అందించిన జ్యూరీ, సాక్షి బృందానికి ధన్యవాదాలు. కోవిడ్ సమయంలో మా సినిమా (ఉప్పెన) ఎన్నో అడ్డంకులు ఎదుర్కొంది. అయినా, సరే ఓటీటీలో కాకుండా వెండితెరపైనే సినిమాను విడుదల చేసేలా నిర్మాతలు కృషి చేశారు. మొదటి సినిమాను తెరపైన చూసుకోవడం ఆనందాన్నిచ్చింది. మంచి ఆహ్వానం ఇచ్చిన అభిమానులకు ధన్యవాదాలు. 'ఉప్పెన' సినిమా బృందం, విజయ్ సేతుపతి, వైష్ణవ్‌లతో పనిచేయడం మంచి అనుభూతినిచ్చింది.

- కృతీశెట్టి, ఉత్తమ తొలిచిత్ర నటి (ఉప్పెన)

ఈ వేదికలో సాక్షి అవార్డు పొందడం రెండవ సారి. మా మొదటి మూవీకి కూడా ఇక్కడే అవార్డు అందుకున్నాం. మా విజయంలో టీం కృషి మర్చిపోలేనిది.

- నవీన్ ఎర్నేని, నిర్మాత (పుష్ప)

* * *

గత కొంతకాలంగా మా అందరికీ సాక్షి సంస్థ అవార్డులతో ప్రోత్సాహం అందిస్తోంది. ఇలాంటి వేదికను ఏర్పాటు చేసినందుకు సాక్షికి ధన్యవాదాలు. ఈ అవార్డు సుకుమార్ వల్లే అందుకోగలిగాను. తనకు ఎన్ని సార్లు థ్యాంక్స్ చెప్పినా సరిపోదు. మైత్రీ మూవీస్ నిర్మాతలు, బన్నీ ప్రోత్సాహం మర్చిపోలేను. 'పుష్ప 2' మీరు ఊహించని రేంజ్‌లో ఉంటుంది. ఈ సందర్భంగా 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిగారిని గుర్తు చేసుకోవాలి. ఆయనతో నాది కొడుకులాంటి అనుబంధం. సినిమా కోసం గొడవపడి అలిగేంత చనువు ఉండేది. ప్రతీ అక్షరంతో జనాల గుండెల్లోకి దూసుకుపోయేవారు ఆయన. 'వర్షం, పౌర్ణమి'.. వంటి ఎన్నో మంచి సినిమాలు కలిసి చేశాం. ఆయన్ని చూసి జీవితాన్ని నేర్చుకున్నాను. 'సిరివెన్నెల' గారు మన మనస్సుల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారు.

- దేవిశ్రీ ప్రసాద్, మోస్ట్ పాపులర్ సంగీత దర్శకుడు (పుష్ప)

* * *


● తేజ సజ్జాకు అవార్డిస్తూ పుల్లెల గోపీచంద్

సాక్షి ఎక్సలెన్స్ పురస్కారానికి నన్ను అర్హున్ని చేసిన న్యాయనిర్ణేతలకు ధన్యవాదాలు. ఎప్పటికైనా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వెలుగుతుంది, లోకాన్ని ఏలుతుందనే నమ్మకం ఉండేది. ఆ కోరిక 'పుష్ప' సినిమాతో నిజమైనందుకు ఆనందంగా ఉంది. ఇందులో దర్శకుడు సుకుమార్, సంగీతం అందించిన దేవీశ్రీ ప్రసాద్ కృషి ఎనలేనిది. ఈ ప్రయాణంలో నా కృషి అణువంత.. అదృష్టం ఆకాశమంత.

- చంద్రబోస్, మోస్ట్ పాపులర్ గీత రచయిత (పుష్ప)

* * *

అవార్డులు గుర్తింపుతో పాటు మరింత బాధ్యతను పెంచుతాయి. సాక్షిలాంటి సంస్థ ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషం. ఈ అవార్డు నా బాధ్యతను పెంచింది. ఈ అవార్డుల్లో భాగంగా జ్యూరీ విభాగంలో ఉన్నాను. ఇక్కడ ఎంపిక విధానం ఉన్నత ప్రమాణాలతో ఉంది. సాక్షి బృందానికి అభినందనలు.

- పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ దిగ్గజం

* * *

ముందుగా ఈ అవార్డును మా మావయ్య చిరంజీవిగారికి అంకితం ఇవ్వాలనుకుంటున్నాను. ఎందుకంటే ఆయన లేకపోతే నేను లేను. ఆ తర్వాత మా అమ్మగారికి. అమ్మా... ఈ అవార్డు నీ కోసమే..!. ఈ ఏడాది బెస్ట్ డెబ్యూడెంట్ యాక్టర్‌గా నేను అవార్డు తీసుకోవడానికి ఓ కారణం అయిన దర్శకుడు బుచ్చిబాబుకు ధన్యవాదాలు. అలాగే 'ఉప్పెన' సినిమాలో నటించిన విజయ్ సేతుపతిగారికి, నిర్మాతలు నవీన్, రవి శంకర్‌గార్లకు, డీఓపీ శ్యామ్‌దత్‌కు, డైరెక్టర్ సుకుమార్, ఆయన భార్య తబితగార్లకు థ్యాంక్స్. ఈ అవార్డును నాకు ఇచ్చిన సాక్షికి ధన్యవాదాలు.

- వైష్ణవ్‌తేజ్, ఉత్తమ తొలి చిత్ర నటుడు (ఉప్పెన).

* * *

సాక్షి ఆధ్వర్యంలో మా చిత్రం 'వైల్డ్ డాగ్'కు జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది. 'వైల్డ్ డాగ్'లో నటించిన నాగార్జున గారికి ధన్యవాదాలు.

- అన్వేష్‌రెడ్డి, నిర్మాత, జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ (వైల్డ్ డాగ్)

* * *

మా అక్క మంగ్లీ ('లవ్‌స్టోరీ'లోని 'సారంగదరియా' పాట), నేను ('పుష్ప'లోని 'ఊ అంటావా...' పాట) పోటీపడి, సరిసమానంగా నిలిచి, ఇద్దరం ఈసారి అవార్డు గెల్చుకోవడం ఆనందంగా ఉంది. మా అక్క రాలేకపోయింది. అవార్డిచ్చిన భారతమ్మకు ధన్యవాదాలు. సుకుమార్, దేవీశ్రీ, చంద్రబోస్‌గార్లకు థ్యాంక్స్.

- ఇంద్రావతి, మోస్ట్ పాపులర్ సింగర్ – ఫీమేల్ (పుష్ప)

* * *

సామాజిక సేవ, విద్య, పర్యావరణం.. వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నవారికి సాక్షి అవార్డు అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమానికి ఎనిమిదేళ్లుగా భారతి సిమెంట్ తరపున సహకారం ఇస్తున్నాం.. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుంది.

- రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మార్కెటింగ్, భారతి సిమెంట్స్.

* * *

అవార్డు చాలా బరువుగా ఉంది.. థ్యాంక్యూ సాక్షి. సుకుమార్‌సర్ లేకుంటే నేను లేను. దర్శకుడిగా నాకంటూ ఏదొచ్చినా అది మీదే. 'ఉప్పెన' ఇంత బాగా రావడానికి కారకులైన నిర్మాతలు నవీన్, రవిగార్లకు థ్యాంక్స్. అలాగే విజయ్ సేతుపతి, వైష్ణవ్, కృతి, దేవిశ్రీలకు థ్యాంక్స్. టీమ్ అంతా కష్టపడితే ఈ అవార్డు నాకు ఇచ్చారు.

- బుచ్చిబాబు, ఉత్తమ తొలిచిత్ర దర్శకుడు(ఉప్పెన)

* * *

'నాంది' సినిమా తీసినందుకు మమ్మల్ని ప్రోత్సహిస్తూ 'స్పెషల్ జ్యూరీ అవార్డ్' రావడం సంతోషంగా ఉంది. అన్ని రంగాల్లోని ప్రతిభావంతులను ఎంపిక చేసి అవార్డులతో సత్కరించి, ప్రోత్సహించడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి అవార్డులు మాలాంటి యువ దర్శకులు, యువతకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయి. సాక్షి ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్‌లో కూడా మరిన్ని మంచి సినిమాలు తీయడానికి ప్రయత్నిస్తాను.

- దర్శకుడు విజయ్ కనకమేడల, జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ (నాంది)

* * *

'నాంది' రిలీజ్ కాకముందే మా సినిమా.. విడుదల తర్వాత ప్రేక్షకుల చిత్రం. వారి సొంత సినిమాలా భావించి ఆదరించారు. ఈ వేదికపై మేం ఉండటానికి ప్రధాన కారణం ప్రేక్షకుల ఆదరణే. అందుకే ఈ అవార్డును ప్రేక్షకులకు అంకితం ఇస్తున్నాను. అవార్డుకు ఎంపిక చేసిన సాక్షి జ్యూరీకి ధన్యవాదాలు.

- సతీష్ వర్మ, నిర్మాత, జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ (నాంది)

* * *

గత ఏడాది నా వర్క్‌ను గుర్తించి నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సాక్షికి ధన్యవాదాలు. నా తొలి చిత్రం 'జాంబీ రెడ్డి'కి విశేష ఆదరణ లభించడం హ్యాపీ. నాపై నమ్మకం ఉంచిన దర్శక- నిర్మాతలకు థ్యాంక్స్. అలాగే ఓ నటుడిగా నన్ను ప్రేక్షకులు ఆదరించారు. నేను ఎంపిక చేసుకున్న కథలను ప్రేక్షకులు వారి ఆదరణ రూపంలో ప్రశంసించారు. ఇప్పుడు నా కష్టాన్ని కూడా గుర్తిస్తూ ఇలాంటి అవార్డులు రావడం నాకు కచ్చితంగా బోనస్‌లా అనిపిస్తోంది.

- తేజా సజ్జా, జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ (జాంబీ రెడ్డి)

* * *

ఈ అవార్డు ఇచ్చిన సాక్షికి థ్యాంక్స్. ఈ అవార్డును మన మధ్య లేని (ఇటీవల మరణించారు) ఈ సినిమా (సూపర్ ఓవర్) దర్శకుడు ప్రవీణ్‌కు అంకితం ఇస్తున్నాను. అలాగే ఈ చిత్రానికి పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

- సుధీర్‌వర్మ, మోస్ట్ పాపులర్ ఓటీటీ ఫిల్మ్ (సూపర్ ఓవర్)

* * *

ఇది నా తొలి అవార్డు. నా జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ అన్నకు ధన్యవాదాలు. ఆయన వల్లే ఇది సాధ్యమైంది. నేను ఈ అవార్డు అందుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన అందరికీ థ్యాంక్స్. అలాగే 'పుష్ప'లాంటి అద్భుతమైన సినిమా తీసిన సుకుమార్‌గారికి, లిరిక్స్ రాసిన చంద్రబోస్‌గారికి ధన్యవాదాలు.

- శివమ్, మోస్ట్ పాపులర్ సింగర్ (మేల్) (పుష్ప-1).


● సుకుమార్‌కు అవార్డిస్తూ భారతీరెడ్డి, శేఖర్ కమ్ముల


● భారతీరెడ్డి, సుకుమార్, కృతిల నుంచి 'లవ్ స్టోరీ'కి అవార్డందుకుంటూ శేఖర్ కమ్ముల, సునీల్ నారంగ్


● వైష్ణవ్ తేజ్‌కు అవార్డిస్తూ చంద్రబోస్, సుకుమార్, డాక్టర్ ఎస్వీ కోటారెడ్డి, వి.ఐ.టి. (ఎ.పి.) – వైస్ ఛాన్స్‌లర్


● కృతీశెట్టికి అవార్డిస్తూ సుకుమార్, శేఖర్ కమ్ముల


● బుచ్చిబాబుకు అవార్డు అందిస్తున్న రవీందర్ రెడ్డి (డైరెక్టర్ మార్కెటింగ్, భారతి సిమెంట్స్), సుకుమార్


● 'నాంది' టీమ్ విజయ్ కనకమేడల, సతీష్ వర్మలకు అవార్డు అందిస్తున్న రవీందర్ రెడ్డి


● 'వైల్డ్‌డాగ్' నిర్మాత అన్వేష్ రెడ్డికి అవార్డిస్తూ శేఖర్


● అచ్చిరెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, నీరబ్ కుమార్ ప్రసాద్ (స్పెషల్ చీఫ్ సెక్రటరీ – ఎ.పి) చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న 'సూపర్ ఓవర్' నిర్మాత సుధీర్ వర్మ



● సుమ, అనూరాధా దేవి, సి.కృష్ణవేణి, వై.ఎస్. భారతీ రెడ్డి

చిత్తజల్లు కృష్ణవేణి... పదేళ్ళ వయసులో సినిమా రంగానికి వచ్చారామె. ఇండియాలోనే తొలి బాలల చిత్రం 'సతీ అనసూయ – ధ్రువ విజయం'లో అనసూయ పాత్రధారి ఆవిడే. బాల నటి నుంచి హీరోయిన్‌గా ఎదిగారు. గాయనిగా ప్రేక్షకులను పరవశింపజేశారు. శోభనాచల స్టూడియో అధినేత, దర్శక–నిర్మాత మీర్జాపురం రాజావారిని వరించారు. నిర్మాతగా మారారు. స్టూడియో అధినేత అయ్యారు. పదేళ్ళ వయసులో వచ్చి... 1935 నుంచి ఇప్పటికీ 86 ఏళ్ళుగా తెలుగు సినీ రంగంలో ఉన్న సీనియర్ మోస్ట్... నటి, నిర్మాత... బహుముఖ ప్రజ్ఞాశాలి... సి.కృష్ణవేణి. 'సతీ అనసూయ, తుకారామ్, కచ దేవయాని, భోజ–కాళిదాసు, జీవనజ్యోతి, దక్షయజ్ఞం, భీష్మ, ధర్మాంగద, మదాలస, గొల్లభామ, శ్రీలక్ష్మమ్మ, మన దేశం, పల్లెటూరి పిల్ల'... ఇలా తెలుగు టాకీల తొలినాళ్ళలో ఆమెకు నటిగా, స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చిన చిత్రాలు అనేకం. అన్నమయ్య కీర్తన 'జో అచ్యుతానంద జోజో ముకుంద...' తెలుగు తెరపై తొలిసారిగా వినిపించింది కృష్ణవేణి గొంతులోనే. స్వాతంత్ర్య సమరం నేపథ్యంలో తెలుగులో వచ్చిన తొలి చిత్రం 'మనదేశం'. ఎల్వీ ప్రసాద్ దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించి, నటించడమే కాదు... 'మనదేశం'తో ఎన్టీఆర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేసిన ఘనత కృష్ణవేణిది. ఘంటసాల, రమేశ్ నాయుడులను మ్యూజిక్ డైరెక్టర్స్‌గా, పి.లీలను ప్లేబ్యాక్ సింగర్‌గా పరిచయం చేశారు. అక్కినేని నాగేశ్వరరావుతో 'కీలుగుర్రం' మొదలు పలు సినిమాలు నిర్మించారు. రాజ్‌కుమార్‌తో కన్నడలో 'భక్త కుంభార', శివాజీ గణేశన్ ద్విపాత్రాభినయంతో తెలుగు హిట్ 'యమగోల' రీమేక్ గా 'యమనుక్కు యమన్' చిత్రాలు నిర్మించారు. గతంలో వై.ఎస్.ఆర్. సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్య అవార్డునిచ్చి సి.కృష్ణవేణిని గౌరవించింది. ఆమె కుమార్తె ఎస్.ఆర్.అనూరాధా దేవి సైతం ప్రసిద్ధ నిర్మాతే.

వందేళ్ళ వయస్సు దగ్గరపడుతున్న వేళ ఈ అవార్డుతో ఘనమైన కీర్తి అందించిన సాక్షి వారికి అభినందనలు. పదేళ్ల వయస్సులో 'సతీ అనసూయ' అనే సినిమాలో అనసూయ పాత్ర చేసే అవకాశాన్నిచ్చారు సి.పుల్లయ్య. 'మనదేశం' సినిమాని రామారావు కోసమే తీసినట్లు అనిపిస్తోంది.

- సి. కృష్ణవేణి, తొలితరం నటి –గాయని



● భారతీ రెడ్డితో గిరిబాబు, ఆయన కుమారులు రఘుబాబు, బోసుబాబు

అర్ధ శతాబ్ద కాలంగా తెలుగు సినీరంగంలో ఆయనది ఓ ప్రత్యేక స్థానం. హీరోగా, విలన్‌గా, కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, నిర్మాతగా, దర్శకుడిగా... ఇలా వెండితెరపై బహుముఖ పాత్రధారి గిరిబాబు. చిన్నతనంలోనే నటనపై మక్కువతో నాటకాలతో మొదలుపెట్టి, మద్రాసులో సినిమా అవకాశాల కోసం పట్టుపట్టి, ఎన్టీఆర్, ఏయన్నార్ నుంచి చిరంజీవి, నాగార్జున దాకా మూడు తరాల అగ్ర హీరోలకు దీటుగా విలన్‌గా నటించిన ఖ్యాతి గిరిబాబుది. 1943 జూన్ 8న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన యర్రా శేషగిరిరావు... ఇలా గిరిబాబుగా పేరు సంపాదించుకున్న తీరు నేటి తరానికి ఒక స్ఫూర్తి పాఠం.

1973లో 'జగమే మాయ'తో గిరిబాబు సినీరంగ ప్రవేశం చేశారు. స్వీయ అభిరుచికి అనుగుణంగా చిత్రాలు తీయాలని జయభేరి సంస్థను స్థాపించారు. తెలుగులో తొలి పూర్తి బ్లాక్ అండ్ వైట్ సినిమా స్కోప్ 'దేవతలారా దీవించండి'తో 1977లో నిర్మాతగా మారి పది చిత్రాలు నిర్మించారు. అన్ని భాషల్లో కలిపి సుమారు 600లకు పైగా సినిమాల్లో విభిన్న పాత్రపోషణ చేశారు. సాంఘికం, చారిత్రకం, పౌరాణికం, జానపదం – ఇలా అన్ని తరహా చిత్రాల్లోనూ మెప్పించారు. 'రణరంగం, ఇంద్రజిత్, నీ సుఖమే నే కోరుకున్నా' చిత్రాలకు దర్శకత్వం వహించారు. గిరిబాబు చిన్న కుమారుడు బోసుబాబు కొన్ని చిత్రాల్లో హీరోగా నటించారు. పెద్ద కుమారుడు రఘుబాబు సైతం తండ్రి బాటలో పయనించి, నటుడిగా ఆల్ రౌండర్ అనిపించుకుంటున్నారు.

సినీరంగానికి సుదీర్ఘ కాలంగా గిరిబాబు అందించిన సేవలను గుర్తించి... ఆయన సినీజీవిత స్వర్ణోత్సవ వేళ... లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డుతో... సాదరంగా సత్కరించింది... సాక్షి మీడియా గ్రూప్.

సినిమా రంగంలో 50 ఏళ్ల అనుభవం ఉంది.. దాదాపు ఆరువందల సినిమాల్లో నటించాను. ఇంతకాలానికి జీవిత సాఫల్య పురస్కారం అవార్డు రావడం, ఈ అవార్డును సాక్షి సంస్థ అందించడం అమితమైన ఆనందాన్నిచ్చింది. ఇప్పటికీ సాక్షి పేపర్ చదవడం నాకు అలవాటు.

- గిరిబాబు, సీనియర్ నటులు.



● భారతీరెడ్డితో 'సిరివెన్నెల' సతీమణి పద్మావతి, సంతానం లలిత, రాజా, యోగి, గీత రచయిత చంద్రబోస్

ఆయన పాట... చీకట్లో దారి చూపించే వెన్నెల. నిరాశలో వెన్నుతట్టి ముందుకు నడిపించే భరోసా. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుక. ఆ పాట యువతరాన్ని ఉర్రూతలూగించింది... జీవిత సత్యాన్ని విడమర్చి చెప్పింది... ప్రేమతత్వాన్ని బోధించింది.

ఆ పాటల పూదోట ఎవరో కాదు... చేంబోలు సీతారామశాస్త్రి. తొలిసినిమా పేరే ఆయనకు ఇంటిపేరై, 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిగా ప్రసిద్ధులయ్యారు. కె.విశ్వనాథ్ ప్రోత్సాహంతో 'జననీ జన్మభూమి'తో సినీ ప్రయాణం మొదలుపెట్టారు. 'విధాత తలపున ప్రభవించినది...' అంటూ తొలినాటి పాటతోనే సినీ సాహిత్య ప్రియుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొంది, తొలి నంది అవార్డు సాధించారు.

అక్కడి నుంచి సీతారామశాస్త్రి కలం విశ్రమించలేదు. మూడున్నర దశాబ్దాలపైచిలుకు ప్రయాణంలో 800కు పైగా చిత్రాల్లో 3 వేలకు పైగా పాటలు రాశారు. ఉత్తమ గీత రచయితగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 11 నంది అవార్డులు అందుకున్నారు సిరివెన్నెల. 2019లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సిరివెన్నెల సీతారామశాస్త్రిని తెలుగు సినీ ప్రియులందరి తరపున సగౌరవంగా స్మరిస్తూ, ఆ మరపురాని సాహితీమూర్తికి మరణానంతరం... సభక్తికంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది సాక్షి మీడియా గ్రూపు.

సాక్షి మీడియా వారు ఆయన్ను ('సిరివెన్నెల' సీతారామశాస్త్రి) అభిమానంతో గౌరవించినందుకు మా కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

- పద్మావతి ('సిరివెన్నెల' సతీమణి)

నాన్నగారిని ఎప్పటికీ ఎవరూ మర్చిపోలేరు. ఆయన మీద గౌరవంతో అవార్డు ఇచ్చిన భారతిగారికి, సాక్షి మీడియాకి ధన్యవాదాలు. ప్రస్తుతానికి ఇంత కన్నా నేను ఎక్కువ మాట్లాడలేను (భావోద్వేగంతో...)

- యోగేశ్వర్ ('సిరివెన్నెల' పెద్దబ్బాయి)

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

ఏవోబీలో భారీగా డంప్ స్వాధీనం

మల్కన్‌గిరి/సీలేరు: ఆంధ్ర–ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ ఆపరేషన్ అమితాబ్ ఠాకూర్ వెల్లడించారు. మల్కన్‌గిరి ఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందస్తుగా అందిన పక్కా సమాచారంతో మల్కన్‌గిరి జిల్లా పోలీసులు, బీఎస్‌ఎఫ్ బలగాలు కటాఫ్ ఏరియాలో శనివారం ఉదయం సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఏవోబీలోని జొడాంబో పరిధి కుసుమపుట్ అటవీ ప్రాంతంలో భారీ డంప్‌ను గుర్తించారు. ఇందులో 303 రకం తుపాకులు–3, గ్యాస్ గన్‌లు–2, దేశవాళీ తుపాకులు–4, టిఫిన్ బాక్స్ బాంబులు–2, హ్యాండ్ గ్రెనేడ్‌లు–2, డిటోనేటర్లు–20, జిలెటిన్ స్టిక్స్–970 తోపాటు విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలు ఏఓబీ ఎస్‌జెడ్‌సీ మావోయిస్టు కేడర్‌కు చెందినదిగా భావిస్తున్నట్లు ఐజీ తెలిపారు.బీఎస్‌ఎఫ్ ఐజీ వీకే శర్మ, డీఐజీలు రాజేష్ పండిత్, శైలేంద్రకుమార్ సిన్హా, మల్కన్‌గిరి జిల్లా ఎస్పీ నితీష్ వాధ్వనీ తదితరులు పాల్గొన్నారు.

సినీనటి సమంతకు మయోసైటిస్

- కండరాలకు సంబంధించిన అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లుగా వెల్లడి
- యశోదకి డబ్బింగ్ చెబుతున్న ఫొటోను జతచేస్తూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల
- త్వరలోనే కోలుకుంటానని ధీమా

సాక్షి, హైదరాబాద్: కొన్నినెలలుగా ఆటో ఇమ్యూనిటీ డిజార్డర్ మయోసైటిస్(కండరాలకు సంబంధించిన వ్యాధి) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లుగా ప్రముఖ సినీనటి సమంత వెల్లడించారు. ఆమె టైటిల్ రోల్‌లో నటించిన తాజా చిత్రం 'యశోద'. హరి–హరీశ్ దర్శకత్వంలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్11న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన 'యశోద'ట్రైలర్‌కు మంచి స్పందన రావడం చాలా సంతోషంగా ఉందంటూ, 'యశోద'కి డబ్బింగ్ చెబుతున్న ఫొటోను జతచేస్తూ తన అనారోగ్య పరిస్థితులను గురించి శనివారం సోషల్ మీడియా వేదికగా ఓ నోట్‌ను విడుదల చేశారు సమంత.

అభిమానుల ప్రేమే నా బలం

''యశోద'ట్రైలర్‌కు మంచి స్పందన లభించినందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రేక్షకులు, అభిమానులు నాపై చూపిస్తున్న ఈ ప్రేమే నా జీవితంలోని అంతులేని సవాళ్లను ఎదుర్కొనేందుకు నాకు బలాన్ని ఇస్తోంది. అందుకే మీతో (అభిమానులను ఉద్దేశిస్తూ..) ఓ విషయాన్ని పంచుకోవాలనుకుంటున్నాను. కొన్నినెలలుగా 'మయోసైటిస్'అనే ఆటో ఇమ్యూనిటీ కండీషన్‌కు సంబంధించి చికిత్స పొందుతున్నాను. మయోసైటిస్ నుంచి కొంత ఉపశమనం పొందిన తర్వాత నా అనారోగ్య పరిస్థితి గురించి తెలియజేయాలనుకున్నాను. కానీ, మయోసైటిస్ నుంచి కోలుకోవడానికి నేను ఊహించినదాని కన్నా ఎక్కువ సమయం పట్టేలా ఉంది. ఈ పరిస్థితిని నేను స్వీకరిస్తున్నాను. ఎల్లప్పుడూ మనమే ముందుండాలనే ప్రయత్నం అన్నివేళలా సరికాదనే విషయాన్ని నేను మెల్లగా గ్రహిస్తున్నాను. నా అనారోగ్య పరిస్థితిని నేను స్వీకరించడం కూడా ఓ పోరాటంలానే భావిస్తున్నాను. మయోసైటిస్ నుంచి త్వరలోనే నేను పూర్తిగా కోలుకుంటానని వైద్యులు నమ్మకంతో ఉన్నారు. నా జీవితంలో మానసికంగా, శారీరకంగా నేను మంచి, చెడు రోజులను చూశాను. కొన్ని సంఘటనల తాలూకు పరిస్థితులను ఇక ఒక్కరోజు కూడా భరించలేనేమో అని నేను అనుకున్న ప్రతిసారి ఆ క్షణాలు ఎలాగో గడిచిపోయాయి. ఈ క్షణాలు కూడా గడిచిపోతాయనే నమ్మకం ఉంది. నేను పూర్తిగా కోలుకునేరోజు దగ్గర్లోనే ఉందని నమ్ముతున్నాను. లవ్యూ.. ఇది కూడా గడిచిపోతుంది''అంటూ షేర్ చేశారు సమంత. కాగా, ఇటీవల సమంత అమెరికా వెళ్లారు. అనారోగ్యానికి సంబంధించి చికిత్సలో భాగంగా ఆమె అమెరికా వెళ్లారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే వీటిని ఆమె సిబ్బంది ఖండించారు. ఆ సమయంలో ఈ వ్యాధి చికిత్సలో భాగంగానే సమంత అమెరికా వెళ్లినట్లు తాజాగా ఆమె షేర్ చేసిన నోట్‌ను బట్టి తెలుస్తోంది.



చికిత్స తీసుకుంటూనే యశోద సినిమాకు డబ్బింగ్ చెబుతున్న సమంత

మయోసైటిస్ అంటే...

మయోసైటిస్ ఒక అరుదైన వ్యాధి. ఇమ్యూనిటీ డిజార్డర్‌తో మొదలై తీవ్ర బలహీనత, కండరాల నొప్పులతో నరకం చూపుతుంది. శరీరంలోని వివిధ కండరాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వ్యాధి లక్షణాలను గుర్తిస్తే వెంటనే జనరల్ ఫిజీషియన్‌ను సంప్రదించి వ్యాధి నిర్ధారణ తర్వాత చికిత్స మొదలు పెట్టాలి. మయోసైటిస్ ప్రధానంగా మూడు రకాలుగా చెప్పవచ్చు. పాలీమయోసైటిస్, డెర్మటోమయోసైటిస్, ఇన్‌క్లూజివ్ బాడీ మయోసైటిస్ రూపంలో ప్రభావం చూపుతాయి. పాలీ మయోసైటిస్ రకం భుజాలు, తుంటి ఎముకలు, తొడ కండరాలపై ప్రభావం చూపుతూ తీవ్ర బాధకు గురిచేస్తుంది. సాధారణంగా ఈ రకం వ్యాధి 30 నుంచి 60 ఏళ్లలోపున్న ఆడవారిలో కనిపిస్తుంది. డెర్మటోమయోసైటిస్‌లో చిన్నపిల్లలు, ఆడవారిలో ప్రధాన కండరాలతోపాటు చర్మంపై దద్దుర్లు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడతారు. ఇన్‌క్లూజివ్ బాడీ మయోసైటిస్ రకంలో తొడ, అరచేతి, మోకాళ్లు, మోచేతి కండరాలపై ప్రభావం చూపుతుంది. ఈ రకం వ్యాధి ముదిరితే ఆహారాన్ని మింగడం కూడా కష్టంగా ఉంటుంది. వ్యాధి లక్షణాలున్నవారి రక్త, మూత్ర పరీక్షలతోపాటు ఎంఆర్‌ఐ, మజిల్ బయాప్సీ ద్వారా నిర్ధారణ చేస్తారు. వేగంగా చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

– డాక్టర్ తుడి పవన్‌రెడ్డి, సీనియర్ జనరల్ ఫిజీషియన్ కిమ్స్– సన్‌షైన్ హాస్పిటల్స్

న్యాయవాదిని కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోండి

- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి
- డీజీపీని డిమాండ్ చేసిన హైకోర్టు న్యాయవాదుల సంఘం

సాక్షి, అమరావతి : హైకోర్టు న్యాయవాది సయ్యద్ బిలాల్ అహ్మద్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన పల్నాడు జిల్లా శావల్యపురం పోలీసులపై హైకోర్టు న్యాయవాదుల సంఘం తీవ్రంగా స్పందించింది. బిలాల్ అహ్మద్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ.. కొట్టడాన్ని ఖండించింది. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని తేల్చి చెప్పింది. ఇలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యులపై వీలైనంత త్వరగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అంతర్గత విచారణకు ఆదేశించాలని డీజీపీని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జానకిరామిరెడ్డి, కోనపల్లి నర్సిరెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పోలీసులపై దాఖలు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని శావల్యపురం పోలీసులు తనను బెదిరించడంతో పాటు థర్డ్ డిగ్రీ పద్ధతిని ఉపయోగించి తీవ్రంగా కొట్టారని, వారిపై తగిన చర్యలు తీసుకునేలా చొరవ తీసుకోవాలంటూ బిలాల్ అహ్మద్ హైకోర్టు న్యాయవాదుల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందిస్తూ శనివారం అందుబాటులో ఉన్న కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విడుదల చేసిన ప్రకటనలో.. ఓ న్యాయవాది పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు. ఇలాంటి ఘటనల వల్ల పోలీసులపై ఉన్న గౌరవం పోతుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కింది స్థాయి పోలీసులకు తగిన హెచ్చరికలు జారీ చేయాలని డీజీపీని కోరారు. అప్పుడే బాధిత న్యాయవాదికి న్యాయం చేసినట్లవుతుందన్నారు.

క్లుప్తంగా

1 నుంచి మెడికల్ స్పోర్ట్స్ కోటా సీట్ల భర్తీ ప్రక్రియ



సాక్షి, అమరావతి: మెడికల్ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులైన ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ విభాగాల్లో స్పోర్ట్స్ కోటా సీట్ల భర్తీకి హెల్త్ యూనివర్సిటీ చర్యలు చేపట్టింది. నీట్–2022లో ర్యాంకులు సాధించి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగం కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లను నవంబర్ ఒకటి నుంచి మూడో తేదీ వరకు పరిశీలించనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ సీహెచ్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆయా తేదీల్లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో వెరిఫికేషన్ కోసం తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ విభాగంలో 276 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, నీట్ ర్యాంక్ ఆధారంగా మూడు రోజుల పాటు సంబంధిత పత్రాలను పరిశీలించనున్నట్లు వివరించారు.

12 నుంచి వీవీఐటీలో బాలోత్సవ్



పోస్టర్లు విడుదల చేస్తున్న విద్యాసాగర్, గిరిబాబు, మల్లికార్జునరెడ్డి, విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో నవంబర్ 12, 13, 14వ తేదీల్లో బాలోత్సవ్–2022 వేడుకలను నిర్వహిస్తున్నట్లు వీవీఐటీ కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నవభారత్‌నగర్‌లోని వీవా స్కూల్లో శనివారం బాలోత్సవ్ ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. విద్యాసాగర్ మాట్లాడుతూ జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా వీవీఐటీ వేదికగా బాలల సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇది చక్కటి వేదికన్నారు. బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ కండె గిరిబాబు మాట్లాడుతూ వక్తృత్వం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడదాం, శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం వంటి సాంస్కృతిక అంశాల్లో నిర్వహిస్తున్న పోటీలకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే వారికి ఉచిత భోజన, వసతి సదుపాయాలుంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బాలోత్సవ్.ఇన్ వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న ఎంట్రీ ఫారాలను పూర్తి చేసి పోస్టు ద్వారా, వెబ్‌సైట్‌లోని గూగుల్ ఫారంను పూర్తి చేసి ఆన్‌లైన్‌లోనూ పంపొచ్చని, వివరాలకు 73862 25336 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వస్తున్నాయ్.. కొత్త తరం కార్లు!

పెట్రోల్, డీజిల్, గ్యాస్ బదులుగా హరిత ఉదజని, సౌర విద్యుత్ వినియోగం

- ప్రపంచంలోనే తొలి గ్రీన్ హైడ్రోజన్ కారును ఆవిష్కరించిన భారత్
- నీరు, చెత్త నుంచి తయారయ్యే గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచే 'మిరాయి'
- ప్రపంచంలోనే తొలిసారి సోలార్ కార్ల ఉత్పత్తికి సిద్ధమైన నెదర్లాండ్స్
- సూర్యరశ్మి ద్వారా ఒకసారి చార్జ్ చేస్తే 70 కిలోమీటర్ల వరకూ ప్రయాణించే 'లైట్ ఇయర్'



సోలార్ కారు



గ్రీన్ హైడ్రోజన్ కార్

సాక్షి, అమరావతి: జర్మనీకి చెందిన కార్ల్ బెంజ్ 1886లో తన కారుకి పేటెంట్ పొందారు. ఆ కారులో వాడిన ఇంధనమేంటో తెలుసా.. గ్యాస్. ఔను.. ప్రపంచంలో మొట్టమొదటి కారు గ్యాస్‌తోనే నడిచింది. ఆ తరువాత అనేక పరిశోధనలు, ప్రయోగాల కారణంగా పెట్రోల్, డీజిల్‌ను కార్లలో విరివిగా వినియోగించడం మొదలైంది. దశాబ్దాలుగా ఆ రెండిటితో పాటు గ్యాస్ ఆధారిత కార్లనే మనం రోడ్లపై చూస్తున్నాం. కానీ.. ప్రపంచ పర్యావరణంపై మొదలైన ఆందోళన, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు చేపట్టిన ప్రయత్నాల ఫలితంగా సరికొత్త ఇంధన ఆవిష్కరణలపై శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. దాని ఫలితమే విద్యుత్ వాహనాల ప్రవేశం. ఇప్పుడు మరో అడుగు ముందుకేస్తూ సౌర విద్యుత్, హైడ్రోజన్ పవర్‌తో నడిచే కార్లను తయారు చేసే స్థాయికి చేరుకున్నాం.

ఢిల్లీలో పరుగులు

నేషనల్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా 6 నెలల క్రితమే హైడ్రోజన్ స్పైక్డ్ కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్‌పై నడిచే వాహనాలను ప్రారంభించిన మొదటి భారతీయ నగరంగా ఢిల్లీ నిలిచింది. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎన్‌టీపీసీ లిమిటెడ్ కూడా లేహ్, ఢిల్లీలో 10 హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ ఆధారిత ఎలక్ట్రిక్ బస్సులు, ఇంధన సెల్ ఎలక్ట్రిక్ కార్లను నడపడానికి పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. దేశవ్యాప్తంగా రానున్న ఐదేళ్లలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్న హైడ్రోజన్ కార్లలో ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీలను హైడ్రోజన్ గ్యాస్‌తో చార్జ్ చేసి కారును నడిచేలా చేస్తారు. దీనికి అవసరమయ్యే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాన్ని మన రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) ఫరీదాబాద్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలనుకుంటోంది.

భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్ కారు

ప్రపంచంలోనే మొదటి గ్రీన్ హైడ్రోజన్ (హరిత ఉదజని)తో నడిచే కారును మన దేశంలో ఇటీవల పరిచయం చేశారు. బ్రౌన్ హైడ్రోజన్ అంటే పెట్రోల్, బ్లాక్ హైడ్రోజన్ అంటే బొగ్గు. మరి గ్రీన్ హైడ్రోజన్ అంటే ఏమిటనేగా మీ సందేహం. దీనిని నీరు, చెత్త నుంచి తీస్తారు. వీటినుంచి ఉత్పత్తి అయ్యే గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచే ఈ కారుకు 'మిరాయి' అని నామకరణం కూడా చేశారు. ఇలాంటి కార్లను అతి త్వరలోనే దేశమంతటా నడపనున్నారు. అందుకు అవసరమైన ఈ గ్రీన్ హైడ్రోజన్ స్టేషన్లను ముందుగా నిర్మించనున్నారు. ఆ తర్వాత ఈ కార్ల అమ్మకాలు ప్రారంభించనున్నారు. ఈ కారు కేవలం 5.69 కేజీల గ్రీన్ హైడ్రోజన్‌తో రెండు రోజుల్లో 1,359 కిలోమీటర్లు ప్రయాణించి రికార్డు సృష్టించింది. ఒకసారి ఫుల్ చార్జ్ చేస్తే 600 కిలోమీటర్లు వెళ్లిపోవచ్చని నిరూపించింది. దాదాపు రూ.17 లక్షల కోట్ల పెట్రోలియం ఉత్పత్తులను ఏటా దిగుమతి చేసుకుంటున్న మన దేశంలో ఈ గ్రీన్ హైడ్రోజన్‌ను విస్తరిస్తే రైతులు సైతం దానిని ఉత్పత్తి చేయగలిగే పరిస్థితి వస్తుంది.

దూసుకొస్తున్న సోలార్ కార్

ఎలక్ట్రిసిటీ అవసరం లేని కార్ కూడా వస్తోంది. ప్రపంచంలోనే తొలి సోలార్ కార్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది. నెదర్లాండ్స్‌కు చెందిన స్టార్టప్ సోలార్ కారును డిజైన్ చేసింది. 'లైట్ ఇయర్' పేరుతో ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ కారుకు ఎండ ఉంటే చాలు. సూర్యరశ్మి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఈ కారును ముందుకు నడిపిస్తుంది. ఈ కారు కూడా త్వరలోనే మార్కెట్లోకి రాబోతోంది. ఈ ఏడాది చివరి నాటికి ప్రీ–ఆర్డర్స్ ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది రోడ్లపైకి దూసుకురానుంది. దీనిలో 60 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, నాలుగు ఎలక్ట్రిక్ మోటార్లు ఉంటాయి. సోలార్ పవర్ ద్వారా బ్యాటరీ చార్జ్ అవుతుంది. అవసరమైతే ఇంట్లో సాధారణ ప్లగ్‌కు కనెక్ట్ చేసి విద్యుత్ చార్జింగ్ కూడా చేసుకోవచ్చు. ఎలక్ట్రిక్ పద్ధతి ద్వారా గంట చార్జింగ్ చేస్తే 32 కిలోమీటర్లు, ఫుల్ చార్జ్ చేస్తే 625 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. అదే సోలార్ పవర్ ద్వారా అయితే 70 కిలోమీటర్ల రేంజ్ వరకు సపోర్ట్ చేస్తుంది. కారు పైకప్పు, హుడ్‌పై డబుల్ కర్వ్ సోలార్ గ్లాస్ ఉంటుంది. మరో విశేషం ఏమంటే.. ఈ కారు చక్రాల నుంచి కూడా కొంత మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా డిజైన్ చేయడం విశేషం. ఈ కారులో గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించవచ్చు. 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 10 సెకన్లలో అందుకోవచ్చు. 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్ ఉంటుంది.

రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ ప్రధాన కేంద్రం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కిషన్‌రావు



రాజమహేంద్రవరం రూరల్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విభజన అనంతరం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సాహిత్య పీఠంలోనే ఏపీ తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ తంగెడ కిషన్‌రావు స్పష్టం చేశారు. బొమ్మూరులోని తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పీఠాన్ని శనివారం ఆయన సందర్శించారు. రాజమహేంద్రవరం భౌగోళికంగా, చరిత్రాత్మకంగా, సాహిత్యపరంగా అనువైనదని చెప్పారు. విమాన, ఆర్టీసీ, రైల్వే సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. తిరుపతిలో ప్రధాన కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన వచ్చినప్పటికీ అక్కడ మరో బ్రాంచిని ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందన్నారు. రాజమహేంద్రవరం సాహిత్య పీఠంలో నెల రోజుల్లో జర్నలిజం, జ్యోతిష్యం, సంగీతం, లైబ్రరీసైన్స్(తెలుగు) కోర్సులు ప్రవేశపెట్టి అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు.

తండ్రిని చంపితే రూ.3 లక్షలు.. తల్లిని కూడా చంపితే రూ.5 లక్షలు!

ఆస్తి కోసం కిరాయి హంతకులతో కుమారుడి ఒప్పందం

- చోరీ కేసులో అరెస్ట్ చేసి విచారించగా.. విషయం వెలుగులోకి..
- నెల్లూరు జిల్లాలో ఘటన

నెల్లూరు (క్రైమ్): దొంగతనం కేసులో అరెస్టయిన ఇద్దరు నిందితులను పోలీసులు విచారించగా.. తల్లిదండ్రులను హతమార్చేందుకు వారి కుమారుడు.. కిరాయి ఇచ్చిన వైనం వెలుగులోకొచ్చింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ సీహెచ్ విజయారావు శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడిన వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. చోరీ జరిగిన ప్రదేశాల్లో లభ్యమైన ఆధారాల ఆధారంగా పాతనేరస్తులైన ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంకు చెందిన షేక్ గౌస్‌బాషా, బుచ్చిపట్టణం ఖాజానగర్‌కు చెందిన షేక్ షాహుల్‌ను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా ఐదు దొంగతనాలతో పాటు కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కిరాయి హత్యకు రెక్కీ నిర్వహించినట్టు వెల్లడించారు. దీంతో పోలీసులు నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి వారి నుంచి రూ 2.95 లక్షలు విలువచేసే బంగారం, రూ.30వేలను స్వాధీనం చేసుకున్నారు.

మూడు సార్లు రెక్కీ

కావలి పట్టణం తుఫాన్‌నగర్‌కు చెందిన బాలకృష్ణయ్యకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఇద్దరు కుమారులకు ఆయన గతంలో సమానంగా ఆస్తి పంచాడు. అయితే తనకు సరిగా పంచలేదని లక్ష్మీనారాయణ తండ్రితో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులను అడ్డుతొలగించుకుంటే వారి పేర ఉన్న ఆస్తి తనకు దక్కుతుందని లక్ష్మీనారాయణ భావించాడు. తన స్నేహితుడైన కావలికి చెందిన సుబ్బారావుకు విషయం తెలిపాడు. అతడి ద్వారా పాతనేరస్తుడు షేక్ షఫీ ఉల్లాను సంప్రదించాడు. తండ్రిని హత్య చేస్తే రూ.3 లక్షలు, తల్లిదండ్రులిద్దరినీ చంపితే రూ.5 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో షఫీఉల్లా గతంలో జైల్లో ఉన్న సమయంలో పరిచయమైన గౌస్ బాషా, షేక్ షాహుల్‌తో కలిసి కిరాయి హత్యకు పథకం రచించారు. లక్ష్మీనారాయణ నిందితులకు అడ్వాన్స్ కింద రూ.30 వేలు, కత్తులను ఇచ్చాడు. నిందితులు మూడుసార్లు బాలకృష్ణయ్య ఇంటివద్ద రెక్కీ నిర్వహించారు. అదును కోసం వేచి చూస్తున్నామని పోలీసుల విచారణలో వెల్లడించారు. ఈ విషయం పోలీసుల ద్వారా తెలుసుకున్న బాలకృష్ణయ్య శుక్రవారం రాత్రి కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీనారాయణ, పి.సుబ్బారావు, షేక్ షఫీ ఉల్లాను శనివారం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తులను స్వాధీనం చేసుకున్నారు.

ఈశాన్య రుతుపవనాలొచ్చేశాయ్!

నవంబర్ 1 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, సీమల్లో భారీ వర్షాలు

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: ఎట్టకేలకు ఈశాన్య రుతుపవనాలొచ్చేశాయి. ఈ ఏడాది నిర్ణీత సమయంకంటే తొమ్మిది రోజులు ఆలస్యంగా రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఏటా ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 20 నాటికల్లా (రెండు రోజులు అటు, ఇటుగా) ప్రవేశిస్తాయి. కానీ ఈ ఏడాది బంగాళాఖాతంలో ఏర్పడిన 'సిత్రాంగ్' తుపాను ఈశాన్య గాలులను అడ్డుకోవడం వీటి రాక ఆలస్యానికి కారణమైంది. ఈశాన్య దిశగా దిగువ నుంచి చల్లగాలులు వీయడంతో పాటు వర్షాలు కురుస్తుంటే ఈశాన్య రుతుపవనాలకు సంకేతంగా పరిగణిస్తారు. పశ్చిమ బెంగాల్, దక్షిణ కోస్తాంధ్ర పరిసర ప్రాంతాలతో పాటు తమిళనాడు, పుదుచ్చేరిల్లో బంగాళాఖాతం మీదుగా ఈశాన్య గాలులు వీస్తూ వర్షాలు కురుస్తున్నందువల్ల ఈశాన్య రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఆదివారం కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. సోమవారం నుంచి నవంబరు రెండు వరకు ఉత్తర కోస్తాలో కొన్నిచోట్ల, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో అనేక చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. నవంబర్ ఒకటి, రెండు తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో ఒకట్రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

డిజిటల్ మీడియా ఆగడాలపై కేంద్రం కొరడా

ఐటీ చట్టానికి మరింత పదును

- నిబంధనల్ని కఠినతరం చేస్తూ నోటిఫికేషన్ జారీ
- మహిళలు, చిన్నారులను అసభ్యంగా చూపడం.. లింగ వివక్షపై చర్యలు
- లోన్ యాప్స్‌ను ప్రచారం చేసినా చర్యలు తప్పవు



సాక్షి, అమరావతి: డిజిటల్ మీడియాలో చోటుచేసుకుంటున్న ఆగడాలపై కేంద్రం కొరడా ఝుళిపించబోతోంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం(ఐటీ యాక్ట్) ద్వారా ఆంక్షల కత్తికి మరింత పదును పెట్టింది. కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 28న జారీ చేసింది. ఐటీ యాక్ట్‌ను 2020లో ఆమోదించగా.. 2021 ఫిబ్రవరిలో రూల్స్(నిబంధనల)ను అమలులోకి తెచ్చారు. రానురాను డిజిటల్ మీడియాలో అనేక పోకడలు ఇబ్బందికరంగా మారడంతో తాజాగా మరోసారి 'ది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) సవరణ నియమాలు–2022 నోటిఫికేషన్‌ను కేంద్రం జారీ చేసింది. దీంతో సామాజిక మాధ్యమాలు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్రచార మాధ్యమాలు తదితర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై మరిన్ని ఆంక్షలు అమలులోకి రానున్నాయి. అసత్యాలు, అర్థసత్యాలు, అశ్లీలం, మోసాలు, హింసను ప్రేరేపించడం, కించపరిచే చర్యలతో అడ్డూ అదుపులేకుండా రెచ్చిపోయే కొందరు డిజిటల్ మీడియా నిర్వాహకులపై ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవు. ప్రధానంగా లోన్ యాప్స్ మోసాల నేపథ్యంలో లోన్ యాప్స్‌ను డిజిటల్ మీడియాలో ప్రోత్సహించినా, వాటికి అనుకూలంగా ప్రచారం చేసినా ఐటీ యాక్ట్ పరిధిలోకి తెచ్చి చర్యలు తీసుకుంటారు. డిజిటల్ మీడియా ఖాతా కోసం ఒక వ్యక్తి ఇచ్చే వ్యక్తిగత సమాచారంపై మరొక వ్యక్తికి ఎలాంటి హక్కు ఉండదు. దీన్ని ఉల్లంఘించి వ్యక్తిగత సమాచార గోప్యతకు భంగం కలిగించేలా వేరొకరు వ్యవహరించకూడదు. డిజిటల్ మీడియాలో తమ ఖాతాల ఏర్పాటుకు ప్రైవసీ పాలసీలో భాగంగా వినియోగదారులు ఇంగ్లిష్, తనకు నచ్చిన భాషలో ఇచ్చే వ్యక్తిగత సమాచారాన్ని నిర్వాహకులు, వేరొకరు ప్రచారం చేయడం, మార్పులు(మార్ఫింగ్) చేయడం, అప్‌లోడ్ చేయడం వంటివి నేరంగానే పరిగణిస్తారు. అశ్లీల పోస్టింగ్‌లు, అశ్లీల చిత్రాలు, శారీరక అవయవాల గోప్యతకు భంగం కలిగించడం, లింగ వివక్షతో కూడిన వేధింపులు, మహిళలు, చిన్నారులను కించపరచడం, వేధించడం, హాని కల్గించడం చేస్తే కఠిన చర్యలు తప్పవు. లోన్ యాప్‌లు, మనీ లాండరింగ్, ఆన్‌లైన్ జూదం వంటి వాటిని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రోత్సహిస్తే ఐటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటారు. ఏదైనా పేటెంట్, ట్రేడ్‌మార్క్, కాపీరైట్ తదితర యాజమాన్య హక్కులను ఉల్లంఘించేలా డిజిటల్ మీడియాను వాడుకుంటే ఐటీ యాక్ట్ పరిధిలో చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. కులం, మతం, జాతిపరంగా వివాదాలు సృష్టించడం, హింసను ప్రేరేపించడం నేరమే. తప్పుడు సమాచారం ఇవ్వడం, ఉద్దేశపూర్వకంగా వదంతులు, కట్టుకథలు, తప్పుడు సమాచారంతో సమాజాన్ని తప్పుదారి పట్టించడం, అసత్యాలను ప్రచారం చేయడం, మోసగించడం, ఒక వ్యక్తి మరొక వ్యక్తిలా మభ్యపెట్టేందుకు ప్రయత్నించడం నేరం. భారతదేశం ఐక్యత, సమగ్రత, రక్షణ, భద్రత, సార్వభౌమాధికారం, విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలను దెబ్బతీసేలా డిజిటల్ మీడియాను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, కోడ్, ఫైల్, ప్రోగ్రామ్ తదితర వాటిని నాశనం చేయడానికి, దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తే ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు.

ఏయూలో ఎస్‌టీపీఐ ఇంక్యుబేషన్ సెంటర్

- ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన ఏయూ, ఎస్‌టీపీఐ ప్రతినిధులు

ఏయూక్యాంపస్: యువతను, స్టార్టప్‌లను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్ర యూనివర్సిటీలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీపీఐ) ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఎస్‌టీపీఐ ఒప్పందం చేసుకుంది. ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌టీపీఐ డైరెక్టర్ జనరల్ అరవింద్‌కుమార్, ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎస్‌టీపీఐ డైరెక్టర్ సీవీడీ రామ్‌ప్రసాద్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సురేష్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అరవింద్‌కుమార్ మాట్లాడుతూ యువతరం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. యువతలోని సామర్థ్యాలను పెంపొందించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. విజయం సాధించడం అన్ని వేళలా సాధ్యం కాదని, అనుభవం పొందడం, ప్రయత్నం చేయడం ఎంతో ప్రధానమని చెప్పారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఏయూ, ఎస్‌టీపీఐ సంస్థలు యువతను, స్టార్టప్‌లను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తాయన్నారు. ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రీ 4.0 ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్‌టీపీఐ ఇంక్యుబేషన్ కేంద్రానికి వర్సిటీ నుంచి ఎకరం స్థలం ఇస్తామన్నారు. ఎస్‌టీపీఐ కార్యాలయాన్ని సైతం ఏయూలో ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన భవనాన్ని కూడా సమకూరుస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే ఏయూలో నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించి, సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాలను అందించడానికి, వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఎస్‌టీపీఐ భాగస్వామ్యం, సహకారం ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈవో రవి ఈశ్వరపు, ఐపీఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.